PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD



ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

ANDHRA PATRIKA - Regd. No. H/HD 131 - Licenced to post Without prepayment — హైదరాబాదు - శనివారం - 16-11-1985 సంపుటం - 72 - సంచిక: 224 - పుటలు: 8 - వెల: 70 పైసలు * HYDERABAD EDITION



సబ్సిడీ ధాన్యం పంపిణీ పథకం: కేంద్రం ఆసక్తి, త్వరలో నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 15

సబ్సిడీ ధాన్యం పంపిణీ పథకంపై నవంబర్ ఆఖరున ఆహార మంత్రిత్వశాఖ ముందు ప్రాజెక్టు నివేదిక అందగలదని ఆ తర్వాత కేంద్రం త్వరలోనే ఒక నిర్ణయం తీసుకోగలదని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ వెల్లడించారు. ఈ నివేదిక త్వరలో సిద్ధం కాగలదని ఆహార మంత్రిత్వశాఖ హామీ ఇచ్చిందనీ, పథకాన్ని త్వరలో అమలు పరచాలని కేంద్రం పట్టుదలతో వుందని ఆయన అన్నారు.

తమిళనాడు, పాండిచేరిలోని తుఫాను బాధిత ప్రాంతాలను హెలికాప్టర్‌లో సర్వే చేసి వచ్చినమీదట విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడుతూ తక్షణ సహాయం క్రింద ప్రధాని సహాయ నిధి నుంచి రు. 20లక్షలు విడుదల చేస్తున్నామని, కేంద్ర బృందం సష్టాన్ని మదింపు చేసినమీదట మిగిలిన సహాయం అందచేయబడగలదని ప్రధాని అన్నారు. పంట నష్టం బాగా సంభవించినట్లు తమ దృష్టికి వస్తున్నదన్నారు.

కేంద్ర విద్యుత్‌సంస్థ నెలకు అక్షరమైన విద్యుత్ తోటియించాలన్న తమిళనాడు అభ్యర్థనను ప్రస్తావించి ప్రధాని "ఏమి చేయగలమో చూస్తాం, గోదుకు అందుబాటులో వున్నంతగా విద్యుత్ లేదు" అన్నారు.

తమిళనాడు ప్రభుత్వం ప్రధానికి ఒక విజ్ఞప్తి సమర్పిస్తూ పంట నష్టం రు 90 కోట్లు వుందని, రు 80 కోట్లు తక్షణ సహాయం అందచేయాలని కోరింది.

తుఫాను బాధిత ప్రాంతాల సర్వే అనంతరం ప్రధాని మీనంబాకం విమానాశ్రయంలో ముఖ్యమంత్రి శ్రీ రామచంద్రన్‌తో చర్చలు జరిపారు.

ఆ తరువాత బెంగుళూరు బయలు దేరబోయే ముందు విలేఖరులతో మాట్లాడుతూ ప్రధాని జెనీవాలో జరుగనున్న రీగన్-గోర్బచేవ్ చర్చలు నిరాయుధీకరణకు దోహదం చేయగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఉభయులూ బాధ్యతకల నాయకులనీ, ప్రవర్తనాన్ని ముందరి రని ఆశిస్తున్నామనీ ఆయన అన్నారు.

శ్రీలంక సమస్యకు రాజకీయ పరిష్కారాన్ని అన్వేషించే నిమిత్తం ఈలం నేషనల్ లిబరేషన్ ఫ్రంటు వారు మరింత అనుకూల వైఖరిని ప్రదర్శించాలని ప్రధాని కోరారు.

శ్రీలంక ప్రభుత్వం వలనే ఫ్రంటు కూడ తన ప్రతిపాదనలను సమర్పించాలని ప్రధాని సూచించారు. పరిష్కారానికు భారత ప్రభుత్వం ఉభయ పక్షాలనూ ఒక చోట చేర్చగలదే కాని సంప్రతింపులకు పూనుకోదనీ, ఈ విషయాన్ని ఫ్రంటు గ్రహించాలనీ ప్రధాని అన్నారు.

భారత్ శ్రీలంక పైపు మొగ్గుతున్నదా అని ప్రశ్నించగా "మనం ఎవరి పైపూ మొగ్గటం లేదు" అని ప్రధాని అన్నారు. శ్రీలంక తమిళుల ఉగ్రవాదులు-ప్రభుత్వం మధ్య నలిగిపోరాదని, భారత్ కోరుతున్నదనీ, అమాయకులు ఇక్కట్లు పాలు కారాదనీ ఆయన అన్నారు.

బంగాళాఖాతంలో వాయుగుండం : ఆంధ్రలో వర్షాలు

విశాఖపట్నం, నవంబర్ 15 :

మద్రాస్‌కు 510 కి.మీ. ఆగ్నేయంగా బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడి వుందని తుఫాను హెచ్చరిక కేంద్రం ప్రతినిధి వేడిక్కడ పి.టి.ఐ.కి తెలియజేశారు. ఇది మరింత ఉధృతమై వాయవ్య దిశగా పయనించవచ్చని ఆయనచెప్పారు.

దీని ప్రభావం వల్ల 16వ తేదీ రాత్రి నుండి నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాలలో విస్తృతంగా భారీ వర్షాలు పడే అవకాశముంది.

ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని తీర ప్రాంతాలలో 11వ తేదీ ఉదయం నుండి గంటకు 60 నుండి 100 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచవచ్చని ఆయన తెలిపారు.

రాష్ట్రాలను సంప్రతించకుండా గవర్నర్ల నియామకం: దేశం ఎం. పి. ల నిరసన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 15

గవర్నర్ల నియామకాల సందర్భంగా కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రతించకపోవడం పట్ల తెలుగుదేశం పార్లమెంటరీపార్టీ విచారం వెలిబుచ్చింది.

తె. దే. పార్లమెంటరీపార్టీ నాయకుడు శ్రీ వ్యవస్థనేని ఉపేంద్ర పత్రికారం సాయంత్రం ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ గవర్నర్ల నియామకం విషయంలో రాష్ట్రప్రభుత్వాలను సంప్రదించే అనవాయితీని విడిచిపెట్టినందుకు నిరసన తెల్పాడు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా నియమింపబడిన కుమారికుముదబెన్‌తోసీనట్ల వ్యక్తి గతంగా తమకు వ్యతిరేకత లేదని అన్నారు. అయితే గవర్నరు కేంద్ర ప్రభుత్వానికి ఏజంటో, రబ్బర్‌స్టాంపో లేక కేంద్ర గూఢచారో కాదని, గవర్నరు నియామకం జరిగేటప్పుడు స్వర్గీయ వి. వి. గిరి, జనతాప్రభుత్వమూ రాష్ట్రాలను సంప్రదించేవని, శ్రీమతి ఇందిరాగాంధీ ఆ ఆచారాన్ని మమ్ముచేశారనీ, ఇప్పుడు తిరిగి అదేపద్ధతి అనుసరించబడిం దని శ్రీ ఉపేంద్ర అన్నాడు.

యితర ఇక్కడ జరిగిన తె.దే.పార్లమెంటరీ పార్టీ సమావేశంలో, గత పార్లమెంటు సమావేశాల్లో తమ పార్టీ వ్యవహరించిన తీరును తాను (శ్రీ ఉపేంద్ర) లోక్‌సభలో పార్టీ నాయకుడు శ్రీ పి. మాధవరెడ్డి, వివరించినట్లు తెల్పారు. పత్రికా గోష్ఠికి శ్రీ మాధవరెడ్డి కూడా హాజరయ్యాడు. గత పార్లమెంటు సమావేశాల్లో తె.దే.పార్టీ ప్రదర్శించిన తీరు పట్ల పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్.టి. రామారావు సంతృప్తి వ్యక్తపరచినట్లు శ్రీ ఉపేంద్ర తెల్పాడు.

తె. దే. పార్లమెంటరీ పార్టీ నియమావళిని శ్రీ రామారావు ఆమోదించారని పార్టీ న్యూఢిల్లీలో త్వరలో సమావేశమై నియమావళిని ఖరారు చేయగలదని శ్రీ ఉపేంద్ర చెప్పారు.

పార్లమెంటులో ప్రత్యేకంగాను, ఇతర పార్టీలతో కలిసి లేదనెత్తవలసిన సమస్యల గురించి కూడా యీ పార్టీ సమావేశం చర్చించినట్లు ఆయన పేర్కొన్నాడు.

రాష్ట్రానికి చెందిన వివిధ ప్రాజెక్టులకు అనుమతి తెల్పడంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న తాత్సారం తమ పార్టీకి అసంతృప్తి కలిగిస్తోందని శ్రీ ఉపేంద్ర అన్నాడు,

పశ్చిమబెంగాల్లో ఆంధ్రప్రదేశ్ సమస్యలు పరిష్కారం చేస్తానని ముఖ్యమంత్రికి ప్రధానమంత్రి ఇచ్చిన హామీ అమలుజరుగుతుందని వేచి చూస్తున్నామని కానిపక్షంలో అనుసరించవలసిన భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించగలమని ఆయన వివరించాడు.

సిక్కిం, అస్సాంలలో ఇటీవల అక్కడి ప్రాంతీయ పార్టీలతో తమ జరిపిన చర్చలను శ్రీ ఉపేంద్ర తెలియచేశారు. అస్సాం గణపరిషద్‌వారు తన ద్వారా శ్రీ ఎన్.టి.ఆర్.ను అక్కడ ఎన్నికల ప్రచారానికి ఆహ్వానించారని ఆయన గానీ ఆయన మరెవరైనా పార్టీ ప్రతినిధులు అక్కడకు వెళ్ళగలరని శ్రీ ఉపేంద్ర చెప్పాడు.

పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో తె. దే. పార్టీ లేవనెత్తవలసిన 24 ప్రధాన సమస్యలను శ్రీ ఉపేంద్ర పేర్కొన్నాడు.

దేశం కరువు ప్రాంతాల్లో వరదలు, దుర్భిక్షం, సహాయం అందచేయడంలో కేంద్ర వైఫల్యం, ప్రత్తి, జనవరి వరకు మాంద్యం నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల కరోడంలో వైఫల్యం 7వ పంచవర్షప్రణాళిక గవర్నర్ల నియామకం మొదలైన అంశాలు గురించి లేవనెత్తడం జరుగుతుందని ఆయన చెప్పాడు.

బ్రిటన్-ఐర్లాండ్ ఒప్పందం

హిల్స్‌బరో, నవంబరు 15 :

బ్రిటన్-ఐర్లాండ్‌లు చారిత్రకమైన ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందాన్ని ఆనుసరించి బ్రిటన్ పాలన క్రింద గల ఉత్తర ఐర్లాండ్‌కు సంబంధించిన వ్యవహారాలలో డబ్లిన్ అభిప్రాయాలను సరిగ్గాణనలోకి తీసుకోవటం జరుగుతుంది. 1921లో ఐర్లాండ్ విభజన జరిగినమీదట డబ్లిన్‌కు యిలాంటి అధికారాలు లభించటం ఇదే ప్రథమం.

ఉభయదేశాల మధ్య 16ఏళ్ళుగా రగులుతున్న సమస్యను అంతంచేసే ఈ ఒప్పందంపై బ్రిటిష్ ప్రధాని థాచర్, ఐర్లాండ్ నేత గారెట్ ఫిట్జ్‌జెరాల్డ్ సంతకాలు చేశారు.

రాష్ట్రమధ్య విచక్షణ లేదు: రాజీవ్

బెంగుళూరు, నవంబరు 15

కేంద్రప్రభుత్వం కాంగ్రెస్-కాంగ్రెసేతర రాష్ట్రప్రభుత్వాలను ఒకే విధంగా చూస్తున్నదని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ అన్నారు.

నగరంలో రెండుగంటలు గడిపి నాలుగు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం ఢిల్లీ బయలుదేరబోయేముందు విలేఖరులతో మాటాడుతూ సహాయం కోసిన వివిధ రాష్ట్రాలకు విధుల కేటాయింపులో కేంద్రం న్యాయంగా వ్యవహరిస్తున్నదని ఆయన అన్నారు.

కర్ణాటకలో దుర్భిక్షం తీవ్రంగానే వుందనీ, అయితే నిధుల కొరత వల్ల రాష్ట్రాల కోర్కెలను తీర్చడంలో ఎక్కడో అక్కడ పరిమితులను విధించవలసి వుంటుందని ఆయనన్నారు.

వరద బాధిత రాష్ట్రాల డిమాండ్లను ప్రస్తావించి ఈ డిమాండ్లను ఎంత వరకు తీర్చగలమో చూడవలసి వుందని ఆయన అన్నారు.

పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ కాంగ్రెస్ శత జయంత్యుత్సవాలు బొంబాయి సభలతో ముగిసిన తరువాత సంస్థాగత ఎన్నికలు జరుగగలవని ప్రధాని అన్నారు.

పార్టీ ఎన్నికల ఏర్పాట్లు జరుగుతున్నాయనీ, ఇందు నిమిత్తం ఎ. ఐ. సి. సి. లో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయబడగలదనీ ఆయన అన్నారు. సభ్యత్వ కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలన్నారు.

జంటనగరాల్లో భగుమన్న వంటగ్యాస్ వ్యాపారులు

హైదరాబాద్, నవంబర్ 15

పెట్రోలియం ఉత్పత్తుల సరఫరాకు సంబంధించి ప్రభుత్వం అమలుచేసే కఠినాతికఠినమైన నిబంధనలకు నిరసనగా జంటనగరాల్లోని 48మంది వంటగ్యాస్(ఎల్.పి.జి) డీలర్లు ఇవ్వాళ తమ హోంసరఫరాల లైసెన్సులను ప్రభుత్వానికి వాపసు చేశారు.

జంటనగరాల్లో దాదాపు రెండున్నర లక్షలమందివంటగ్యాస్ వినియోగిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ పెట్రోలియం ఉత్పత్తుల (సరఫరాకు లైసెన్సు నిబంధనలు) ఉత్తర్వు 1980కి సంబంధించి కఠినాతికఠినమయిన అంశాలకు తలవొగ్గి వ్యాపారం చేయడం తమవల్ల కాదంటూ వారు తమ లైసెన్సులను తిరిగి ఇచ్చేశారు.

అసలే కమీషన్ తక్కువ, దీనికితోడు సైఖర్చు ఎక్కువ. ఇక అదనపాదదపా పనివాళ్ళతో గొడవలు వీటితోనే సతమతమయిపోతున్న తమకు ఈఉత్తర్వును అమలుచేయడం సాధ్యమయ్యేదని కాదని రాష్ట్ర ఎల్. పి. జి. డీలర్ల సంఘం నేడిక్కడ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

ఇదిలా వుండగా బాటాదార్లకు వంటగ్యాస్ సరఫరా చేయడంలో ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చూడటానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు పౌరసరఫరాల కమీషనర్ శ్రీ వి. డి. అన్నా చెప్పారు.

ఆ ఏర్పాట్లను రేపు తెలియచేస్తామని ఆయన అన్నారు.

కల్లుకాంపౌండ్‌లో దారుణ హత్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 15

గత అర్ధరాత్రి గోల్నాక కల్లుకాంపౌండ్‌లో ఇరువర్గాల నడుమ జరిగిన పరస్పర కత్తిపోట్లకూ, హత్యకు దారి తీసింది. అయితే నిందితులను పోలీసులు ఇంతవరకు అరెస్టు చేయలేదు.

నారాయణగూడ ప్రాంతానికి ఎప్పటి మాదిరిగానే నిన్న "యాదవ మేళా" జరిగింది. ఆ సందర్భంగా పొట్టేలు వంటలు కూడా నిర్వహించారు. అంబర్‌పేటకు చెందిన వర్సింగ్ యొక్క పొట్టేలు ఈ పోటీతో నెగ్గి పతకాన్ని కైవశం చేసుకుంది. దాంతో ఆనందాన్ని పంచుకుందామనే ఉద్దేశ్యంతో వర్సింగ్ తన అయిదుగురు స్నేహితులు విక్రాంత్, రాజు, గోపాల్‌రెడ్డి, మోహన్ రెడ్డి, మృత్యంజయ తీసికొని గోల్కొండ కాంపౌండ్‌కు వెళ్ళారు. వీరంతా బాగా త్రాగివున్న సమయంలో అక్కడికి గుడ్డు తెలియక 10మంది వ్యక్తులు వచ్చి గొడవ పెట్టుకున్నారనీ వారు కర్రలతో బరిసెలతో దాడిచేసిన కారణంగా విక్రాంత్‌తల తెగిపోయి చనిపోయాడనీ తక్కినవారు కత్తిపోట్లకు గురైనారనీ కాచిగూడ పోలీసు ఇన్స్పెక్టర్ శ్రీ రామ్‌కోటి తెలిపాడు. కేసు దర్యాప్తు కొనసాగుతున్నది.

పత్తి కొనుగోలు : రామారావు హామీ

హైదరాబాదు, నవంబరు 15 :

రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య (మార్క్‌ఫెడ్) రైతుల నుంచి ఒక మోస్తరు నాణ్యత గల పత్తిని 60 వేల బేళ్ళను వెంటనే కొనగోలు చేస్తుందని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు చెప్పారు.

పత్తి రైతుల సమస్యలపై ముఖ్యమంత్రి అధికారులతో చర్చించారు. మరో 60 వేల బేళ్ళను ఎగుమతి చేయడానికి వీలుగా ఏర్పాట్లు చేసే విషయంపై తెలుగుదేశం పార్లమెంటు సభ్యుల ప్రతినిధి బృందం కేంద్ర వాణిజ్య మంత్రిని కలిసి ఆయనతో చర్చించగలదని కూడా ఆయన తెలిపారు.

వరంగల్, అదిలాబాద్ సహా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో ఇప్పటికే పత్తి మార్కెట్లకు చేరుకుంటున్నది. అందువల్ల దానికి సరైన మద్దతు లభించేటట్టు చేయటానికి వెంటనే చర్యలుతీసుకోవాలని ఆయన కోరారు.

రైతుకు తన పంటకు తగిన సమంజస ధర అందడం అవసరమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

కేంద్ర వాణిజ్య మంత్రిగా అర్జున్‌సింగ్

న్యూఢిల్లీ, నవంబరు 15 :

కేంద్ర కేబినెట్ మంత్రిగా శ్రీ అర్జున్ సింగ్ శుక్రవారం ఉదయం రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారంచేశారు. ఆయన పంజాబ్ గవర్నర్ పదవికి రాజీనామా ఇచ్చారు.

రాష్ట్రపతి శ్రీ జ్ఞానీజైల్‌సింగ్ ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అయిన శ్రీ అర్జున్‌సింగ్‌కు కేంద్రంలో వాణిజ్య శాఖ అప్పగించారు.

ప్రస్తుతం వాణిజ్యశాఖ నిర్వహిస్తున్న శ్రీ షర్షీద్ అలీఖాన్‌కు జవుళి శాఖ ఇచ్చారు. ఆ శాఖను శ్రీ ఖాన్ స్వతంత్రంగా నిర్వహిస్తారు.

శ్రీ అర్జున్‌సింగ్ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ, అనేక మంత్రివర్గ సహచరులు హాజరైనారు. శ్రీ అర్జున్‌సింగ్‌ను కేంద్ర మంత్రిగా చేయడం పంజాబ్‌లో ఆయన చేసిన మంచి పనికి ప్రతిఫలమా అని ప్రశ్నించగా, ఇందులో ప్రతిఫలం తినే దేమీ లేదని ప్రధాని అన్నారు. అర్జున్ సింగ్‌కు ఇది కొసమాగేదేనన్నారు.

ఢిల్లీలెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎమ్. ఎమ్. వలీని తొలగించడం గురించి ప్రశ్నించగా ఢిల్లీ పరిపాలనపై ప్రభుత్వం మూడు నెలల క్రితం సమీక్షించిందని ప్రధాని అన్నారు. మిగతా విషయాన్ని మీ వ్యాఖ్యానానికి వదిలేస్తాం అన్నారు.

కేంద్ర మంత్రివర్గంలో పంజాబ్ ప్రతినిధులకు ఎప్పుడు ప్రాతినిధ్యం కల్పిస్తారని ప్రశ్నించగా, అన్నాం ఎన్నికల అనంతరం అది జరిగగలదన్నారు.

జమ్ము-కాశ్మీర్‌లో పరిస్థితి గురించి ప్రశ్నించగా, అక్కడ పరిస్థితి అదుపులోనే ఉందని, ప్రభుత్వం సుస్థిరంగా ఉందనీ, ఆయన అన్నారు.

ప్రమాణస్వీకారానంతరం విలేఖరులతో మాట్లాడుతూ తమ నాయకుడు తనకు కొత్త బాధ్యత అప్పగించారని శ్రీ అర్జున్ సింగ్ అన్నారు. దానిని వీలయినంత సమర్థంగా నిర్వహించ యత్నిస్తానని, కొంతకాలం వేచి చూడాలని ఆయన అన్నారు.

రాష్ట్ర సమస్యలపై రాష్ట్రపతి వద్దకు ఎం.పి.ల రాయబారం: ఎన్టీఆర్ సలహా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 15:

రాష్ట్రపతిని కలుసుకొని ఆయన అమోదం కోసం వేచి ఉన్న రాష్ట్ర బిల్లులకు ఆమోద ముద్ర లభించేందుకు కృషి చేయవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు పార్లమెంటు సభ్యులకు సూచించారు.

అదే విధంగా రాష్ట్రానికి సంబంధించి కేంద్రం వద్ద అవసరమైనంతగా ఉన్న తెలుగుగంగ, పోలవరం, శ్రీశైలం ఎడమ కాలువ వంటి ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ ఆమోదంకోసం పాటుపడవలసిందిగా గూడా ముఖ్యమంత్రి పార్లమెంటు సభ్యులకు సలహా ఇచ్చారు.

ఇక్కడి జూబిలీ హాలులో శుక్రవారం ఏర్పాటైన రాష్ట్రానికి చెందినపార్లమెంటు సభ్యుల సమావేశాన్ని శ్రీ రామారావు ప్రారంభిస్తూ. రాష్ట్రంలో తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొన్నాయనీ, కేంద్ర పరిశీలక బృందం రాష్ట్రంలో పర్యటించి వెళ్ళినా ఈ నాటి వరకు కేంద్రంనుంచి కాని సహాయం రాష్ట్రానికి అందక పోవడం విచారకరమన్నారు. రాష్ట్రంలో కరువు నష్టం రు. 608 కోట్లు ఉంటుందనీ, తక్షణ సహాయంగా రు. 20 కోట్లు, అనంతరం రు. 400 కోట్లు సహాయాన్ని కేంద్రాన్ని కోరడం జరిగిందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులు, చేపట్టిన సహాయ కార్యక్రమాల గూర్చి ఈ నెల 20వ తేదీన జిల్లా కలెక్టర్ల సమావేశం జరుపుతున్నట్లు ఆయన చెప్పారు.

కేంద్ర సహాయంకోసం వేచి చూడకుండా రాష్ట్రప్రభుత్వం కరువు సహాయ కార్యక్రమాలకోసం ఇంతవరకు రు. 42 కోట్లు ఖర్చుచేసినట్లు ఆయన చెప్పారు.

ప్రకృతి వైపరీత్యాలు ముందుగాచెప్పరావని, అందువల్ల కేంద్రం నూటికినూరు శాతం రాష్ట్రాలకు సహాయం చేయాలని తాము కేంద్రాన్ని కోరదగ్గరిగిందన్నారు

కరువు సహాయ కార్యక్రమాలకు జాతీయ గ్రామీణ ఉపాధివంటి కేంద్ర పథకాల నిధులను వినియోగించవలసిందిగా కేంద్రం అంటోందని, అయితే ఏ కార్యక్రమ నిధులు ఆ కార్యక్రమానికే వినియోగింపబడాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

రాష్ట్ర శాసనసభ ఆమోదించిన అనేక బిల్లులు ఎన్నో తరబడి కేంద్రంవద్ద ఉండిపోయాయని ఆయన అంటూ, ఈచట్టాల పట్ల సభ్యులు శ్రద్ధవహించి వీటి ఆమోదం కోసం రాష్ట్రపతిని కలుసుకోవాలన్నారు. భూఆక్రమణల నిరోధపు బిల్లు. మహిళలకు భూములతో సమానంగా ఆస్తిహక్కు, ఈనాం భూముల రద్దు, మధ్యవర్తి చట్టాలకు సవరణలకు సంబంధించిన బిల్లులను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు.

తెలుగుగంగ ప్రాజెక్టు బదావర్ తీర్పు పరిధిలో చేపట్టడం జరిగిందని కేంద్రానికి తాము తెలిపామని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ప్రాజెక్టు అమోదానికి ఎందుకు ఆలస్యం చేయబడింది? అవసరమేమిటి? అని ఆయన అడిగారు. కేంద్రం చేస్తున్న ఆలస్యం వల్ల సమస్య జటిలమయిందని ఆయన ఆరోపించారు, ఈ ప్రాజెక్టుపై ఇంతవరకు రు. 100 కోట్లు ఖర్చుచేయడం జరిగిందన్నారు.

అంజయ్యగారు శంకుస్థాపనచేసిన పోలవరం ప్రాజెక్టు కేవలం ఆంధ్రప్రదేశ్‌కు చెందినదేనని, ఈ ప్రాజెక్టుకు కావలసిన వివరాలను కేంద్రానికి పంపామనీ, అయినా ఇంతవరకు ఎందుకు కేంద్రం అమోదించలేదని ఆయన ప్రశ్నించారు.

అదే విధంగా శ్రీశైలం ఎడమ కాలువకు గూడా కేంద్రం ఆమోదం రావలసి ఉన్నదని. వీటన్నిటికీ మీద కృషిచేయాలని ముఖ్యమంత్రి పార్లమెంటు సభ్యులను కోరారు.

వంశధార ప్రాజెక్టు విషయంలోఒరిస్సా ముఖ్యమంత్రి నవంబర్‌లో హైదరాబాదు వస్తామన్నారని ఆయన తెలిపారు.

కేంద్రం ప్రారంభించిన కొండ ప్రాంత అభివృద్ధి కార్యక్రమం క్రింద మన రాష్ట్రంలో తూర్పు కనుమల, తీర ప్రాంతాలలో అభివృద్ధికి అవసరమైన సహాయం అందజేయవలసిందిగా కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఆయన వారికి సూచించారు,

హైదరాబాదు విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా చేస్తూ డిసెంబర్ 12-21 తేదీల నాటికి మొదటి విమానం ఇక్కడ దిగుతుందని నిన్న ఇక్కడకు వచ్చిన బృందం తెలిపిందనీ, ఈ సమస్యను పరిష్కరించినందుకు ముఖ్యమంత్రి కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపాడు.

గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధిచెందక పోవడం, పట్టణ వ్యామోహం పెరిగిపోవడంవల్ల గ్రామాలు శ్మశానాలుగా తయారవుతున్నాయనీ. అందువల్ల గ్రామీణ అభివృద్ధి కృషిలో కేంద్రం రాష్ట్రాలకు సహకరించాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఎన్నో అక్షరాల అన్నుల గోధుమలు వ్యర్థంగా పడివున్నట్లు తెలిసిందనీ, వాటిని పేదలకు ఉచితంగా ఇచ్చేందుకు సభ్యులు కేంద్రానికి సూచించాలని అయిన చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వాలను ఈ బాధు కేంద్రం నమ్మకపోవడం దురదృష్టకరమనీ, పూర్తిగా ఒకరిపై ఒకరు విశ్వాసంఉంచి సహకారం అన్నదాన్ని కాపాడు కోవలసిన అవసరం ఉన్నదని అయిన అన్నారు.

జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో తాను కేంద్రానికి చేసిన సూచనలను ముఖ్యమంత్రి పార్లమెంటు సభ్యులకు వివరించారు.

రష్యా సహకారంతో రాష్ట్రంలో అల్యూమినా కర్మాగార స్థాపనకు కృషి జరుగుతోందని ఆయన చెప్పారు. ఇంత వరకూ ఖనిజాలను ఇతర దేశాలకు ఎగుమతి చేసుకునే దురదృష్టకర పరిస్థితి ఉన్నదనీ. ఖనిజాలు ఇతర దేశాలకు ఎగుమతి చేసేందుకు రాష్ట్రం సుముఖంగా లేదని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్ర సమస్యలను పదిమందికి తెలియజేయడానికి, వాటి పరిష్కారానికి కృషి చేసిన పార్లమెంటు సభ్యులకు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు.

ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు. కాంగ్రెస్‌కుచెందిన ఎం.పి.శ్రీ కె.ఎస్. రావు మాత్రమే హాజరయ్యారు. ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శ్రీ బ్రహ్మానంద్‌కుమార్ మాట్లాడుతూ, 18న పార్లమెంటు సమావేశాలు జరుగనున్న దృష్ట్యా రాష్ట్ర సమస్యలకు సంబంధించి అదనపు సమాచారాన్ని అందజేయగలమన్నారు.

అమెరికానుంచి రజనీష్ గెంటివేత

పోర్ట్‌లాండ్, నవంబరు 15 :

ప్రపంచ వ్యాప్తంగా సంపన్న వర్గీయుల గుడుగుగా పేరుపొందిన భగవాన్ శ్రీ రజనీష్ తాను అమెరికా పలు పట్టాలను ఉల్లంఘించిన మాట నిజమేనని కోర్టులో అంగీకరించి అద్దె విమానంలో అమెరికా వదిలి వెళ్ళాడు.

అమెరికా అధికారులు చేసిన అరెస్టులను గతవారమే రజనీష్ కోర్టులో తిరస్కరించాడు. ఫిబ్రవరినుండీ అయన పైదాఖలయిన అనేక కేసులు విచారణ ప్రారంభించిన వలనీ పిండి. ఈ లోగా అయన జైల్లో గడుపుతున్నాడు.

రజనీష్ హఠాత్తుగా గడువునారం నాడు కోర్టులో హాజరై రెండు నేరాలు అంగీకరించాడు. తన విదేశ శిష్యులు అమెరికాలో స్థిర పడటానికి వీలుగా అమెరికా పౌరులతో అక్రమ పద్ధతుల వివాహాలు జరిపించిన మాట నిజమేనని ఆయన ఒప్పుకున్నాడు. అమెరికాలో తాను నివాసం ఏర్పరచుకోవడానికి సంబంధించి అనేక కారణాలగురించి అధికారులతో అబద్ధమాడానని కూడా ఆయన అంగీకరించాడు.

రజనీష్ ఈ రెండునేరాలను అంగీకరించడంతో ఇలాంటి 88 కేసులు ఉపసంహరించుకోవడానికి ప్రాసిక్యూటర్లు ఒప్పుకున్నారు. ఇందుకు ప్రతిగా ప్రభుత్వంపై వేసిన దావాలను రజనీష్ ఉపసంహరించుకున్నాడు.

జరిమానా, కోర్టు ఖర్చులకుగాను వాటుగు లక్షల డాలర్లు చెల్లించి, అయిదు రోజుల్లో అమెరికా వదిలి వెళ్ళవలసిందిగా రజనీష్‌ను జడ్జి ఆదేశించాడు.

రజనీష్‌కు శిష్యులు బహుకరించిన 80 రోల్స్‌రాయస్‌కార్లు, స్వంతవిమానాలు వున్నాయి. అవన్నీ వదిలేసి ఆయన విమానం ఎక్కాడు. కోర్టుమంచే ఆయన కాడలో పోర్ట్‌లాండ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి నేరుగా వెళ్ళాడు. రెండు బస్సులనిండా విమానాశ్రయానికి వచ్చిన శిష్యులుఏడుస్తూఆయనకువీడ్కోలుచెప్పారు.

విమానంలో రజనీష్ వెంట ఆయన స్వంత కార్యదర్శి మా ఫేమహాన, స్వంత వైద్యుడు స్వామి దేవరాజ్ వున్న విమానం స్విట్జర్లాండ్‌కి వెళ్తున్నట్లు విమానాశ్రయంలో నిర్ణయించి న మోసం చేశాడు కాని రజనీష్ బాహరదేశం వెళ్ళబోతున్నట్లు ఆయన పన్నిహితులు విలేఖరులకు చెప్పారు.

నిర్బంధాల కృంగారాన్ని ప్రదర్శించే తీవ్ర విమర్శలకు గురైన ఆచార్య రజనీష్‌కు ప్రపంచ వ్యాప్తంగా అయిదు లక్షలమంది శిష్యులున్నట్టు చెప్పుకుంటారు. పూనేలో ఆయన ఆశ్రమం వుండేది. వాటికేగ్కుత్రిక అమెరికాకు మకాం మార్చాడు.

"నేను మళ్ళీతిరిగి రాజస్థాన్‌కోబేదూ" అని రజనీష్ అమెరికా విడిచి వెళ్ళేముందు కోర్టులో చెప్పాడు.

కలైడోస్కోప్

మేం టపాకాయలు కొనటం అనవసర మనిపిస్తోందోయ్- మా అల్లుడు ధూంధాంలతోనే కాలక్షేపం అవుతోంది!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వికలాంగుల సంక్షేమశాఖ

సంచాలకులవారి కార్యాలయం

హైదరాబాద్.

జంటనగరాలకు చెందిన స్థానిక అభ్యర్థుల నుండి క్రింద పేర్కొన్న ఉద్యోగాలకు దరఖాస్తులు కోరబడు చున్నవి.

1) ఉద్యోగం పేరు:- 1. సైపిస్టు 1 (ఒ.సి.) 2. అసిస్టెంట్ కమ్ టైపిస్టు 1 (ఒ.సి.)

2) విద్య ఇతర అర్హతలు:- యస్.యస్.సి. 1. టైపు రైటింగ్ (హయ్యర్) 2. ఇంటర్-టైపురైటింగ్ (లోయర్)

3) వయస్సు:- 34సంవత్సరాలు

4) దరఖాస్తులు క్రింద అడ్రస్సుకు పంపుటకు చివరి తేది: 25-11-85

5) జీతం స్కేలు:- 425-10-455-15-650.

1. స్పెషల్ పే రూ. 20
2. 425-650

6) ఇంటర్వ్యూ/వ్రాత పరీక్ష తేది సమయం, దరఖాస్తుదారులకు తెలుపబడును. స్థలం:- హైదరాబాద్ శాంతి నగర్ (పాత్ర శ్రీరాములనగర్) 10-2-289/120/13 హైదరాబాద్

అభ్యర్థులు తెల్ల కాగితముపై (లేదా టైపు చేయింపి) తమ పూర్తి పేరు, తండ్రి/భర్త పేరు, ప్రస్తుత/శాశ్వత చిరునామా. వయస్సు, పుట్టిన తేదీ, యస్సీ/యస్టీ/బిసి/అయితే ఆ వివరాలు విద్య ఇతర అర్హతలు, ఉపాధికల్పన కేంద్రంలో రిజిస్టరయిన నెంబరు, తేది, సంవత్సరము పేర్కొంటూ తమ అన్ని సర్టిఫికెట్లు అటెస్టెడ్ నకళ్ళను జతపర్చి ఇంటర్వ్యూ పై వివరాలు నిజమైనవని హామీ యిస్తూ సంతకంచేసి పంపాలి.

ఎన్, వి. గోపాలశాస్త్రి,
సంచాలకులు,
వికలాంగుల సంక్షేమ శాఖ.
DIPR No. 3294/Ad1/02/85

డిఫెన్స్ రిసర్చ & డెవలెప్మెంట్ లేబోరేటరీ

పి. ఓ. కంచన్‌బాగ్,
హైదరాబాద్-500258 [ఆం.ప్ర.]
T. No. DRDL/1727/1/0070/23/4/85

ఈ క్రింద గల స్టోరులను సరఫరా చేయుటకై డి జి ఎస్ & డి, ఢిల్లీలో గల అనుమతించిన కాంట్రాక్టర్ల నుండి, మరియు ఆర్డినెన్స్‌తోపాటు ఇతర ప్రభుత్వ డిపార్టుమెంటులవద్ద రిజిస్టరయిన వారినుండి సీలువేసిన టెండర్లు డైరెక్టర్, డిఫెన్స్ రిసర్చ్ అండ్ డెవలెప్మెంట్ లేబోరేటరీ, కంచన్‌బాగ్ పి. ఓ. హైదరాబాద్-500258(ఎపి)వారికి కోరబడుచున్నవి. స్టైయిన్‌లెస్‌స్టీల్ A151-304, వ్యాసం 10 ఎం. ఎం-డి-రి, గ్రౌండ్ కండిషన్ వ్యాసం. 10 ఎం ఎం-0-040-0-060 (పొడవు 3 మీటర్లు) పరిమాణం. 700 కేజీలు. అంచనా విలువ రూ. 60,000/- డైరెక్టర్, డిఆర్‌డిఎల్, పి.ఓ. కాంచన్‌బాగ్ హైదరాబాద్-500258వారి నుండినియమనిబంధనలతోపాటు పొందిన స్పెసిఫికేషన్ ప్రకారం సరఫరాచుండారి. టెండర్లు 27-12-85 నాడు మ. 1గం. వరకు అంగీకరించబడి, అదే రోజు మ. 2గం.లకు హాజరైన సంస్థల ప్రతినిధుల సమక్షంలో తెరవబడును. డి జి ఎస్ & డి, ఆర్డినెన్స్ డిపోలో రిజిస్టరు కాబడిన వారు కాకుండా యితర సంస్థలు దరావత్తు సొమ్ము క్రింద పెంపడు పెట్టిన విలువపై 2 శాతం రేటున సొమ్మును డైరెక్టర్, డిఫెన్స్ రిసర్చ్& డెవలెప్మెంట్ లేబోరేటరీ, హైదరాబాద్ వారి పేర్న డిమాండ్ డ్రాఫ్టు సంపంపవలెను. డిమాండు డ్రాఫ్టు లేనిపక్షంలో టెండర్లుతిరస్కరించబడును. నిబంధనలు మరియు టెండరు ఫారములు డైరెక్టర్, డిఆర్‌డిఎల్, హైదరాబాద్ వారి నుండి ఒక్కొక్క అయిదంపకు రు. 50/- (తిరిగి యివ్వబడదు) లకు యీ లేబోరేటరీ పేర్న డిమాండ్ డ్రాఫ్టు రూపంలో చెల్లించి 6-12-85 వరకు అన్ని పని రోజులు యందును పొందవచ్చును. ఇతర వివరాలకై 13-11-85 నాటి ఇండియన్ ఎక్స్‌ప్రెస్ జర్నల్‌లో చూడండి. davp 686(263)85.

తపోవనంలో అప్పర్ ప్రయిమరీ స్కూలును ప్రారంభిస్తున్న అనంతపురం జిల్లా కలెక్టరు శ్రీ అశోక్ కుమార్ తిగిడి.

గుంటూరుజిల్లా స్వాతంత్ర్యయోధులకు సన్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

తెనాలి, నవంబర్ 15

కాంగ్రెసుపార్టీ శతవార్షికోత్సవ సందర్భంగా ఇక్కడి గుంటూరుజిల్లాకు సంబంధించిన 220మంది స్వాతంత్ర్య సమర యోధులను ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ సన్మానసభకు శతవార్షికోత్సవాల కమిటీ రాష్ట్ర కన్వీనరు శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి అధ్యక్షత వహించారు. తొలుత మాజీమంత్రి శ్రీ కె రోశయ్య సభ్యులను స్వాగతం పలికారు. ఏ.ఐ.సి.(ఐ) అధ్యక్షులు శ్రీ జలగంవెంగళరావు జ్యోతిని వెలిగించారు. స్వాతంత్ర్య సమరయోధులకు కేంద్ర మాజీమంత్రి శ్రీ కె.విజయభాస్కర రెడ్డి, శ్రీ జలగంవెంగళరావు దుశ్శాలువలు కప్పి సన్మానించారు.

శ్రీ విజయభాస్కరరెడ్డి ప్రసంగిస్తూ పదవులు, అధికారాలు ఆశించకుండా కాంగ్రెసుపార్టీ బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో పోరాడి స్వాతంత్ర్యాన్ని సాధించిందని గత 15సంవత్సరాల పాలనలో దేశం ఎంతగానో అభివృద్ధి సాధించిందని ఈ విషయాన్ని ఈనాటితరం వారు గుర్తించాలని చెప్పారు.

పూజ్యబాపూజీ మహాత్మాగాంధి నాయకత్వాన కొనసాగిన స్వాతంత్ర్య ఉద్యమానికి నెహ్రూ, జిన్నాజీ, నేతాజీలాంటి మహామేధావులతో పాటు వేల సంఖ్యలో ఈతరం నాయకులు, కార్యకర్తలుకూడా జైలుకెళ్ళి ఎన్నో త్యాగాలు చేశారని వారి త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి ప్రసంగిస్తూ ఈనాటి మహోన్నతులు కాంగ్రెసుకు ఇచ్చిన ఉపదేశమని ఈ పార్టీకి 100 సంవత్సరాల చరిత్ర ఉందన్న వాస్తవాన్ని ఈ సభ ద్వారా గుర్తు చేస్తున్నామని అన్నారు.

స్వాతంత్ర్య సముపార్జనకు ఎన్ని త్యాగాలు చేశామో, అస్వాతంత్ర్యాన్ని తొలగించుకోడానికి కూడా మరెన్నో త్యాగాలు అవసరపడతాయని దేశ సమగ్రతను ప్రజల దేశ సమైక్యతలని ప్రధాని శ్రీ రాజీవ్ దేశపురోగతికి చేస్తున్న కృషికి ప్రజలు అందరిలోను అవసరమని కాంగ్రెసు బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుందన్నారు.

శ్రీ జలగం ప్రసంగిస్తూ 1942 నాటి క్విట్ ఇండియా ఉద్యమం ఈ తెనాలిలో ఎందరో స్వాతంత్ర్య యోధులు తుపాకీ గుండ్లకు బలైన వారని అన్నారు.

పరదేశీయ పాలన నుంచి పోరాడాలనే లక్ష్యంతో ఈ యోధులందరు ఆత్మ బలిదానం చేశారని దానిని నేటితరం గుర్తించాలని 100 ఎండ్లు చరిత్రగల కాంగ్రెసు పార్టీపై నేడు గురుతరమైన బాధ్యత గలదని, పార్టీని గ్రామస్థాయిలోనుండి అన్ని స్థాయిలలోను పటిష్టం చెయ్యాలని ఆయన అన్నారు.

రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెసు అధికారంలోకి రాగలదన్న విశ్వాసం తనకు గలదన్నారు. ఈనాడు రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ "అశ్వమేధయోగం" చేపట్టిందని ఎన్ని అడ్డంకులు వచ్చినా నిరాటంకంగా ముందుకు సాగి పోతోందని దానికి ప్రజలు అందిచేందుకు ఎంతైనా అవసరమని ఆయన అన్నారు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వ వ్యతిరేకుల నోటికి తాళం

జోహెన్నెస్‌బర్గ్ నవంబరు 15:

ఎమర్జన్సీ నిబంధనల క్రింద నాలుగు నెలలుగా రెడెన్సన్‌లో వున్న నలుగురు ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమ కారులను దక్షిణాఫ్రికా ప్రభుత్వం మంగళ వారం నాడు విడుదల చేసింది. అయితే వారు జోహెన్నెస్ బర్గ్ వదలి వెళ్ళ కూడదని పత్రికలలో, రేడియో, టి. వి. లలో ప్రభుత్వాన్ని విమర్శించ కూడదని. ఎలాంటి రాజకీయ కార్య కలాపాలలో పాల్గొన రాదని ఆంక్షలు విధించింది.

నిర్బంధం నుంచి విడుదలయినవారు తెరవడానికి వీలులేని ఈ నలుగురిలో మగ్గురు శ్వేత జాతీయులు ఒకరు భారతీయుడు. వర్ణజాతివారి అంధకార హింసాయుతంగా మారిందంటూ జూలైలో జోహెన్నెస్ బర్గ్ చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో ప్రభుత్వం ఎమర్జన్సీ విధించింది.

ముఖ్యమంత్రి హామీ

హైదరాబాద్, నవంబరు 15:

చిన్న పత్రికలకు తప్పక ప్రకటనలు యివ్వగలమని ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు నేడు తమను కలుసుకున్న చిన్న పత్రికల సంపాదకులకు హామీ యిచ్చారు.

రష్యా ఆర్థిక మంత్రి గార్బుజోవ్ మృతి

మాస్కో, నవంబరు 15:

1960 నుండి రష్యా ఆర్థిక మంత్రిగా వున్న శ్రీ వాసిలిగార్బుజోవ్ (14) మొన్నరాత్రి చనిపోయారు.

కర్ణాటక సరిహద్దు ఆంధ్ర జిల్లాలలో పరిశ్రమలు

హైదరాబాదు నవంబర్ 15:

సరిహద్దులోని ఆంధ్రప్రదేశ్ జిల్లాల్లో రసాయనిక, ఎలక్ట్రానిక్, ఇంజనీరింగ్, లోహ పరిశ్రమలు నెలకొల్పడానికి విదేశాల్లో నివసిస్తున్న భారతీయులతోపాటు పలువురు కర్ణాటక పారిశ్రామికులు కూడా ఉత్సుకత చూపుతున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ కమీషనర్ శ్రీ పి. అజాహం చెప్పారు.

రాష్ట్రంలో పరిశ్రమలను పోర్చుహిందడానికి ఇటీవల బెంగుళూరు వెళ్ళిన ఆంధ్రప్రదేశ్ బృందానికి కర్ణాటక పారిశ్రామికుల వైఖరి తమ ఆశాజనకంగా వుందని ఆయన అన్నారు.

శనివారం రేసుకార్డు ఎంపికలు

హైదరాబాదు, నవంబర్ 15:

రేపు ఇక్కడి జరిగే రేసుల వివరాలు :-

1వ రేసు

1000 మీ. - మధ్యాహ్నం 2-15 గంటలకు.

1. ఆదిత్య - ఎస్. రావు -55
2. డాగర్స్ డ్రాస్ - నెట్టో -55
3. ఇండామిటబుల్ - వెస్టర్ -58 స్నర
4. గ్యాదరింగ్ స్టారమ్ -నెట్టో -51
5. పరాసేవ్ - అజర్‌ఖాన్ -51
6. సిల్‌సిలా - హమీర్ -50 స్నర
7. కాటన్ స్ప్లెండర్ -ఎం. దయాల్ 54-

4వ రేసు

1600 మీ. క్లాస్ 8- 3.45 గం.

1. రావ్‌వుడ్-60 (కిర్‌ఢాన్)
2. కాకతీయ-నెట్టో- 60.
3. అలెక్- వెస్టర్-59
4. కాంటన్-ఎస్. రావు-58 స్నర
5. రాపినర్- దయాల్-58
6. శెట్టన్ డిశె - అఁలోపీ - 49 స్నర

5వ రేసు

1000 మీ. క్లాస్ 4 - 4.15 గం.

1. అప్లాస్ - పి. శంకర్-60
2. వాల్డామ్-నెట్టో- 59
3. రాయల్ బాండ్- కరోల్-58
4. బుల్లీ కాన్-యాకుబ్‌ఖాన్-54
5. మెజిస్టర్ రాక్ - ఫ్రాన్సిస్-52
6. పన్ బ్లడ్- అజర్‌ఖాన్ 51 స్నర
7. గ్రాటన్-సైఖాన్ - 51
8. వైటల్ స్పార్క్-హమీర్- 51
9. లోకప్యాడి-ఎం. దయాల్-49స్నర

6వ రేసు

1600 మీ. క్లాస్ 4- 4.45 గం.

1. దేశ్ ప్రేమి-మునావర్- 60
2. బర్క్-హరిసింగ్- 59స్నర
3. ఫాన్సిగ్రే- సై. ఖాన్- 59
4. మల్టీసిడ్- ఫ్రిగెరో- 56.
5. క్రాంతి-3, జంబ్- 54స్నర
6. ది కోర్ట్-ఫ్రిస్వక్- 54
7. గోల్కొండ ప్రిన్స్-మెకోక్- 52

ఎంపికలు

1వరేసు: 1. డాగర్స్‌డ్రాస్ 2. ఆదిత్య 2వరేసు: 1 కాఫ్‌సైజ్ 2మ్యూన్-ఎ-మిలియన్ 3వరేసు: 1. రివెల్ ప్రిన్సెస్ 2 సారా పేన్ 3 తిని 4వరేసు: 1. కాంటిన్ 2. అలెక్. 5వరేసు: 1. రాయల్‌బాండ్ 2. బుల్లీఖాన్ 3 వస్ట్‌బ్లడ్. 6వరేసు: 1. గోల్కొండప్రిన్స్ 2. ఫాన్సీగ్రే 3. దేశ్‌ప్రేమి.

డేస్ బెస్ట్: కాఫ్‌సైజ్

డాక్‌హాట్: 2,3,4,5,6. రేసులు
ట్రిజర్: 4,5,6 రేసులు
మొదటి తరాలా: 3
రెండవ తరాలా: 5
మూడవ తరాలా: 6

విజియనగర్ కాలనీలో బాలల దినోత్సవం

హైదరాబాదు, నవంబర్ 15

విజయనగర్ కాలనీలో బాలల దినోత్సవాన్ని విజయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఘనంగా జరిపింది. రవాణాశాఖ మంత్రి శ్రీ కె. జానారెడ్డి ఉత్సవానికి అధ్యక్షత వహించారు.

జవహర్‌లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి, నవభారత నిర్మాత అయిన ఆయన గుణగణాలను శ్రీ జానారెడ్డి అభినందించారు. అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ కె. కోటేశ్వరరావు ప్రారంభంలో స్వాగతం పలికారు. కార్యదర్శి శ్రీ కె. అమ్మరరావు అసోసియేషన్ కార్యకలాపాల గురించి వివరించారు. పిల్లలకు బహుమతులు పంపిణీచారు. నెహ్రూపై డాక్యుమెంటరీ చిత్ర ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు సంతృప్తికరంగా ప్రదర్శించారు. అసోసియేషన్ సాంస్కృతిక సంఘాధ్యక్షుడు శ్రీ సి. హెచ్ నరసింహమూర్తి వందన సమర్పణ చేశారు.

కన్నంవేసి దొంగతనం

శంగనమల, నవంబరు 15

పేకాటలో గ్రామంలో ఎర్రిలరెడ్డి యింటికి కన్నంవేసి లోనికి ప్రవేశించిన దొంగలు రు. 15వేలు విలువచేసే బంగారు నగలు, వెండి వస్తువులు, పట్టు చీరలు దొంగిలించారు. శంగనమల సబ్ ఇన్స్పెక్టరు శ్రీ గోవిందప్ప కేసుదర్యాప్తు చేస్తున్నారు. (సం)

ప్రధానికి కొత్త ఉపకార్యదర్శులు

న్యూఢిల్లీ నవంబరు 15:

ప్రధాని నివాసంలో మరో ముగ్గురు ఉపకార్యదర్శులను నియమించి వేడుకోడ అధికారికంగా ప్రకటించారు.

రైల్వే విదేశాంగ శాఖలో పనిచేసిన ఐ.ఎఫ్.ఎస్. అధికారి శ్రీమతి మీరా శంకర్ ఇప్పుడు ప్రధానివివాలయంలో విదేశీ వ్యవహారాల ఉపమంత్రి కార్యకలాపాలలో పనిచేస్తారు.

ఉత్తర ప్రదేశ్ క్యాడర్‌కు చెందిన సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారి శ్రీ పి. పద్మజి ప్రచార పథకాలు, ప్రజాసంబంధాల విభాగానికి నియమితులయ్యారు. రైల్వే ఈయన పనిచేశారు. కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన ఐ.ఎ.ఎస్. అధికారి శ్రీ రాహుల్‌బజార్ ఆర్థిక విభాగానికి నియమితులయ్యారు.

అస్సాం ఎన్నికలు: నేడే నోటిఫికేషన్

గౌహాతి, నవంబరు 15:

డిసెంబర్ 15న పోలింగ్ జరిగే విధంగా అస్సాం ఎన్నికల నోటిఫికేషన్ శుక్రవారంనాడు జారీచేయబడగలదు. ఈ నోటిఫికేషన్‌తో 126 అసెంబ్లీ, 14 లోక్ సభ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేయటం ఆరంభం కాగలదు.

పాలకపక్షమైన ఇం. కాం. అన్ని స్థానాలకూ పోటీ చేస్తున్నది.

ఆంధ్రపత్రిక

17-11-1985 ఆదివారం

అనుబంధం విశేషాలు

* లామ్ - ఇది రెండు అక్షరాల చిన్న గ్రామం. ఇక్కడ అఖిలభారత పశు సమన్వయ కేంద్రం ఉంది. ఈ కేంద్రంలో ఒక ఆవు రోజుకు 28 లీటర్ల పాలు ఇస్తుంది. ఈ కేంద్రంలో ఇలాటి ఆవులు ఎన్నో. వీటికి సంబంధించిన వ్యాసం "పాల వెల్లువ కోసం సంకర జాతి ఆవులు."
* ఏడు కొండల వానిని గీతమాలతో ఆరాధించిన అన్నమయ్యపై ప్రత్యేక వ్యాసం.
* "చెప్పేటందుకే" నీతులు ఉన్నాయనేది లోకోక్తి. పులిచెర్ల వ్రాసిన కథలో దీనిభావమేమిటో తెలుస్తుంది.
* గుడ్లవల్లేరు గోపాలరత్నంపై సచిత్ర వ్యాసం.
* శ్రీరాముని బాణం దెబ్బతిన్న మాయలేడి గోదావరి ముఖద్వారంలోని కోరంగి వద్ద ప్రాణం విడిచిందా?
* 'చాకు సునాయాసంగా చేతిలో దింపుకోవచ్చు' అర్థశాస్త్ర మాయా వినోదంలో చదవండి.
* పాఠకులకు హీరో శోభన్ బాబు సమాధానాలు మొదలగునవి.

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్,

మానస గంగోత్రి - మైసూరు-570006

హిందీ లేదా సంస్కృతం మరియు తమ మాతృభాష కాకుండా మరొక యితర భారతీయ భాషలో పుస్తకాలు / వ్రాత ప్రతులు రచించిన రచయితలకు బహుమతులు యిచ్చే పథకం - 1984 - 85.

పాంథిక చైతన్యం మరియు జాతీయ సమైక్యతను పెంపొందించేందుకు గాను, భారతదేశంలో గల ప్రతి ప్రాంతంలోని ప్రజలు మరొక ప్రాంతీయ భాషను నేర్చుకొనేందుకు ప్రోత్సహించడానికి తమ మాతృభాష, హిందీ లేదా సంస్కృతం కాకుండా మరొక భారతీయ భాషలో పుస్తకాలు / వ్రాత ప్రతులు వ్రాసిన్న రచయితల స్వీయ రచనలకు బహుమతిగా రు. 2000/-ఇవ్వాలనే ఒక బహుమతి పథకాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ నిర్ణయించింది.

ఈ పథకంనకుగాను రాజ్యాంగంలోని VIII షెడ్యూలులో తెలిపిన భాషలు భారతీయ భాషలుగా వుంటాయి. (హిందీ మరియు సంస్కృతం కాకుండా యితరమైనవి). దీనికి అదనంగా సాహిత్య సంపద వున్న గిరిజన మరియు గిరిజనేతర భాషలు చేర్చబడతాయి.

ఈ బహుమతి పథకంలో చేరదలచిన రచయితలు తమ మాతృభాష కాకుండా యితర భాషలో తమచే వ్రాయబడిన పుస్తకాలు / వ్రాత ప్రతులు దాఖలు చేర్చవలసి వుంటుంది.

బహుమతులు పొందడానికి యీ క్రింది వర్గాలకు చెందిన పుస్తకాలు / వ్రాత ప్రతులు అర్హతగల్గి వుంటాయి.

(1) సాహిత్యం (కథ, నాటకం, చారిత్రకాత్మకాలు, వ్యాసాలు మరియు పద్యాలతో సహా)
(2) లలిత కళలు మరియు హ్యూమానిటీస్.
(3) వైజ్ఞానిక శాస్త్రములు.
(4) సాంఘిక శాస్త్రములు.
(5) సాంకేతిక శాస్త్రం.

ఒక మాతృకభాషలోని ప్రామాణిక పుస్తకాలను మరొక భాషలోనికి అనువాదం చేసినవి కూడా ఒక్కొక్కటి రు. 1000/- విలువగల బహుమతులు పొందడానికి అర్హమైనవి.

అర్హతలు :

(ఎ) రాజ్యాంగంలోని VIII షెడ్యూలునందు తెలిపిన ఏదైన భారతీయ భాషలు (హిందీ, సంస్కృతం మరియు రచయిత యొక్క మాతృభాష కాకుండా యితరమైనవి) మరియు అంగామి గిరిజన భాషలు మరియు నాగాలాండ్‌నకు చెందిన ఆవో భాషలో పుస్తకాలు / వ్రాత ప్రతులు వ్రాయబడి వుండాలి.

(బి) ఒక పుస్తకం క్రౌను సైజులో కనీసం 100 పుటలు, వ్రాత ప్రతి అయితే సైజునకు సరిపోయే విధంగా పదాలు వుండాలి. అయితే కొన్ని సందర్భాలలో మినహాయింపు యివ్వబడుతుంది. స్వీయ రచనలకు అదనంగా ప్రామాణిక సాహిత్య రచనల అనువాదాలు కూడా పరిశీలించబడును.

(సి) బహుమతుల ప్రదానానికి పుస్తకాలు/వ్రాత ప్రతుల యొక్క వివరాన్ని మరియు దాని కైదిని పరిశీలనలోనికి తీసికొనబడతాయి. ఇవి ప్రధానంగా భారతీయ మౌలిక జీవనం మరియు సమైక్యతాభావం ప్రతిబింబించేయాలి.

(డి) ఇతర పథకాల క్రింద బహుమతులు పొందిన పిల్లలకు మరియు క్రొత్తగా చదువు ప్రారంభించిన వారికోసం వుద్దేశించిన పుస్తకాలు యీ పోటీకి పరిశీలించబడవు.

(ఇ) రాష్ట్ర ప్రభుత్వం లేదా భారత ప్రభుత్వంచేగాని, లేదా ప్రభుత్వ శాఖ నుండి అందుకొన్న నిధుల సహాయం పొందిన ఏదైన సంస్థచే నిర్వహించబడిన పోటీలోగాని లేదా అంతర్జాతీయ పోటీలోగాని ఇదివరకే బహుమతి పొందిన పుస్తకం యీ పోటీనకు పరిశీలించబడదు.

(ఎఫ్) గత 6 యేండ్ల కాలంలో ప్రచురించబడిన పుస్తకాలు మాత్రమే యీ బహుమతులు యివ్వడానికి పరిశీలించబడును. అయితే రచయిత జీవించి వుండి, గతంలో అతని / ఆమె పుస్తకానికి జాతీయ లేదా అంతర్జాతీయ సంస్థలనుండి ఏ విధమైన బహుమతిని అతడు / ఆమె పొంది వుండరాదు.

(జి) బహుమతి పథకానికి పుస్తకం / వ్రాత ప్రతిని దాఖలుపర్చే రచయిత భారత పౌరుడై వుండాలి. ఈ పథకం క్రింద ఒకసారి బహుమతి పొందిన రచయిత అతడు / ఆమె బహుమతి పొందిన సంవత్సరంనుండి అయిదు యేండ్ల కాలంలో తిరిగి పోటీలో పాల్గొనుటకు అర్హుడు కాడు.

బహుమతుల సంఖ్య:- ప్రతి సంవత్సరం స్వీయ రచనలకు మరియు అనువాదాలకు క్రమంగా ఒక్కొక్కదానికి రు. 2000/- మరియు రు. 1000/- విలువ గల బహుమతులు యివ్వబడును. సమీక్షకుల బృందం సిఫారసులపై ఆధారంగా బహుమతుల సంఖ్య వుంటుంది.

వివరాలు గల కరపత్రములకు, దరఖాస్తులను, డైరెక్టర్, సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్, మానసగంగోత్రి, మైసూరు-570006నకు పంపండి. ఎంట్రీలు/పుస్తకాలు అందుకోవడం ఆఖరు తేది 1985 నవంబర్ 30.

davp 511(100)85

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

జిల్లాలలో ఎక్కువ దూరంగల రూట్లపై ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. బస్సులకు అద్దెపై బస్సుల స్వీకరణ.

తస్వని

1) ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ తమ అవసరాలను అభివృద్ధి పర్చాలనే దృష్టితో ప్రస్తుతము తమ అధీనంగల బాహాబాలకు అనుబంధంగా లగ్జరీ / సెమీ-లగ్జరీ / ఎక్స్‌ప్రెస్ పైపు బస్సులను అద్దెకు తీసుకోవలెననే ఒక ప్రతిపాదనను పరిశీలిస్తున్నది. ఈ పథకం క్రింద ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ యొక్క మార్గాలలో యీ కార్పొరేషన్ యొక్క పర్యవేక్షణ మరియు ఆజమాయిషీ క్రింద స్టేజ్ క్యారేజ్‌లుగా బస్సులను నిడుపవలసి వుంటుంది. వాహనం యజమాని యిందవం, పైర్లు, విడిభాగాలు, బూడ్ అయిల్ వగైరాలతోసహా తన బస్సుయొక్క పూర్తి నిర్వహణ స్వంత బస్సుమీద ఏర్పాటు చేయవలసి వుంటుంది. బెల్లుబాటులోనున్న హెవీ డ్రైవింగ్ లైసెన్సుగల్గిన డ్రైవరును కూడా ఏర్పాటు చేయవలసి వుంటుంది.

అవసరమైతే ఒక కండక్టరును టిక్కెట్లు, పేసిజ్జులు వగైరాలతో కార్పొరేషన్ ఏర్పాటు చేస్తుంది. యజమానిచే చెల్లింపబడిన ఎం. వి. టాక్సులను ప్రతి నెల ప్రొ-రేటా అఖరున కార్పొరేషన్‌చే తిరిగి చెల్లింపబడును.

2) ఆర్. టి. ఏ. అధికార పరిధిలో 30-9-1985 నాడు లేదా అంతకు ముందుగాను (1-9-1978 నకు ముందుకాకుండా) బస్ రిజిస్టరై వుండాలి. ఇది కాంట్రాక్టు క్యారేజ్‌గా కూడా నడుపబడి వుండాలి. దీనికి నిదర్శనం చూపవలసి వుంటుంది.

3) ఈ పథకం క్రింద ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. నకు తమ బస్సులను అద్దెకు యిచ్చేగోరే యిటువంటి బస్సుల యజమానులనుండి యీ క్రింది వివరాలతో గల దరఖాస్తులు కోరబడుచున్నవి.

i) బస్సు రకం,
ii) మోడల్/రిజిస్ట్రేషన్ సంవత్సరం.
iii) వాడి పైపు
iv) సీటింగ్ కెపాసిటీ మరియు సీటింగ్ పద్ధతి.
v) చెల్లుబాటు లేదీలతో సహా పర్మిట్ లేదా పర్మిట్ల వివరాలు.
vi) బస్సు చెల్లింపు వివరాలు,
vii) సమాచారం కోసం యజమాని చిరునామా.

4) అవసరపు పనులు మరియు వీడియో, పుష్ బ్యాక్‌సీట్లు వగైరాల వంటి కొత్తవాటి లభించే పక్షంలో, ఆ విషయం కూడా తెలపండి.

5) అవసరపట్లు వీటికి తమ సంసిద్ధతను తప్పకుండా తెలపవలెను.

i) తమ వాహనంనకుగల పర్మిట్‌ను ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. నకు బదలీ చేయుటకు,
ii) తమ బస్సును అద్దెకు తీసుకొనే సందర్భంలో మోటార్ వెహికిల్ టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేటు దాఖలు పర్చడం.

6) అద్దెరేటు మరియు యితర నియమ నిబంధనలు తర్వాత తెలియజేయబడతాయి.

7) పై నిబంధనలలో భర్తీచేసిన దరఖాస్తులను ఈ క్రింది చిరునామాకు పంపాలి.

ది చీఫ్ ట్రాఫిక్ మేనేజర్
O/O ది మానేజింగ్ డైరెక్టర్,
ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. ముషీరాబాద్.
హైదరాబాదు-500 020

8) 30-11-85 తర్వాత అందుకొన్న దరఖాస్తులు పరిశీలించబడవు.

వైస్ చెయిర్మెన్&మానేజింగ్ డైరెక్టర్

తాడిపత్రి పురపాలక సంఘము - ప్రకటన

అనంతపురంజిల్లా, తాడిపత్రి పురపాలక సంఘములో క్రింద తెలిపిన ఉద్యోగ నియామకములకుగాను అర్హతగల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడినవి. అభ్యర్థులు తమ దరఖాస్తులను తాడిపత్రి పురపాలక కమీషనరుగారికి 27-11-1985 తేది లోగా వారియొక్క విద్యార్హతలు, వయసు లేదా పుట్టిన తేదీ, కులము, చిరునామా మరియు తదితర వివరములతో పంపవలసినదిగా కోరడమైనది.

సదరు అభ్యర్థుల జాబితా తోనకు పంపించింది యుండవలెను. ది. 27-11-95 తేది తర్వాత వచ్చిన దరఖాస్తులు పరిశీలించబడవు.

క్ర. సం.	ఉద్యోగ వివరాలు	విద్యార్హతలు	ఏ అభ్యర్థులకు కేటాయించబడినది	ఖాళీల సంఖ్య	వయోపరిమితి	జీతం స్కేలు
1	2	3	4	5	6	7
1)	హిందీ పండిట్ గ్రేడు II	1) ఎస్సెస్సెల్సీ తరగతి ఉత్తీర్ణత, దక్షిణ భారత హిందీ ప్రచార సభ, హుద్రాసు వారిచే నిర్వహించబడిన ప్రచార్ ట్రైనింగ్ ఉత్తీర్ణత లేదా దానికి సమానమైన అర్హత	బహిరంగము (ఓ.సి.)	1	అమలులో యున్న నిబంధనల మేరకు	రు. 398 నెలకు నియమిత వేతనం (ఫిక్స్‌డ్)
2)	పైప్‌లైన్ ఫిట్టర్ గ్రేడు I	2) ప్రభుత్వ అధికారులచే సంతృప్తి చేయబడిన నీటి సరఫరా పైప్‌లైన్ ఫిట్టర్ సర్టిఫికేట్ పొందియుండ వలెను	-డిటో-	1	31 సంవత్సరాలు యస్.సి.,యస్. టి.లకు 5 సం.ల రమలు సడలింపు	రు. 410-10-460-15-625
3)	జనన మరణ రిజిస్ట్రార్	3) 10వ తరగతి ఉత్తీర్ణులై మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే నిర్వహించబడిన క్యాటిగరీ ఇన్‌స్పెక్టర్ కోర్సు నందు ఉత్తీర్ణులై యుండవలెను.	-డిటో-	1	-డిటో-	రు. 450-15-660-20-700
4)	సెకండరీ గ్రేడు ఉపాధ్యాయుడు	4) సీనియర్ బేసిక్ ట్రైనింగ్ నందు ఉత్తీర్ణులై యుండవలెను.	-డిటో-	1	అమలులో యున్న నిబంధనల మేరకు	రు. 590-15-590-20-800

(సం) జె. రంగయ్య.
కమీషనరు, తాడిపత్రి మున్సిపాలిటీ

బెంగాల్ పాలక ఫ్రంట్‌లో చీలికలు

కలకత్తా, నవంబరు 15

బెంగాల్ పాలకపక్షాల మధ్య సంబంధాలు క్షీణిస్తున్నాయి. సి.పి.ఎం.లో కూడా తిరుగుబాటు సూచనలు కనుపిస్తున్నాయి. ఈ పరిస్థితులు మూలంగానూ పక్ష సమావేశానికు గడ్డు కాలం రానున్నదని చెప్పవచ్చు. ఒక శాసనసభ్యుని విరాయంపై ఉభయ కమ్యూనిస్టు పార్టీలమధ్య తీవ్ర వివాదం రేగింది. పైగా ప్రభుత్వ పారిశ్రామిక విధానంపై విప్లవ సోషలిస్టు పక్షం తీవ్రవిమర్శలు సాగిస్తున్నది. ఇటీవల జరిగిన పార్టీ మహాసభలలో ప్రతినిధులు భారీ వ్యాపారసంస్థల ద్వారా పరిశ్రమల నిస్తరణకు ప్రభుత్వం ప్రయత్నించడాన్ని ఖండించారు.

మంత్రివర్గ సమావేశంలో ముగ్గురు పార్టీసంబంధులు ఈ పారిశ్రామిక విధానాన్ని సమర్థించడం పొరపాటని పార్టి కార్యదర్శి శ్రీ ప్రతిజిత్ చౌదరి వాదించాడు. ఇక ఈ విధానంపై చర్చజరిపించాలని పార్టీ భావిస్తున్నది. పెట్టుబడిదారులతో కలసి సమిష్టిరంగ పరిశ్రమలు నెలకొల్పే ప్రతిపాదన గురించి జాగ్రత్తగా రంగం సహాయం కోరవలసివచ్చింది. అలోచించి పుండాల్సిందని శ్రీ చౌదరి సూచించినట్లు తెలిసింది. ఇలాంటి విధానం ఇటీవలి ఆర్.ఎస్.పి. పార్టీ సంకీర్ణ ఉద్యమానికి దోహదకారి కాదని అన్నాడు. అసలు ఈ అంశంపై సి.పి.ఐ.(ఎం)లోనే విమర్శలు వస్తున్నాయి. ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు ఆ వర్గానికి సచ్చబెప్పే ప్రయత్నంలో వున్నాడు.

హల్దియా పెట్రోలియం సముదాయాన్ని అదుకుంటామని శ్రీ ఆర్. పి. గోయెంకా గత మేలో ప్రకటన చేయడంతో ప్రజాసంఘాలు రంగంపట్ల ప్రభుత్వ విధానం మారే సూచనలు ప్రకటన కనుపించాయి.

అప్పట్నుంచి పెక్కు భారీ వాణిజ్య సంస్థలు సమిష్టిరంగం పరిశ్రమల స్థాపనకు ఆసక్తి కనబడనస్తూ వచ్చాయి. ఉన్నత స్థాయి పెట్రోలజీ రూపురేఖలను కొద్ది మాసాలలోనే ప్రభుత్వం గుర్తుంచింది. ఇది ఫలిస్తే పశ్చిమ బెంగాల్ పారిశ్రామికీకరణ బాగా జరుగుతుంది.

నిరుద్యోగం పరిష్కారం పరిశ్రమల ద్వారా జరగాలి రాష్ట్రప్రభుత్వం కంగారుపడింది. కేంద్రం ఏమీ పట్టించుకోవడం లేదు. రాష్ట్ర ఆర్థికవ్యవస్థ క్షీణిస్తున్నది. ఇక కొత్త ప్రతిపాదన గురించి జాగ్రత్తగా రంగం సహాయం కోరవలసివచ్చింది. అలోచించి పుండాల్సిందని శ్రీ చౌదరి సూచించినట్లు తెలిసింది. ఇలాంటి విధానం సి.పి.ఐ, ఆర్.ఎస్.పి. పార్టీలు కూడా విరవన తెలిపాయి. ప్రయివేటురంగంపై ఆధారపడి అభివృద్ధి సాధించడంవారికి నచ్చలేదు, ఏమయినా సి.పి.ఎం. మాత్రం శ్రీ జ్యోతిబాసు విధానాన్ని సమర్థించక తప్పదు.

సి.పి.యం.వెదిరింపులకు తామొత్తుకో గలమని సి.పి.ఐ భావిస్తున్నది, కాని ఆర్.ఎస్.పి. పార్శ్వద్ధ బ్లాకుల నాయకుల ప్రసంగాలు చూడగా సి.పి.యం. ఈ రెండు పార్టీల అవిధేయతను ఎదుర్కొనవలసి వస్తుంది. 1987 అసెంబ్లీఎన్నికలలో దేశసారాలు జరుగవలసి వున్నవి. దృష్ట్యా భాగస్వామ్య పక్షాల కాకిడిని సమర్థవంతంగా ఎదుర్కొ గలమని సి.పి.ఎం. అభిప్రాయపడుతున్నది, అయితే సి.పి యం. లోనే వున్న వ్యతిరేకతను ఎదుర్కొనడం అంతసులభంకాకపోవచ్చు.

సి.పి.ఎం. కొత్త జిల్లా కమిటీలు ఇటీవల ఏర్పాటయినప్పుడు అధికార స్థాయిలో సిఫార్సు చేయబడిన వారు వోడిపోయారు. పైగా ఈ తిరుగుబాటు వివిధ జిల్లాలలో వ్యాపిస్తున్నది. కనుక పార్టి నాయకత్వం ఈ సమర్థనలను వ్యతిరేకతను ఎదుర్కొనడంలో నిమగ్నమైవున్నది.



బద్వేలులో జరిగిన బహిరంగ సభలో రాయలసీమ విమోచనా సమితి అధ్యక్షుడు, ప్రొద్దుటూరు మాజీ శాసన సభ్యుడు డాక్టరు యం. వి. రమణా రెడ్డి ప్రసంగిస్తున్న దృశ్యం.

'సీమ'లో అప్పులులేని కుటుంబాలు నాస్తి

బద్వేలు, నవంబరు 15

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాయలసీమకు అన్ని రంగాలలో నూ అన్యాయం జరుగుతోందని రాయలసీమ విమోచన సమితి అధ్యక్షుడు శ్రీ డాక్టర్ ఎం.వి. రమణారెడ్డి యిక్కడ జరిగిన బహిరంగసభలో అరోపించాడు. ఈ సీమలో అప్పులు లేని కుటుంబాలు లేవంటే అతిశయోక్తి కాబోదన్నాడు. ఈ ప్రాంతం రోజురోజుకూ ఏడారిగా మారుతోందన్నాడు. కెసి కెనాలుకు రెండు వైపులా కొద్దిపాటి భూభాగాలు పచ్చపచ్చగా కనిపించే సరికి రాయలసీమ పచ్చగ్యాములంగా వుందని మంత్రులు, ముఖ్యమంత్రి భావిస్తున్నారని అన్నారు.

తెలుగుగంగ ప్రాజెక్టు రాయలసీమకు వరప్రసాదమని ముఖ్యమంత్రి శ్రీ రామారావు చెప్పే మాటలలో యదార్థంలేదని శ్రీ రమణా రెడ్డి పేర్కొన్నాడు. ఈ ప్రాజెక్టు వల్ల రాయలసీమలోని మూడు జిల్లాలకన్నా ఒక్క నెల్లూరు జిల్లాకే ఎక్కువ లాభం కలుగుతుందన్నాడు. ఏడాదికి దు. 150 కోట్లు చొప్పున అదృష్ట పెడుతూ పోతే మరో పదేళ్ళకు గాని తెలుగుగంగ పూర్తి కాదన్నాడు, బదులుకి అవార్డు ప్రకారం రాయలసీమకు రావలసిన పీటి వాటాను తెలుగుగంగ ద్వారా సమకూడుస్తామని ముఖ్యమంత్రి చెప్పడాన్ని విమర్శించాడు. కృష్ణా మిగులు జలాలను తెలుగుగంగకు మళ్ళించరాదని కర్నాటక లేవదీసిన అభ్యంతరాన్ని గుర్తు చేశాడు.

కేంద్రం నిధులు యివ్వడం లేదంటూ ముఖ్యమంత్రి మాటి మాటికి చెప్పడాన్ని శ్రీ రమణా రెడ్డి అసహ్యం చేశాడు. సర్కారు ప్రాంతంలో వరదలు వస్తే ఖజానా నుంచి డబ్బు ఖర్చు చేసినముఖ్యమంత్రి రాయలసీమలో కరువు వస్తే కేంద్రం నిధులు యివ్వడం లేదంటూ తాత్సారం చేయడాన్ని విరసించాడు.

కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో అప్పటి ఎమ్మెల్యేలు కాటి ముఖ్యమంత్రులను తమ ప్రాంతానికి అవసరమయిన సహాయం గురించి గట్టిగా అడిగే వారు. కాని ఈనాడు తెలుగుదేశం ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రికి దాసులుగా వ్యవహరిస్తూ అయన గడ్డి తినమంటె తినడానికి సిద్ధంగా వున్నారని వ్యాఖ్యానించాడు. తమ మాట వినని పోలీసు అధికారులు. ఇంజనీర్లబదిలీకోసం ముఖ్యమంత్రిచుట్టూ కాళ్లు అరిగేలా తిరిగెఎమ్మెల్యేలు రాయలసీమ సమస్యలను అయనకు వివరించనందుకు అవేదన వ్యక్తం చేశాడు.

పార్టీ విభేదాలు, వ్యక్తిగత కక్షలు విస్మరించి రాయలసీమ ఉద్యమానికి ఈ ప్రాంతీయులంతా సహకరించాలని సభకు అధ్యక్షత వహించిన మాజీ ఎమ్మెల్యే డాక్టరు వద్దమాను శివరామ కృష్ణ ఉద్బోధించాడు. మాజీ మంత్రి శ్రీ శేషయ్యనా రెడ్డి, బద్వేలు సర్పంచు శ్రీ పరందామయ్య, రైతు సంఘం నాయకుడు శ్రీ నరసింహారెడ్డి, న్యాయవాది శ్రీ పెద్దిరెడ్డి రామిరెడ్డి రాయలసీమకు జరుగుతున్న అన్యాయాలను వివరించారు. బదు వేలకు పైగా జనం హాజరయ్యారు.

బళ్లారిజిల్లా గ్రామాలలో రు. 2 కిలో బియ్యం పథకం

బళ్ళారి, నవంబర్ 15

కర్నాటక రాష్ట్రావతరణ సందర్భంగా బళ్ళారిజిల్లా వివిధ గ్రామాలలో రు 2కిలో బియ్యం పథకాన్ని అమలు చేశారు. తోరణగల్లు, తారానగర్ గ్రామాలలో జిల్లాధికారి సందూరు తహసిల్దార్ నేతృత్వంలో సభలు ఏర్పాటు చేశారు. జానారు చెళ్ళగుర్కి గ్రామాలలో శాసనసభ్యులు నేతృత్వంలో పథకాన్ని పొందిన ప్రతి కుటుంబానికి 10 కే॥ చొప్పున బియ్యం అతిచౌకధరలలో చీరలు, పంచలు పంపిణీ చేశారు. పరమదేవనహళ్ళిలో శ్రీ శివరామ రెడ్డి నేతృత్వంలో సైనికశిక్షణ ఏర్పాటు చేశారు మొత్తం 333 కుటుంబాలు అనాడు ప్రయోజనం పొందాయి.

రాష్ట్రావతరణ దినోత్సవ సందర్భంగా వీరశైవ సంఘం వారు ఉచితవైద్య చికిత్స శిబిరాన్ని నిర్వహించి 200 రోగులకు ఉచిత మందులను డా॥ మల్లికార్జున చలువాదివీధిలో పంపిణీ చేశారు, మరికొన్ని సాంఘిక కార్యక్రమాలను చేయనున్నారని వారు తెలిపారు.

పాము కాటుకి బాలిక బలి

ఈనెల మూడవ తేదీన బళ్ళారి సొసైటి మిల్లువద్దనున్న గుడిసెలో ప్రాంతంలో హనుమంతప్ప కూతురు 18 ఏళ్ళ వయసు కలిగిన ఎర్రమ్మ అనే అమ్మాయి తన ఇంటి వెనుకనున్న కట్టెలు పొయ్యికి తీసుకోను వెళ్ళగా అకస్మాత్తుగా పాముకాటుకు గురయింది. చికిత్సకోసం దాక్టరు దగ్గరకు వెళ్ళకుండగా ధారిలోనే ఆ అమ్మాయి మరణించింది. పెద్దమనిషియైన రెండు నెలలకే ఓ అందమైన అమ్మాయి అకస్మిక మరణానికి పురజనులు ఎంతో వేదన పడారు. తరువాత మూడవరోజున అదే సమయానికి పాము మళ్ళీ కనిపించగా తరోపరందాలుగా జనం భయంతో వీక్షిలదారు. పాములు పట్టేవాళ్ళను పిలిపించి ఆ పామును తొలగించుకో వలసిందిగా. హెచ్చరించారు. ఇటీవల పాము మరణవార్తలు బళ్ళారిలో వినరావడంతో పురజనులు అందోళన వ్యక్తంచేశారు.

దేవదాసి పెళ్ళికి ధన సహాయం

సమాజ కల్యాణశాఖ తాలూకాఅభివృద్ధి యువశక్తి సంఘ సంయుక్తాశ్రయంలో దేవదాసి వధూవరులకు శ్రీ బసవరాజ్ శెట్టిగార్ తిలా రు 1000లు చొప్పున ధన సహాయాన్ని అందించారు. సంఘంలో నాగరికులు వారి తల్లిదండ్రులే ఈ దేవదాసీల పెడుగుదలకు కారణమని తెలిపారు. శిశు అభివృద్ధి అధికారిణి శ్రీమతి సావిత్రిబాయి మాట్లాడుతూ సమాజంలోని మూడనమ్మకాలతో మానవుడు తప్పుదారి తొక్కుతున్నాడని యువకులు వీటికి దిగజారకూడదని సూచించారు. ఏ.సి.ఎం.సి. డైరెక్టర్ హెచ్.నాగనగౌడ్ నూతన వధూవరులకు శుభాశీర్వాదాలు పలికారు.

అణ్వస్త్రయుద్ధరహితపరిష్కారం మావాంఛ

ఇస్లామాబాద్, నవంబరు 15:

పాకిస్తాన్ తన అణుశక్తి కేంద్రాలను స్వయంగా రక్షించు కోగలదని, ఇందుకు మిత్రదేశం సహాయం కోరదం లేదని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ జియావుల్‌హక్ చెప్పాడు.

అణ్వస్త్రవ్యాప్తినిరోధానికి కృషిచేయాలి గాని, పాకిస్తాన్‌పై ఏదేశమూ అనవసరమయిన ఒత్తిడి తీసుకు రాకూడదని ఆయన లాహోర్‌లోఒకపత్రికా గోష్ఠిలో అన్నాడు.

అఫ్ఘనిస్తాన్ రెచ్చగొట్టే పనులు చేస్తున్నా, ప్రతీకార చర్యలకు పాకిస్తాన్ పాల్పడటం లేదని, దాగా అరోపించే తాము ఈ విధంగా అనుసరిస్తున్నామని జనరల్ జియా చెప్పారు.

ప్రతీకారచర్యకు పూనుకొనేశక్తి పాకిస్తాన్‌కు వుందని అయితే ఈ ప్రాంతమంతటికీ ఉద్రిక్తత వ్యాపించకూడదని ఈపని చేయడంలేదని అయన అన్నాడు.

ఇంతేగాక సోవియట్ యూనియన్‌తో మర్షణకు దిగడం ఇష్టంలేదని ఆఫ్గన్ సమస్యకు జనీవాచర్చల్లో సోవియట్ యూనియన్ రాజకీయ పరిష్కారమార్గం ప్రతిపాదించే సూచనలు కన్పిస్తున్నాయని జనరల్‌జియా వివరించాడు.

అనుకున్న తేదీకి దేశంలో సైనిక పాలన తొలగించడానికి అటంకంగా వచ్చే అరువారాల్లో సమస్యలు ఏర్పడి అసాధారణ పరిణామాలు ఎవి సంభవిస్తాయని తాము భావించడంలేదని అయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పాడు.

జనవరి 1 నుంచి దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ నెలకొనగలదని, అది ఇస్లామిక్ సూత్రాలకు అనుగుణంగా వుండగలదని తాము విశ్వసిస్తున్నట్టు శ్రీ జియా చెప్పారు.

సైనిక పాలన తొలగించిన తర్వాత దేశంలో మధ్యంతర ఎన్నికలు జరిగే అవకాశం గురించి ప్రశ్నించగా, ప్రస్తుతి అసెంబ్లీలో అయిదేళ్ళ కాలం పనిచేస్తాయని తాముఅశిస్తున్నట్టు అయన తెల్పారు.

కాలేజీ విద్యార్థుల దర్నా

గుత్తి, నవంబరు 15

అఖిలభారత విద్యార్థి యూనియన్ పీఠపుమేరకు స్థానిక ఎం.ఎస్ జూనియర్ లుకేజీ విద్యార్థులు కిరాసోదీక్ష ధర్నాలు చేసి గంటసేపు రాస్తారోకో పాటించారు గుత్తిలో డిగ్రీకాలేజీ ఏర్పాటు, స్కాలర్ షిప్పుల మంజూరీ, ఫీజు వాపసు వారి డిమాండ్లు. గతంలో కరువు పరిస్థితి ఏర్పడి నప్పుడు ఫీజులు వాపసు చేస్తామని చేసిన వాగ్దానాన్ని ప్రభుత్వం నిలుపుకోలేదని విద్యార్థి నాయకులు అరోపించారు. డిగ్రీకాలేజీ ఏర్పాటుకు చర్యలు తీసుకోకపోతే ఉద్యమం లేవదీయగలమన్నారు.

బాపూనగర్‌లో ఒకని హత్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 15:

నగరంలోని బాపూనగర్ నివాసి శ్రీ అలియా (60)ను గుర్తు తెలియని వ్యక్తులు రాయితో ముఖంపై కొట్టి హత్య చేసినట్లు తెలిపింది.

అల్విన్ కంపెనీలో శ్రీ అలియా ఉద్యోగంచేసి రిటైర్ అయ్యాడు. బాపూనగర్‌లో నివసిస్తున్న శ్రీ అలియాకు భార్య, పిల్లలులేరు. ఇతనుతమ్ముని కుమారుని పెంచుకొంటున్నారు.

సోమవారం రాత్రి 8 గంటలప్రాంతంలో యింటినుండి బయటకు వెళ్ళిన శ్రీ అలియా తిరిగిరాలేదు. అయితే మంగళవారం ఉదయం ఇఎస్ ఐ. ఆసుపత్రి వెనుకగల ఖాళీ ప్రదేశంలో కొందరు మహిళలు శ్రీ అలియా మృతదేహాన్ని కనుగొన్నారు. శ్రీ అలియా ముఖంపై రాళ్ళతో కొట్టి ముఖంపై పెద్దరాయిని ఉంచడాన్ని పోలీసులు కనుగొన్నారు.

సంజీవరెడ్డినగర్ పోలీసులు కేసు నమోదుచేసి. నేరస్తుల కోసం గాలిస్తున్నారు. పోలీసు కుక్కలను కూడా రంగంలోకి దింపారు. ఇన్‌స్పెక్టర్ శ్రీరత్నగిరి ఈ కేసును దర్యాప్తు చేస్తున్నాడు.

విద్యార్థుల విజ్ఞప్తి

పామిడి జూనియర్ కాలేజీ విద్యార్థులు తమ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ మండలాధికారికి వినతిపత్రం యిచ్చారు.

వారి డిమాండ్లు కాలేజీలో బోరింగ్ వేయించి మంచినీటి కొరత తీర్చాలి, సైన్సు టీచరు ఖాళీ భర్తీ చేయాలి, విద్యార్థినులకు మరుగుదొడ్డి సౌకర్యం కల్పించాలి. (కం)

జిల్లా యువకాంగ్రెసు అధ్యక్షుల నియామకం

హైదరాబాద్, నవంబర్ 15

వివిధ జిల్లాలలో పర్యటించి యువజన కాంగ్రెసు కార్యకర్తల అభిప్రాయాలు సేకరించి క్రింది వారిని జిల్లా యువజన కాంగ్రెసు కమిటీలకు అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు రాష్ట్ర యువజన కాంగ్రెసు సంఘ అధ్యక్షుడు శ్రీ వాలిన సూర్యం భాస్కరరావు తెలిపాడు.

శ్రీకాకుళంజిల్లాకు శ్రీడి.ప్రసాదరావు, తూర్పుగోదావరిజిల్లాకు శ్రీ అంగరదిన కాతయ్య, పశ్చిమగోదావరిజిల్లాకు శ్రీ పి. తిరుపతిరెడ్డి, చిత్తూరుజిల్లాకు శ్రీ పి. హరిహరచౌదరి కడప జిల్లాకు శ్రీ తుజంగేశ్వరరావు వరంగల్ జిల్లాకు శ్రీఖ.వరదరాజేశ్వరరావు,నరంగల్లునగరానికి శ్రీటి.రమేష్‌బాబు. హైదరాబాదు నగరానికి శ్రీ ఎం.నాగేశ్వరరావు అధ్యక్షులుగా నియమితులయ్యారు.

దేశ సమగ్రత ఆర్.ఎస్.ఎస్ లక్ష్యం

అమదిగూడు, నవంబరు 15

హిందువులను సంఘటిత పరచి, చైతన్యవంతం చేయటంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జయప్రదమవుతున్నదని కార్యకర్తలు అన్నారు. వారు కదిరినుండి యిక్కడకు వచ్చి సంఘ సిద్ధాంతాలు, ఆశయాలను గ్రామస్థులకు వివరించారు.

సంఘానికి యిప్పుడు దేశవ్యాప్తంగా 20వేల శాఖలున్నాయని, లక్షలాది కార్యకర్తలు వివిధరంగాలలో నిస్వార్థసేవతో జీవం నింపుతున్నారని వారు తెలిపారు. ఆర్.ఎస్.ఎస్. మతపర సంస్థ కాదని, రాజకీయ సంస్థలతో సంబంధం లేదని, దేశసమగ్రతే తమ లక్ష్యమని వారు అన్నారు. ఏపార్టి వారినైనా, జాతీయ ప్రగతికి విరాలను బలపరుస్తామని వారు చెప్పారు,

వాల్మీకి జయంతి

అనంతపురం, నవంబరు 15

మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాన్ని అనంతపురం జిల్లా వాల్మీకులంతా ఘనంగా జరుపుకొన్నారు. జిల్లా నలుమూలల నుండి అనేక మంది వచ్చి ఊరేగింపులో పాల్గొన్నారు. వాలుగు అడుగుల మహర్షి వాల్మీకి విగ్రహంతో ప్రజలంతా వేడుకగా ఊరేగింపులో పాల్గొన్నారు.

వాల్మీకి సంక్షేమ సమితి ఏర్పాటు చేసిన బహిరంగసభకు డా॥ ఎం. శ్రీరాములు (వైద్యశాఖ) అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఓబ్బేనేన మానవీయ శ్రీ ఎస్. గాదిలింగప్ప (ఎం. ఎ. ఎ) మాట్లాడారు. పట్టణ వాల్మీకి సంక్షేమ సమితి కార్యదర్శి ఓబుళేసు ఈ సభ ముఖ్యంగా వాల్మీకులందరిని షెడ్యూలు తెగలుగా చేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. శ్రీ ఓబయ్య వందన సమర్పణ చేశాడు.

మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. భట్టాచార్య మాగనూరు లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం. ఎమ్మెల్యే శ్రీ నర్సిరెడ్డినికూడా చూడవచ్చు.

ఫోన్: 45229

శ్రీ వెంకట రెడ్డి

స్వభావమైన నేతి మిఠాయిలు

కోఠి మరియు సిటీ బస్ స్టేషన్, హైదరాబాదు.

B.A.P.

UPSC Advt. No. 46

Applications on prescribed form are invited by the 16th December, 1985 (30th December 1985 for applicants from abroad and for those in the Andaman & Nicobar Islands, Lakshadweep, States/Union Territories in the North-Eastern region, Ladakh division of J & K State, Sikkim, Pangi sub-division of Chamba, Lahaul & Spiti Distts. of Himachal Pradesh). Pay scale (Approx Total Emoluments excluding HRA & CCA) & Upper age limits immediately follow the name of the post.

FOOD & CIVIL SUPPLIES MINISTRY

1. One Dir, D'te of Vanaspati, Veg Oils & Fats. Rs. 1500–1800 (T.E. Rs. 3080). 45 yrs. EQ : (i) Master's deg in Chemistry or Post-grad deg in Oil Technology or eqv. (ii) 10 yrs exp in a respons capacity in a lab, Govt, Semi-Govt or Commercial Orgn dealing with fats & oils. (iii) Knowledge of vegetable oils & vanaspati industries & trade.

FINANCE MINISTRY

2. One Economic Adviser. Rs. 2500–3000 (T.E. Rs. 4210). Preferably below 50 yrs. EQ : An Economist of standing, preferably possessing a Doctorate deg in Economics, with evidence of independent res & admin exp.

3. Four Sr Investigators (Management & Information & Res Div), Bureau of Public Enterprises. (1 post each resvd for SC & ST). Rs. 550–900 (T.E. Rs. 1426). 30 yrs. EQ : (i) Master's deg in Commerce/Economics/Maths/Statistics or eqv. OR Master's deg in Business Admn from a recog Univ/Instn or eqv. (ii) 1 yr exp in collection, compilation & analysis of data.

INFORMATION & BROADCASTING MINISTRY

4. Four Business Managers (Publication Div). (1 post each resvd for SC & ST). Rs. 1100–1600 (T.E. Rs. 2640). 45 yrs. EQ: (i) Deg of a recog Univ preferably in Commerce or eqv. (ii) About 5 yrs exp in managerial capacity preferably in a Publishing house of standing or a corresponding Orgn under Govt. (iii) Shd be thoroughly conversant with organising sales & distribution of publications cost accounting method, advertising & Publicity.

SHIPPING & TRANSPORT MINISTRY

5. One Asstt Dir General of Shipping, Dte General of Shipping, Bombay. Rs. 1100–1600 (T.E. Rs. 2640). Between 35 & 45 yrs. EQ : (i) Deg or eqv. (ii) About 7 yrs exp in a reasonable supervisory capacity in a Govt Office or a shipping company or a Mercantile firm. (iii) Exp relating to shipping, commercial shipping, practices or Laws applicable to shipping.

6. Three Executive Offcrs/Freight Investigating Offcrs, D'te General of Shipping, Bombay. (1 post resvd for ST). Rs. 840–1200 (T.E. Rs. 2152). 35 yrs. EQ : (i) Deg or eqv. (ii) About 5 yrs exp in a respons supervisory capacity in a Govt Office or a Shipping Company or a Mercantile firm.

CONTROLLER GENERAL OF PATENTS, DESIGNS & TRADE MARKS, NAGPUR

7. One Reprography Offcr, Patent Information System. Rs. 700–1300 (T.E. Rs. 1830). 35 yrs. EQ : (i) Dip in printing technology from a recog Instn or eqv. (ii) 5 yrs exp incl 3 yrs in a supervisory capacity in a well established Printing house or press.

- For application forms write to Secretary, UPSC, New Delhi-110011 with unstamped self-addressed envelope (27×12 cms) indicating name of posts, Advt. No. & Item No. or obtain it from UPSC Counter on working days/University Employment Bureaux/State Public Service Commissions/Union Territory Admn at Port Blair, Aizawl, Pondicherry, Panaji, Itanagar & Asstt Employment Officer, Kavaratti/All India Radio Stations, Simla, Leh, Port Blair, Kohima, Imphal, Agartala, Aizawl, Pasighat, Tezu, Tawang, Silchar, Jeypore, Panaji, Gauhati & Calicut. Candidates from abroad may apply on plain paper if forms are not available with the Embassy/Mission for the posts other than Examination.
- Qualifications relaxable at Commission's discretion.
- The prescribed EQs are minimum and mere possession of the same does not entitle candidates to be called for interview. Where the number of applications received in response to an Advt. is large and it will not be convenient or possible for the Commission to interview all those candidates, the Commission may restrict the number of candidates for interview to a reasonable limit on the basis of qualifications & exp. higher than the minimum prescribed in the Advt. or by holding a Screening Test.
- Candidates belonging to SC/ST, Ex-servicemen and Commissioned Officers, including ECOs/SSCOs etc. may also ask for proforma of certificate of Caste/Service rendered in Defence Forces, as the case may be.
- Age limits as on 16.12.1985. Relaxable for displaced persons, SC, ST, Ex-servicemen & Commissioned Officers including ECOs/SSCOs. For Government servants relaxable upto 5 yrs unless stated otherwise.
- Fee in crossed Indian Postal Order for Rs. 8 (No fee for SC & ST) to accompany the application. Candidates from abroad shd enclose the fee receipt issued by the Indian Embassy/Mission.

For details see Employment News/Rozgar Samachar issue dated 16.11.1985 published by the Publications Division, Ministry of I and B, Government of India, East Block IV, Level 7, R K Puram, New Delhi-110066.

davp 560 (37) 85

డ్రా లేదు! పోటీ లేదు!

GREAT FANS Khaitan GREAT GIFTS

ప్రతి* ఖేతాన్ ఫాన్‌తో ఓ బహుమతి



త్వరపడండి! పరిమిత అవకాశమే!

*అవకాశం సీలింగ్, పోర్టబుల్ మరియు ప్రైజ్ ఎయిర్ పాసులకు మాత్రమే

ఖేతాన్

ఫాన్‌లలో ప్రథమ నామధేయం

SOS-5115R

హైదరాబాదు: ప్రేమ్ లైట్ హౌస్, చిక్కడపల్లి. ఆంధ్రా బ్యాంక్ ఎదురుగా ఫోన్: 673: రామ్ ఎలక్ట్రికల్స్/రామ్ ఎంటర్‌ప్రైజెస్, జె. ఎల్. ఎన్. రోడ్, ఫోన్: 46282, 41035: శ్రీ వెంకటేశ్వర ఎలక్ట్రికల్స్, సుల్తాన్ బజార్, ఫోన్. 45127: లక్ష్మి ఎలక్ట్రికల్స్, న్యూ సైన్స్ కాలేజి ఎదురుగా, ఫోన్. ఏ.పి. 32046.

భూమికి సారం పైరుకు బలం రైతుకు వరం

గోదావరి డి.ఎ.పి.

ఆంధ్రప్రభుత్వం, ప్రభుత్వరంగ సంస్థ ఇఫ్కో కలిపి స్థాపించిన సంయుక్త సంస్థ గోదావరి ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్. ఈ సంస్థ కాకినాడలో ఏటా 3 లక్షల టన్నుల అత్యుత్తమ నాణ్యతగల కాంప్లెక్స్ ఎరువు డై-అమ్మోనియం ఫాస్ఫేటు (డి.ఎ.పి.)ను తయారుచేసే కర్మాగారాన్ని రూ. 108 కోట్లతో నిర్మిస్తోంది. పుడమి తల్లికి పుష్టికాహారాన్ని భూమికి సారాన్ని పైరుకు బలాన్ని ఇస్తుంది గోదావరి డి.ఎ.పి. ఇది అన్ని పైరులకు అనుకూలమైనది. పైరుకు బలాన్నిచ్చి దిగుబడిని పెంచే ఎరువు గోదావరి డి.ఎ.పి. తక్కువ ఖర్చుతో ఎక్కువ రాబడినిచ్చే నాణ్యమైన ఎరువు – ఒక్క మాటలో – రైతుకు వరం – గోదావరి డి.ఎ.పి. అందుకే ఇప్పుడు, ఎల్లప్పుడు తప్పక వాడండి గోదావరి డి.ఎ.పి.

GFC గోదావరి ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్

PAPL/GFCL/0185

ఆంధ్రపత్రిక

శిపలెంక శంభుప్రసాద్
సంపాదకుడు: 1938-1972.

గంటల పంచాంగం

(శ్రీ) క్రోధన నామ సం. కార్తికమాస. శు. చవితి: శనివారం

1985 వ సం. నవంబరు 16: శనివారం. శు. చవితి: ఉ. 6-34. పంచమి: రా. 4-28 పూ.షా. రా. 9-15. వర్జ్యం: ప. 7-50 మొదలు 9-19 వరకు. తె. వర్జ్యం: 4 56 మొదలు.

1985 వ సం. నవంబరు 17: ఆదివారం. శు. షష్ఠి: రా. 3-06 ఉషా: రా. 8-20. శేషవర్జ్యం: 6-29 వరకు. వర్జ్యం: రా:2-18 మొదలు 1-53 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

శ్రీ క్రోధననామసం. కార్తిక శు.: చవితి శనివారం

జపాన్ - భారతదేశం సంబంధాలు

—*—

త్వరలోనే ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్ గాంధీ జపాన్ వెళ్లబోతున్నారు. అందుచేత ఆయన కంటే ముందుగా కొందరుభారతీయవార్తాపత్రికల విలేఖరులు జపాన్‌వెళ్లి ఆ దేశం ప్రధానమంత్రి శ్రీ యసుహిరో నకసోనేని ఇంటర్వ్యూ చేశారు. ఆయన సహజంగా జపాన్-భారతదేశాల మధ్య సంబంధాలు పెంపొందగలవన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు. శ్రీ రాజీవ్ గాంధీని కలుసుకోవటానికి ఎదురుచూస్తున్నామని అన్నారు. జపాన్ బ్రిటన్‌లాగా ఒక ద్వీపం. జపాన్ ఒక పశ్చిమ యూరోపు దేశం కాదుకాని పరిశ్రమల విషయంలోనే కాకుండా యుద్ధం. సామ్రాజ్యాల విషయంలో కూడా బ్రిటన్‌ని అనుకరించటానికి ప్రయత్నించింది. ప్రస్తుతం జపాన్ ఆయుధాల విషయంలో పాశ్చాత్యదేశాలతో పోటీపడడం లేదు. పరిశ్రమల విషయంలో మాత్రం ఈ చిన్న దేశం భూగోళంలో ఏ దేశానికి తీసిపోదని అనిపించుకోగలుగుతోంది. ఆసియా ఖండంలోని వారికి ఇది సంతోషం కలిగించకుండా ఉండదు. ఈ శతాబ్దం యొక్క మొదటి దశాబ్దంలో రష్యాని జపాన్ ఒక యుద్ధంలో ఓడించినందుకు సంతోషించిన వారిలో పండిత జవహర్‌లాల్ నెహ్రూ ఒకరు. ఆయన వంటివారు ఇంకా ఎందరో ఉన్నారనటంలో సందేహం లేదు. ఇప్పుడు జపాన్ పారిశ్రామిక ఉత్పత్తిలో ప్రపంచంలోనే అగ్రస్థానం చేరుకోగలదని అనిపించేట్లు అభివృద్ధి చెందుతోంది. ఇంగ్లాండు, ఫ్రాన్సు, జర్మనీలని ఒక ఆసియాదేశం ఈ రంగంలో అతిక్రమించటం ఆసియా వారికి ఎందరికైనా హర్షదాయకంగా ఉండటం సహజం అయితే ఈ పెంపుదలే కొన్ని సమస్యలని సృష్టిస్తోంది.

జపాన్ ఉత్పత్తుల దిగుమతులు అమెరికాలో అసంతృప్తిని కలిగిస్తున్నాయి. జపాన్ ఎగుమతులు బాగా ఎక్కువయిపోయి ఆ దేశం విదేశవ్యాపారం మిగులు అధికం కావటం పాశ్చాత్యదేశాల వారిని కలవరపెడుతోంది. ఒకప్పుడు జపాన్ తయారీ అంటే తక్కువచూపుఉండేది. ఇప్పుడు అవి నాణ్యతకి మారుపేరుగా ఉంటున్నాయి. జపాన్‌లో సాంకేతిక విజ్ఞానం యొక్క వినియోగం సయితం బాగా, అభివృద్ధి చెందుతోంది. అమెరికా, యూరోపు దేశాల సంగతి ఎలాగ ఉన్నప్పటికీ భారతదేశంతో జపాన్ సంబంధాలు చిక్కులకి దారితియ్యలేవని భావించవచ్చు. భారతదేశం బాగా వెనుకబడి ఉన్న దేశాలలో ఒకటి. జపాన్ అభివృద్ధి సాధనలో ముందు లఘుపరిశ్రమలనీ, తరువాత భారీపరిశ్రమలనీ పెంపొందించుకుంటే భారతదేశం దీనికి వ్యతిరేకమయిన ధోరణిని అవలంభించింది. జపాన్ సాధించిన అభివృద్ధిని భారతదేశం సాధించలేదని ప్రత్యేకంగా వివరించి చెప్పనక్కరలేదు. జపాన్‌లో "నిర్వహణ పద్ధతు"లని అనుశీలించాలని పాశ్చాత్యనిపుణులు అంటూ ఉంటారు. భారతదేశంలోని నిర్వహణ పద్ధతులకి అంత ప్రాధాన్యం లభించటం లేదు. ఇక్కడ అసమర్థతకే గుర్తింపు లభిస్తోందని చమత్కరించేవారు లేకపోలేదు. ఏది ఏమైనప్పటికీ భారతదేశం పాశ్చాత్యదేశాల వద్ద ఎన్నోరకాల సహాయం పొందినట్లే జపాన్ వద్ద కూడా పొందటానికి ప్రయత్నించటం సమంజసంగానే ఉంటుంది. రాజకీయాల విషయంలో జపాన్ - భారతదేశాల మధ్య ప్రత్యేకమైన సంబంధాలు పెంపొందగలవని ఆశించటం వాస్తవ దృష్టిని సూచించదనే అనాలి. జపాన్ అన్నివిధాలుగానూ పాశ్చాత్య దేశాలకి దగ్గరగా ఉంటోంది. కారణాలు ఏవైనప్పటికీ భారతదేశం విధానం దీనికి కొంచెం భిన్నంగానే ఉంటుందని అంగీకరించాలి. అంతమాత్రాన ఈ రెండు దేశాలలో సాంకేతిక విజ్ఞానం వినియోగం విషయంలో పరస్పర సహకారానికి ప్రయత్నించరాదని ఎక్కడా లేదు. భారతదేశంలో జపాన్ సాంకేతిక విజ్ఞానం యొక్క వినియోగాన్ని సద్వినియోగం చేసుకునేందుకు తగిన పరిస్థితులు లేవేమోనన్న సంశయం శ్రీ నకసోనే మాటలలో ధ్వనించింది. భారతదేశం తనకి అవసరమైన సాంకేతిక విజ్ఞానాన్ని తన శక్తిని అనుసరించి వినియోగించుకోవటానికి కృషి చెయ్యటంలో తప్పులేదు.

జాషువ కవిత రూపుకట్టిన వేదన

ఒక వైపు పునరుద్ధరణ వాదం, వేరొక వైపు హేతువాదం, మరొకవైపు కాల్పనికవాదం, ఇంకొకవైపు అభ్యుదయవాదం. తెలుగు కవిత్వంలో గింజులాడుతుంటున్న సంధికాలంలో జాషువా కూడా తన కవితా కాహళను మోగించాడు. తన కాలంనాటి కవులందరిలోనూ జాషువాది కవితా రచనలో ఒక ప్రత్యేక మార్గం. అయన పద్యం చదువుతుంటే కేవలం పద్యం చదువుతున్నట్టు గాక యుగ యుగాల బహిష్కృత మానవజాతి వేదన లక్షకంఠాలతో ఘోషిస్తున్నట్లుగా ఉంటుంది; మన సవజన్మ దెవడో మేరమీరిన దుఃఖంతో రోదిస్తున్నట్టుగా ఉంటుంది. అంధకారంలో ధారితెరియని పొంధుదెవ్వడో భీతిల్లి వేసిన వెర్రికేకలా ఉంటుంది. శతాబ్దాల దోపిడిలో శక్తి సంతా పోగొట్టుకొని పుడమితల్లి ఒడిలోకి ఒరిగిపోతున్న అన్నార్తుల, అశాంతుల ఆర్తనాదంలా ఉంటుంది. ఈ లక్షణాలు జాషువ కవిత్వంలోని ప్రత్యేకత. కవిత్వానికి జనకస్థానం హృదయం. హృదయానుభూతి కవిత్వంగా రూపం దరించినపుడు నిజమైన కవిత్వంగా పాఠకుడు అనుభూతి చెందుతాడు. ఛందోచట్రంలో దిగించినంత మాత్రంలో పద్యం కవిత్వం అవవలసిన అవసరం ఎంతమాత్రం లేదు. జాషువ పద్యరచన కవిత్వం అవటానికి అనంతమైన అయన వేదనే కారణం. వేదన రూపుకట్టిన కవిత్వం జాషువాది కవిత్వానికి వర్ణాలు లేవు అంటాడు దాలామంది. అవి మాటల వరకే పరిమితం. చేతల్లోకి వచ్చేసరికి కవుల్నీ కళాకారుల్నీ కూడా కులాలవారీగా గౌరవించుకొనటం నిత్యం చూస్తూనే ఉన్నాం. ఇందులో ఈ కులం. ఆ కులం అనే ప్రసక్తే లేదు. గొప్పవాణికూడా ఈ దృష్టితోనే చాలామంది చూశాడు. గౌరవించినా, అవమానించినా కవిత్వం కాక కులం ప్రధానమవటం ఈ దేశానికి పట్టిన దుస్థితి. ఈ కుల వ్యవస్థ జాషువాని పూర్తిగా కదిలించింది. దాని కాలూకూ వేదనే అతని కవిత్వంలో చాలా భాగం. ఆక్రమించింది. ఇంత వేదనలోంచి కూడా సుంకాజీ మహల్ నిరదొసి లాంటి గొప్ప విషాదాంత కావ్యాలుజాషువరాయగలిగాడంటే ఆయన ప్రతిభ అనంతమైనది కనుకనే.

ఉత్తమ కవిత్వంలో కవి యొక్క జీవలక్షణం లేక ఆత్మీయత ప్రతి అక్షరంలోనూ ధ్వనిస్తుంది. ఎవరిలో ఈ ఆత్మీయత తీవ్రస్థాయిలో ధ్వనిస్తుందో వాడంతా గొప్పకవి అవుతాడు. తన హృదయ ధ్వనిని కవితా ధ్వనిలో మేళవించి అవురూపమూ, అనితర సాధ్యము అయిన పద్య నిర్మాణ శిల్పాన్ని సాధించిన జాషువ సమకాలీన గొప్పకవులలో గొప్పకవిగా నిలిచిపోయాడు. అతని పద్యాల్లో అక్కడక్కడా యతి భంగాలుండవచ్చు. దుష్టసమాసాలుండవచ్చు. వ్యాకరణ వ్యతిరిక్తమైన సంధులుండవచ్చు. కాని అతని పద్య రచన మహోన్నత కవితా శిఖరాలనందుకుంది ఏ దోషంలేని పద్యాలు కవిత్వం కాకుండా పోయినవి ఎన్నిలేవు కనుక.

మానవుని సోషల్‌స్టేటస్ అతని చైతన్యస్థాయిని నిర్ణయిస్తుందని అడుగునిక ఆర్థిక సిద్ధాంతం చెబుతున్నది. ఆర్థిక సిద్ధాంతం మాట ఎట్లాఉన్నా అతని పరిస్థితులు, పరిసరాలు, సంఘంలో అతనికున్నస్థానం మనిషి మనస్సుమీద తిరుగులేని ప్రభావాన్ని కలిగిఉంటై జాషువ జీవితానికి, ఆయన కవిత్వానికి విడదీయరాని అనుబంధముంది. అతను జన్మించిన కులం. అతను నివసించిన ప్రదేశాలు, వివిధరకాల, మనుషులతో అతని అనుభూతులు మనస్సులో చెరగని ముద్రనువేసి కవిత్వంలో అకారం పొందినై. చెలువల ఉన్నవాడు ప్రకటించేసాను భూమిని, లోపల ఉన్నవాడు అనుభవించే దుఃఖానికి దోమకు ఏనుగుకు ఉన్నంత తేడా ఉంది. దరిద్రం, అస్పృశ్యత, సంఘంలో ఉన్న అసమానతలను చిన్ననాటినుండి చవిచూచిన జాషువ-

హేళన చేయుచుందినని యెంచకు
మీ విషయంబులన్నియున్
కూలమురై మనోజ్ఞమున జొచ్చి
ప్రగాఢముగ కలంచిప్రో
ద్వేల విషాద కావ్యరస బీజములై
యభివృద్ధిబొందినా

పాలి పీర ప్రదాత్రులయిభాసిల్లుచున్నది పద్య పద్యగన్

అని తన కావ్యరచనకు గల అంతరిక ప్రేరణలను గురించి చెప్పాడు. సిద్ధాంతరీత్యా జాషువ అభ్యుదయ కవి కాడు. అభ్యుదయ కవిత్వంగాని, అభ్యుదయ రచన అంటేగాని ఆధునిక సాహిత్య చరిత్రలో ఒక రూఢి అర్థం ఉంది. శ్రమజీవులపట్ల జాషువాకున్నది మానవతావాద పరమైన కారుణ్యదృష్టి "న వ్యాంధ్ర సాహిత్యలోకంలో మార్క్సు, ఎంగెల్సులగతి కార్మికభౌతికవాద సిద్ధాంతాన్ని పునాదిగా చేసుకొని, వస్తుభావ రచనల్లో విప్లవాత్మకమైన మార్పుల్ని తెచ్చిపెట్టినవారినే అభ్యుదయ కవులనీ, వాడు వెలయించిన కవిత్వాన్నే అభ్యుదయ కవిత్వమనీ లెక్కించటం పరిపాటి అయిపోయింది" అన్నాడు. భాస్కరచౌదరిగారు జాషువాపై తను రాసిన సిద్ధాంత గ్రంథంలో పరిపాటి కాదు అది నిజం. ఒక సాంఘిక సమస్యను కారుణ్య దృష్టితోను, సంస్కరణ దృష్టితోనూ చూసినంత మాత్రాన ఆ సమస్య పరిష్కారంకాదు. క్రియకు ప్రతిక్రియే పరిష్కారం సంస్కరణలలో సమాజం మారేటట్లయితే ఈసంఘం ఏనాదో మారి ఉండవలసింది. మానవుడు సహజంగా తనకున్న హక్కుల్ని సమాజ సంప్రదాయ చట్రంలో పోగొట్టుకొన్నాడు. పోగొట్టుకొన్న హక్కుల్ని పోరాటంలో సాధించుకోవలసిందే గాని ఇందులు తనపట్ల చూపించే దయవల్ల సాధించుకోలేడు. వాని వెక్కిల కట్టంబు లేవినాడు నస్యరమపండి పులకింప సంశయించు వారు చెమ్మటలోద్దె ప్రపంచమునకు భోజనము బెట్టువానికి భుక్తిలేదు ఆ యభాగ్యుని రక్తంబు నా హరించి యినుప గజెల తల్లి జీవనము సేయు గవరి బుడకొట్టు నాతని గాలిసోక నాల్గు పడగల హైందవ నాగరాజు.

ఈ పద్యాలు జాషువా వేదనకు తార్కాణాలే. ఈ వేదనలో, ఈ వాస్తవంలో ఎలాంటి కృతకత్వం గాని ప్రలోభంగాని లేదు. అయితే దీనికి సిద్ధాంతరీత్యా ఏ పరిష్కారం చూపెదతాం? గాంధేయ మార్గమే పరిష్కారం అయితే ఈనాటికీ, ఇప్పటికీ ఇంకా ఆ సమస్య సమస్యగానే మిగిలిపోయింది. శ్రమ జీవులు ఇట్లాగే ఉంటే ఆ సమస్య ఎప్పటికీ ఇట్లాగే ఉంటుందనేది మమ్మాటికి నిజం. అభ్యుదయ కవులకూ జాషువాకూ ఉన్న తేడా ఈ దృక్పథ భేదమే. అంతేకాదు కవితా ప్రక్రియపరంగా కూడా జాషువ అభ్యుదయ కవులను అంగీకరించలేదు. సంప్రదాయక ఛందస్సులలో రాసిన భావ కవులనే అంగీకరించని జాషువ ధందో బందోబస్తుల్ని ఛట్‌ఛట్‌మని త్రెంచిన అభ్యుదయ కవులను అంగీకరిస్తాడా?

కవి సమయంబు దప్పి నుడికారపు
పొంపును బాడునేని నీ
వెవతుక కోసమో! కుమిలియేడ్చుచు
చక్కని శెల్లుకైత కా
యువులు గుదించి. యేమిటిక మీమ
యముంటొనరింతు వీవు! నీ
కవనము పాడుగాను, వెడగా!
యికనేనియు రమ్ము దారికన్

అని అనటంలో భావకవిత్వోద్యమాన్ని జాషువా ఎంత యీసడించుకున్నాడో అర్థం అవుతుంది. భావకవులు సాధించినది ఉన్నా లేకపోయినా కవిత్వంలో వాడ ప్రదర్శించిన స్వేచ్ఛ అనంతర కవితోద్యమాలకు ఊపిరి పోసిందనేది సాహిత్య చరిత్ర చిన్నరించదాని సత్యం" ఒక ఉద్యమాన్ని అలంబనంగా చేసుకొని, తల్లక్షణాలను కవితద్వారా అభివ్యక్తం చేసిన కవి ఆ ఉద్యమపు పేడి చట్రాల్ని పోవటంతో తెరపడుగై పోవడం సాహిత్య లోకంలో సాధారణ విషయమే" అని భాస్కర చౌదరిగారు అనడం త్వరపాటు నిర్ణయమేకాని వాస్తవం కాదు.

ఈ ఉద్యమాల మాట ఎలా ఉన్నా జాషువా తన పరిధిలో తన మానవతావాదాన్ని కరుణరస స్ఫోరకంగా వెలువరించాడు. సాటి మనుషుల్లో సాటి కవుల్లో అతను పొందిన సన్మానాలు తన్నై. అవమానాలూ ఉన్నాయి. కులాన్ని బట్టి కవిత్వ ప్రత్యేకత తగ్గుతుమో, పెరగటమో జరగదు. కులం తెలియకుండా కవిత్వాన్ని మెచ్చుకొని, కులం తెలిసింతరువాత కవిత్వాన్ని ఈసడించుకొనే, కుహన సంస్కారులు వలసినంతమంది ఉంటారు. తన వున్నత కులాన్ని వాడేకులమైన సరే హీనంగా మాట్లాడేవాణ్ణి చూస్తే అతనలవాడికి హత్య చెయ్యబుద్ధివేస్తుంది. ఇట్లాంటి పన్నిపేళాలను జాషువ ఎదుర్కొన్నప్పుడు అతనిం కసి బదులుగా దుఃఖం వచ్చేది. తనకితను ఆ దుఃఖాన్ని అణుచుకునే వాడేమో!

నా కవితా పదూటి పదసంఖ
నెగాదిగ జాలి రూపురే
ఖా మనీయ వైఖరులు గాంచి
భళిభళి యన్నవాడె మీ
దేశులమన్న ప్రశ్న వెలియించి
చివాలున లేచిపోవుచో
బాకున గ్రుమ్మినట్లగును
పార్థివ చంద్ర వచింపనిగ్గగున్

అనితన బాధను కవితామయం చేశాడు. ఒక్క శ్మశాన వాటికలోనే సమానత్వమున్నదని విశ్వసించాడు కాని అక్కడ కూడా హెచ్చుతగ్గులున్నై అని మళ్ళీ నిర్ణయాని కొచ్చాడు. ఇచట అస్పృశ్యత సంచరించుటకు తావేలేదు అన్నపద్యానికి వాకొనరాని గొప్ప ధనవంతుని అన్న పద్యానికి గల భేదం జాషువా శ్మశాన వాటిక పద్యాల్లో గల వ్యత్యాసానికి ఉదాహరణ మాత్రమే.

జాషువ జీవితంలోనూ, సాహిత్యంలోనూ రెండే శక్తులతో పోరాడాడు. ఒకటి వర్ణ వ్యవస్థ. రెండవది దరిద్రం. వర్ణ వ్యవస్థలోని దాష్టికానికి, దరిద్రంలోని అశాంతికి కందిపోయిన జాషువ హృదయం కవిత్వంలో ఉపశమనాన్ని పొందటానికి ప్రయత్నించింది. కాని అక్కడ కూడా ఇవే ఎదురుదెబ్బలు తగలటంతో లోకం శ్లోకత్వాన్ని పొందినట్లుగా కవిత్వం కడుగులోకి పారిపోయింది. ఎదురు తిరగలేదు, పోరాడలేదు. కనీసం పోరాడమని చెప్పలేదు. "దక్కని కవితకు కులమే యిక్కువ తక్కువలు నిర్ణయించినచో, నింకెక్కడి దర్శము తల్లీ" అని విలపించటమే మిగిలింది. సమకాలీనులు ఆదరించకపోయినా, విమర్శకులు లక్ష్యపెట్టకపోయినా భవభూతి చెప్పినట్లుగా అనంతమైన కాలంలో, విశాలమైన భూమిపై శక్తివంతమైన అక్షరానికి వయం ఉండదు.

ఈదిది వాజ్మయాంబునిధి
నేబదియేడులు పర్వ పండితా
మోదముగా రచించితివి
ముప్పది కావ్యము నాట్టె నీవు
ర్వేదము గల్గుదిక్ కృతి లభించెదు
దేశములోన నీకు నా
కేది శరణ్యమంచు తలపెనుగల్
చింతలె కావ్యకామియన్

ఇది జాషువా చింతే. జీవించిన కాలములో తన కవిత్వానికి రావలసిన కీర్తి గాని, జరగవలసిన వ్యాప్తిగాని తీలేదని, జరగలేదని జాషువా బాధ చెంది ఉండవచ్చు. తాము జీవించి ఉండగానే తమ కళ్ళెదుటే తమ కవిత్వం చచ్చి పోవటం చూసిన కవులు ఉన్నారు. అట్లాగే జాషువ మరణించిన తరువాత బతుకుతున్న కవులలో ఒకరు. దప్పులు, ముతాలు లేనంత మాత్రంలో గొప్ప కవిత్వం రావదు. జాషువా కవిత్వంలో చిరంజీవే.

—టి.ఎల్. కాంతారావు

వారానికోరోజు

ప్రమాదముల దీపావళి

అయ్యా, దీపావళికి ముందుగుండు సామానులు తయారుచేసేవాళ్లు, కాల్చేవాడు కూడా ప్రతి సంవత్సరం కొన్ని వందల మంది హతులవుతున్నారు. యింతమంది ఎందుకు అకాల మరణముల పాలవుతున్నారో ఆలోచించినవాడు లేడు. ఎవరి పిచ్చి వారికి ఆనందమనట్లు, ప్రమాదకరములగు పిరంగులు, అటం బాంబులు లాంటివి దీపావళికే కాకుండా, వివాహ సమయములలో వినోదముగా కూడా వాడి, పిచ్చిపిచ్చిగా డబ్బును దుబారా చేస్తూ, ఆనందిస్తున్నాడు. దీపావళికి మందు సామానుకు లైసెన్సు యిస్తున్నారే కాని, వీడు యేమేమందుసామాను అమ్ముతున్నాడు. అవి ప్రమాదమైనవా, కావా, అని ఆలోచించేవారే లేరు. యీ పిరంగి మోతలతో గుండె బలహీనులు, రోగులు, మొదలగు వారికి ప్రమాదకరముగా పరిణమించుచున్నది.

అదీకాక దీపావళి దుకాణములు, పూరి మధ్యలో అయితే, ప్రమాదములు జరిగితే, యింతవరకే కాక, యిరుగు పొరుగు దుకాణములకు వ్యాపించి, జనం ప్రమాదములకు గురై మరణించుట. యింతకు ముందు గుంటూరు మొదలైన పట్టణములలో జరుగుట, అందరకు తెల్సినదే. గనుక ఊరిబయట మందుగుండు సామానుల దుకాణములుఉంచుట ఎంతైనా అవసరం.

ప్రభుత్వమువారు, పెద్దలు యీ విషయం పరిశీలించి, లైసెన్సులు యిచ్చే ముందు, ప్రమాదకరమైన మందు సామాన్లు కాకుండా వున్నవాటికి యివ్వగలందులకున్ను, కాల్చేవాడు కూడా తీగలు, మశాలులు, చిచ్చుబుడ్లు వినోదముగా వుండే మశాలులు, పాము మందు మొదలైనవి వాడుట ఎంతో మంచిది.

నాళం కుప్పారావు, (విశ్వ హిందూ పరిషత్, దేవాలయశాఖ), రేపల్లె.

ఆశ్చర్యం

అయ్యా, 2-11-85 ఆంధ్రపత్రిక దినపత్రికలో "పత్రికలపై దాడులు" అనే వార్త చదివాక నాకు చాలా ఆశ్చర్యం వేసింది, ఎన్‌కౌంటర్ పత్రిక ఎడిటర్ సింగిళి దళరదరామ్ దారుణ హత్యకు గురైన మిగతా పత్రికలకు రక్షణకల్పిస్తుంది ప్రభుత్వం అనుకున్నాను. కాని దానికి వ్యతిరేకంగా పత్రికలపై పోలీసులు దాడులు చేస్తున్నారంటే ఇది ఎంతైనా గర్హించ దగ్గ విషయం. రక్షణ కల్పించటం పోయి దానికి వ్యతిరేకంగా చేసిన ప్రభుత్వమును ఎంతైనా సన్మానించవలసిన విషయం.

ఎన్‌కౌంటర్ ఎడిటర్ హత్యను నివారించే దర్యాప్తు జేయించాలి, అలాగే ప్రభుత్వం వారు మిగతా పత్రికా ఎడిటర్లకు కూడా పూర్తి రక్షణ కల్పించాలి.

కాసాని పెద్దపారయ్య, మండపేట 533308.

బూజుపడుతున్న నినాదాలు

అయ్యా, సంవత్సర కాలం క్రితం "ప్రజాస్వామ్య పరిరక్షణ" అనే పిల్లను తగిలించుకు తిరిగిన ముఖ్యమంత్రి తెలుగు రామారావు ఇప్పుడు ప్రజాస్వామ్య స్వేచ్ఛకే "ఎసరు" పెట్టడం చూస్తుంటే బాధగా ఉంది.

ఎందరు వద్దంటున్నా "ప్రెస్‌బిల్లు"ను ప్రవేశపెడతామనడం ఆయనకే చెల్లుతుంది. మొన్నటి వరకూ "ఓటమ్మీ తిక్కరేగిందా....., కసికసిగా ఉందిరా..." లాంటి పాటలతో ఆయన నినిమాలు విరుదలయ్యేది. అదే తెలుగు రామారావుఇప్పుడు "అసభ్య" రాతలంటూ బిల్లును తేవడం హాస్యాస్పదం!

ఇప్పుడున్న అధికారాలతోనే ప్రజలను కాల్చుకు తింటున్నాడు. ఇక పోలీసు బిల్లు వస్తే వారి ఆగడాలకు అంతుండదు.

చేసిన ఎన్నో వాగ్దానాలు బూజు పట్టి ఉండగా ప్రజలకు పనికిరాని ఈ విషయాలపై ముఖ్యమంత్రి శ్రీ తెలుగు రామారావు శ్రద్ధ ఎందుకు తనకుడుస్తున్నాడో తెలుగు ప్రజలకు అర్థం కాకుండా ఉంది.

సి. సురేష్‌బాబు, ఎరియా కమాండరు, డాక్టరు శేషయ్య ఇల్లు, కందుకూరు రోడ్, కింగరాయకొండ - 523101.

ఈవ్‌టీజింగ్

అయ్యా, యలమంచిలి జూనియర్ కాలేజీలో "ఈవ్‌టీజింగ్" హెచ్చుగా యుంది.

కొంతమంది విద్యార్థులు ఉదయము 9-45 నిముషముల నుంచి 10-10 నిముషములవరకు మరియు మధ్యాహ్నం 1-45 నిముషములనుంచి 2-10 నిముషముల వరకు వచ్చే పోయే "స్త్రీలను" కామెంట్ చేయుచున్నారు. ఈ విధంగా చేయడం వల్ల స్త్రీలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు.

పి. సూర్యనారాయణ, ఇంటర్ మొదటి సంవత్సరము, యలమంచిలి-531055.

బెంగుళూరు - వారణాసి సరాసరి రైలు సౌకర్యం

అయ్యా, నికింద్రాబాదు నుండి మంగళగుడువారాబా రెండు స్లీపర్ కోచ్‌లను పుష్రాను - వారణాసి సరాసరి రైలుకు కాజీపేటలో కలుపుతున్నారని తెలిసి సంతోషించవలెను.

బెంగుళూరు (కర్నాటక) నుండికూడా 2 రోజులు వారాణాసికి సరాసరి రైలు సౌకర్యం కలుగచేసిన దాలాసంతోషించగలరని మనవి.

వీరైతే బెంగుళూరునుండి పూరి జగన్నాథం క్షేత్రం కాని లేక పిరీ వరకు కాని ఎక్స్‌ప్రెస్ రైలు నడిపిన యెడల దాల సౌకర్యముగా నుండునని మనవి.

యస్. వి. రత్నం, 20/36 గాంధీ బజార్, అనంతపురం - 515005.

పిచ్చికుక్కల బెడద

అయ్యా, మా గూటాల గ్రామంలో పిచ్చికుక్కల బెడద చాలా ఎక్కువగా నున్నది. ఒక పిచ్చికుక్క 8 మంది మనుష్యులను, మరొక పిచ్చికుక్క 3 కోడి పెట్టలను, ఇద్దరు పసిపిల్లలను వీధిలో ఆడుకొనుచుండగా కరిచినది. ఆ ఇద్దరూ అర్ధాన్న పరిస్థితిలో నున్నారు. ఒక కోడి పెట్ట చచ్చిపోయింది. ఇద్దరు పిల్లలు పిచ్చిలో బాధ పడుతున్నారు.

సి. ఆర్. శేఖర్, శ్రీ అవధానులుగారి కమాడుడు. గూటాల, విజయవాడ 534343.

ప్రెస్సు బిల్లు

కన్నుమంటుంది
ప్రెస్సుబిల్లు
కసిగా ఉంటుంది
అన్నగారి బిల్లు!
పాతివ్రత్యం పేర
పత్రికలే యిమ్మీ అయితే!
రరంగుటద్దాల కావ్యం
రాజకీయ మదనం
నిరంకుశుల నీడల్లో
నిజం బయటకు రాదు
పత్రికా స్వేచ్ఛకు సంకెళ్ళు
ప్రజాస్వామ్య నిడుద్దం
ఈ పద్దు రద్దు కావాలి!

యస్. జి. మేడిద, చెన్నాడచెలువు, కాకినాడ - 533240.

ఓయిలీ సీరియల్

(గత సంచిక తరువాయి)

26 పచ్చీ పన్నెండవ తారీఖున, మన వాణి పెళ్ళిటరా! లగ్నాలు పెట్టుకున్నారు...లగ్నాలు పెట్టుకున్నరోజున అన్నయ్య, వదిన వెళ్ళివచ్చారు" చెప్పింది శ్యామలమ్మ.

తోంచేస్తున్న రవి తలఎత్తి, "చాలా మంచి వార్త చెప్పావమ్మా" అన్నాడు నిండు మనసుతో.

"నా కన్న బిడ్డలందరిలోకి వాణే అదృష్టవంతురాలని అనిపిస్తుంది నాకు. మూర్ఖత్వానికి మారుపేరుగా నిలిచిన తాయారమ్మలో గణనీయమైన మార్పు వస్తుందని నేను కలలో కూడా ఊహించలేదు. కానీ అవిడ మారిపోయింది. గుర్నాథంగారు ఏ మాటంటే అదేగేసే నరుచుకొంటోంది ఆ మనిషి. ఇప్పుడు మన వాణిని స్వంత బిడ్డలా చూసుకోవటమే కాదు- ఏకంగా కోడల్నే చేసేసుకుంటోంది... నా బిడ్డల్లో ఎవర్ని గురించి ఆలోచించినా సంతోషంగానే వుంటోంది. ఒక్క నీ విషయం తలచుకుంటేనే అయోమయంగా తోస్తోంది రవీ... రోజూ ఇంటికి రాకుండా వుండటమేమిటి? ఎప్పుడో నెలకో రెండు నెలలకో రావటం- అదీ అర్ధరాత్రిపూట! తిరిగి వచ్చిన గంటలోనే వెళ్ళిపోవటమా?... నా మాట విని ఆ వుద్యోగం మానేయరా... అన్నయ్య వుద్యోగం చేస్తున్నాడు. చదువుకుంటానంటే తిరిగి కాలేజీలో చేర్పిస్తాడు"— అనునయంగా చెప్పింది శ్యామలమ్మ.

తల్లి మాటలు విని పెద్దగా నవ్వాడు రవి. తర్వాత,

"కాలం మనకోసం ఆగదమ్మా. దాని కర్తవ్యాన్ని అది నిర్వహిస్తూనే వుంటుంది... నేను ఈ వుద్యోగంలో చేరకముందు నా కాలేజీ చదువును గురించి ఆలోచనగా మాట్లాడివుంటే ఎంతో బాగుండేది... ఒక వుపమానం చెప్పనా అమ్మా... బిడ్డ పుట్టి పెరిగేంత వరకే కన్నతల్లికి అనవరం!... "నేను పెద్దవాణ్ణి అయ్యాను, మనిషిగా బ్రతుకుతున్నాను. ఇక తల్లితో పనేమిటి? ఆని మార్చించినవాణ్ణి ఏమంటుంది ఈ లోకం?... అలాగేనమ్మా నా వుద్యోగం కూడాను. అష్టకష్టాల్లోవున్న మన కుటుంబానికి ఎంతో వుపయోగపడింది నా జీతం డబ్బు... ఇపుడు గడిచి గట్టెక్కాం కదా? ఇంకెందుకు ఆ వుద్యోగం అంటే ఎలా?" అంటూ తెలివిగా చెప్పాడు.

మరి మాట్లాడలేకపోయింది శ్యామలమ్మ.

రవి లోంచేసి ఇవతలికి వచ్చాక- తమ్ముణ్ణి సాధారణ రీతిలో పలకరించాడు హరి. అదే రీతిలో సమాధానం చెప్పాడు రవి.

"వాణి పెళ్ళి గురించి అమ్మ చెప్పిందా?"

"చెప్పింది. రేపు పన్నెండవ తారీఖునటగా?"

"అవును. ఆవేళ్టికైనా వస్తావా?"

"తప్పకుండా నన్నయ్యా! ఎటువంటి పరిస్థితిలోనైనా వరే ముహూర్త సమయానికి అక్కడికి వచ్చి వాల్తాను... పరేగాని అన్నయ్యా, రవిని ఇప్పుడు వట్టి మనిషి కాదుటగా? ఇందాక మాటల సందర్భంలో అమ్మ చెప్పిందిలే"

అవునన్నట్లు తలవూపాడు. తర్వాత,

"పరేగాని, రవీ! ఎంతకాలం నీకు ఈ తీరుబడిలేని వుద్యోగం?... నువ్వు మనయింట్లో నిద్రలేని ఎదురుదువా ఈ మధ్యకాలంలో?"

"నీవన్నది నిజమే... కానీ, నేనొక మాట చెప్పనా అన్నయ్యా?"

"ఏం? అమ్మకు చెప్పిన ఉద్యోగం- తన్నతల్లి వుపమానం నాకు చెబుతావా?"

"... ... ... ! ?"

"ఇందాక- నువ్వు ఇంటికి వచ్చినప్పుడే నాకు మెలుకువ వచ్చింది. నువ్వు అమ్మ మాట్లాడుకున్న మాటలన్నీ విన్నాను... నువ్వు ఏంచెప్పినా అది ప్రస్తుతం నిన్ను నువ్వు సమర్థించుకోవటానికే వుపయోగపడుతుంది రవీ."

"కావచ్చున్నయ్యా... అయితే నా మాటల్లో నిజం లేదంటావా?"

మాట్లాడలేకపోయాడు హరి.

"నేను ఏం చెప్పినా వినిపించుకొనే స్థితిలో వున్నట్లులేదు మీదు ఎవరూ... నా వుద్యోగ వివరాలను గురించి వేధిస్తున్నారనే తీరిక దొరికినప్పుడైనా ఇంటికి రావటానికి భయపడుతున్నాను."— మొదటిసారిగా కొంత నిష్ఠురం ధ్వనించింది రవి మాటల్లో. దానికే విలవిల్లాడిపోయాడు హరి.

"మన ఇంటికి రావటానికి నీకెలాంటి భయ సందేహాలు వద్దు రవీ... నువ్వు తీరిక దొరికినప్పుడల్లా వచ్చిపోతూండు... ఇష్టంలేకపోతే నీ వుద్యోగం గురించి ఎవరూ ప్రశ్నించరు. ఆ హామీ నాది." అంటూ అభయం ఇచ్చాడు.

రవి ముఖంలో సంతృప్తి కనిపించింది.

"తమ్ముడూ! చిన్నవాడివైనా ఈ యింటి బాధ్యతలు నెత్తిన వేసుకున్నావ్. మా అందరి బ్రతుకుల్ని వెలుగులో నింపావ్... అలాంటి వుత్తముడివి- నీ మీద అభిమానమే తప్ప ద్వేషం కలుగుతుందా మాకు?... మాటలని నీకు మనస్తాపం కలిగించి మేం దావు అనేది ఏమిటి?"... హరి కంఠం రుద్ధమైపోయింది... కళ్ళ వెంట బాష్పజలం బొటబొట జాలువారింది.

అన్న కళ్ళ వెంట నీళ్ళు తి

"జయచిత్ర" శక్తిలీల

నూరుకు పైగా చిత్రాల్లో నటించి వన్నెకెక్కిన, ప్రశంసలు పొందిన జయచిత్ర నాట్యాలయ పేరులో "శక్తిలీల" నృత్యనాటికను తమిళనాడు అంతటా ప్రదర్శిస్తూ ప్రశంసలు పొందుతున్నారు. ఈమె ఇటీవల మద్రాసులో ముఖ్యమంత్రి ఎమ్.జి. రామచంద్రన్ సమక్షంలో తొలి ప్రదర్శన ఇచ్చి, ముఖ్యమంత్రి సహాయ నిధికి పదివేల రూపాయల విరాళాన్ని ఇచ్చి నృత్యనాటిక ప్రదర్శనకు ప్రశంస పొందుకుంది.

"ఆది పరాశక్తి వేషాలను జయచిత్ర ఒక్కరే నిర్వహిస్తూ ప్రతివేషానికి, దుస్తులు, రూపం మార్చుకునేందుకు రెండు నిముషాల వ్యవధిని మాత్రమే తీసుకోవటం, ప్రదర్శనకు నిండుతనమిచ్చింది. ఆదిపరాశక్తి మోహిని వేషంలో వచ్చి రాక్షస సంహారం చేసే ఘట్టం ప్రేక్షకుల కరతాళధ్వనులను అందుకుంది.

ఈ సందర్భంగా జయచిత్ర మాట్లాడుతూ, తాను చిన్నతనం నుంచీ, కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలు ఎన్నో ఇచ్చినా- చిరకాలంగా తనకు "శక్తిలీల" నృత్య నాటికద్వారా ఆదిపరాశక్తి బదులు అవతారాలను నృత్య నాటిక రూపంలో ప్రదర్శించాలనే కోరికనవలనయినందుకు సంతోషిస్తున్నానని, ఈ నృత్యనాటికలో తాను అయిదు వేషాలు వేసినా 35మంది ఇతర నృత్య కళాకారిణులు కూడ పాల్గొన్నారని చెప్పారు.

ఈ సందర్భంగా ఆమెకు "నాట్య కళైపేరొళి" బిరుదును ఇచ్చి సత్కరించారు.

త్వరలోనే ఆంధ్రప్రదేశ్ అంతటా ఈ నృత్య నాటికను ప్రదర్శించాలనే ఆకాంక్షను ఆమె వ్యక్తం చేశారు.

భారతీయులు: పండిట్ నెహ్రూ

జవహర్‌లాల్‌నెహ్రూకి భారత ప్రజా వీకానికి ఉండిన ప్రేమానుబంధం అపూర్వమూ, అనితర సాధ్యమూ అని చెప్పవచ్చు. ప్రతిరోజున్న రోజుల్లో మహాత్మాగాంధీని భారతప్రజ ఎంతగానో గౌరవించిన మాట నిజమే. స్వాతంత్ర్య పోరాటానికి ఆయన శంఖారావంచేస్తే తదన రంగానికి తరలివెళ్ళింది. జైళ్ళను నింపింది, సర్దార్‌పటేల్, బాబూరాజేంద్ర ప్రసాద్, కృపలానీ, ప్రకాశం వంటి ఇతర అగ్రశ్రేణి నాయకుల యెడల తన అభిమానాన్ని అలాగే ప్రకటించింది.

కానీ నెహ్రూ విషయం వేరు. పండిట్ నెహ్రూని ఆంగ్లేయ ప్రభుత్వం అరెస్టు చేసిందని వింటే, భారత ప్రజవెర్రి ఆవేశంతో ఊగిపోయేది. నెహ్రూ వొంటి మీద పోలీసులాఠీ ప్రయోగం జరిగిందంటే ఆ దెబ్బతనకే తగిలినట్లు భ్రోధంతో కంపించేది. గాంధీని అనుసరించేప్పుడు అహింస అనే సూత్రాన్ని గుర్తుంచుకుంటూ వొళ్ళు దగ్గర పెట్టుకొని మసలుకోవలసివచ్చేది. మెదడు మనిషిని అదుపులో వుంచుతుండేది. గాంధేయ సిద్ధాంతాలు అనుల్లంఘనీయంగా ఉండేది.

ప్రజా హృదయం మీది రోజా

నెహ్రూ మీద అభిమానం ఈ తరగతికి చెందినదికాదు, ఇది హృదయానికి సంబంధించినది. నెహ్రూ ప్రజలు ప్రేమానురాగం కట్టలు తెంచుకు ప్రవహించేది. పంచ భర్తృక అయిన పాంచాలికి మిగతా అందరి మీదకన్నా అట్టునుడిపై అనురాగమెట్లా అతిశయిస్తూ వుండేదో, భారత ప్రజకు పండిట్ నెహ్రూ అంటే అలాటి ఆపేక్ష వుండేది. నెహ్రూ ముచ్చటగొలిపే హృదయంపై ఎర్రటిరోజా పుష్పాన్ని దరిస్తే, భారత ప్రజ తన హృదయపీఠం మీద నెహ్రూ రోజోమూర్తిని నిలుపుకుంది.

నెహ్రూ ప్రజలపై కోప్పడినా, విసుక్కున్నా కూడా ప్రజలకు అతడిమీద ప్రేమ తరిగేదికాదు. నెహ్రూ ఎవర్నీ ద్వేషించేవాడు కాదు; అందుచేత ప్రజలు అతడి కోపాన్నీ, ఉద్రేకాన్నీ ఇష్టేష్టమించేవాడు. పందొమ్మిది వందల నలభై అరు సంవత్సరంలో మద్రాసులోని పబ్లిక్ కళాశాలకు డాక్టర్ బి. వి. నారాయణస్వామి నాయుడు ప్రిన్సిపాలు. ఆయన ఎప్పుడూ ఫుల్‌సూటూ, నెక్‌టైట్, పై అన్నీ ధరించేవారు. యాదేశం— ఈ ఆవేశానికి హింసా హింసల స్ఫురణ వుండేది కాదు. ఈ ఆవేశాన్ని మెదడుఅదుపులో పెట్టగలిగేది కాదు. నెహ్రూపై ప్రజలు ప్రేమానురాగం కట్టలు తెంచుకు ప్రవహించేది. పంచ భర్తృక అయిన పాంచాలికి మిగతా అందరి మీదకన్నా అట్టునుడిపై అనురాగమెట్లా అతిశయిస్తూ వుండేదో, భారత ప్రజకు పండిట్ నెహ్రూ అంటే అలాటి ఆపేక్ష వుండేది. నెహ్రూ ముచ్చటగొలిపే హృదయంపై ఎర్రటిరోజా పుష్పాన్ని దరిస్తే, భారత ప్రజ తన హృదయపీఠం మీద నెహ్రూ రోజోమూర్తిని నిలుపుకుంది.

నెహ్రూ ప్రజలపై కోప్పడినా, విసుక్కున్నా కూడా ప్రజలకు అతడిమీద ప్రేమ తరిగేదికాదు. నెహ్రూ ఎవర్నీ ద్వేషించేవాడు కాదు; అందుచేత ప్రజలు అతడి కోపాన్నీ, ఉద్రేకాన్నీ ఇష్టేష్టమించేవాడు. పందొమ్మిది వందల నలభై అరు సంవత్సరంలో మద్రాసులోని పబ్లిక్ కళాశాలకు డాక్టర్ బి. వి. నారాయణస్వామి నాయుడు ప్రిన్సిపాలు. ఆయన ఎప్పుడూ ఫుల్‌సూటూ, నెక్‌టైట్, పై అన్నీ ధరించేవారు. అలా పిలిచినందుకు డాక్టర్ నాయుడు జేబులో గుండ్రటి గడియారం, దానికొక గొలుసు, అంటా బ్రిటిష్‌దొరల పద్ధతినే అవలంబించేవారు. భారతదేశ దారిద్ర్య నిర్మూలనావశ్యకతను గురించి మాకు ఎన్నో గంభీరోపన్యాసాలు చేస్తుండేవారు, బొంబాయిలో జాతీయ స్థాయి సమావేశం ఒకటి జరిగినప్పుడు ప్రముఖ అర్థికశాస్త్రవేత్తగా డాక్టర్ నాయుడుగార్ని ప్రసంగించమన్నాడు.

ఆ సమావేశానికి హాజరైన పండిట్ నెహ్రూ, ఈయన ప్రసంగం వింటూ వింటూ కొంత సేపయిం తరువాత, "డాక్టర్ నాయుడూ, నేనిలా అంటున్నందుకు మీరు నొచ్చుకోవద్దుగానీ, మీరొక ఫూల్" అనేశారు. చాలా గంభీరంగా వుండే డాక్టర్ నాయుడు షాక్ అయిపోయి కుర్చీలో కూలబడిపోయారు. మాతో మాట్లాడుతూ "నన్ను ఫూల్ అనినాడురా, ఇంగ్లండులో హెరాల్డు లాస్కీ వద్ద ఎకనామిక్స్ నేర్చుకున్న నన్ను, బ్రిటిష్ లేబర్ లీడర్స్ అందరితో సమానంగా చర్చలు చేసిన నన్ను ఫూల్ అనేసినాడురా" అని చెప్తూ, నవ్వడం చూస్తుంటే, తనని అంత అప్యాయంగా అలా పిలిచినందుకు డాక్టర్ నాయుడు గర్విస్తున్నాడా అనిపించింది.

నెహ్రూ ఆగ్రహం

నెహ్రూకు ఎంత కోపమొచ్చినా ఎక్కువసేపు ఉండేదికాదు. ఆయన గొప్ప "స్పోర్ట్". అందుచేత ఆయన ప్రత్యర్థులు కూడా ఆయన యెడల అదే "స్పోర్టివ్ స్పిరిట్" ప్రదర్శించేవారు. అతడి క్షణిక కోపమూ, అటు తర్వాతి మందహాసమూ చూడముచ్చటగా వుండేవి.

భారత ప్రధాని కాకముందు ఒకరోజున పండిట్‌నెహ్రూ అనేక కార్యక్రమాల్లో పాల్గొంటూ చాలా హడావుడిగా వున్నారు. ఎవరో ఒక సంఘంవారు తమ సభకువచ్చి ప్రసంగించమని చాలాసార్లు తిడి తెచ్చారు. "ఐదే ఐదు నిమిషాలు, అంతకన్నా వీలుకాదు" అని ఖచ్చితంగా చెప్పి పంపారు నెహ్రూ. సభకు వెళ్ళినప్పుడు అధ్యక్షత వహించిన పెద్ద నెహ్రూని ప్రసంగించమని అహ్వానిస్తూ, "షేక్స్పియర్ అన్నట్లు" అని మొదలెట్టి తడుముకోడం మొదలెట్టారు. మళ్ళీ "షేక్స్పియర్ అన్నట్లు" అని అంగాడుగా పదాలకై వెతుక్కుంటున్నారు. గుర్తురావడంలేదు. మరోసారి "షేక్స్పియర్ అన్నట్లు" అనేసరికి జవహర్ లేచి నుంచొని "షేక్స్పియర్ అన్నది, మిమ్మల్ని ముందు కూచోమని" అంటూ మైక్ చేత బుచ్చుకున్నాడు!

— నీలంరాజు లక్ష్మీప్రసాద్

ఉత్తర కాండ

శివ సర్గ

చతుర్దైవ్రవణ స్తత్ర తపోవనగత స్తదా
అవర్ధతాహుతిహుతో మహాతేజా యథానలః 9

అదైవ్రవణుడు అచిరకాలములో తపోవనానికి వెళ్ళిపోయాడు. ఆ తపో నిరతితో అహుతి (హోమపదార్థం)చే అగ్నిలాగా వృద్ధిపొందాడు.

తస్యాశ్రమ పదస్థస్య బుద్ధిరాసీన్ మహాత్మనః
తరిష్యే పరమం ధర్మం దర్శనాహి పరమా గతిః 10

అలా ఆశ్రమమందు తపశ్చర్యయందుంటూ అనుకున్నాడు. "ధర్మ పద్ధతిని పూర్తిగా ఆచరిస్తాను, ప్రవర్తిస్తాను. ధర్మమేకదా జీవితానికి చరితార్థత కలిగించే ఉత్తమగతి" అని.

చతుర్వర్ష సహస్రాణి తప స్తప్త్వా మహావనే
యంత్రితో నియమైరుగ్రై శ్చకార సునుహుత్తమ 11

కఠోర నియమాలతో వెయ్యి సంవత్సరాలు ఆ మహావనములో మహా తపస్సు చేశాడు.

పూర్ణేవర్ష సహస్రాంతే తం తం విధి మకల్పయత్
జలాశీ మూలాహారో నిరాహార స్తథైవచ
ఏవం వర్షసహస్రాణి జగ్ముస్తస్యైక వర్షవత్ 12

అలా వెయ్యి సంవత్సరాలు కాగానే మరికొన్ని నియమాలతో మళ్ళీ తపస్సు ఆరంభించాడు. కొంతకాలం జలమే ఆహారముగా తదుపరి కొంతకాలంగా ఆహారముగా ఆపైన ఆహారమేలేని నియమముతో వెయ్యి సంవత్సరాలు తపస్సుచేశాడు అ వెయ్యి సంవత్సరాలూ ఒక్క సంవత్సరం లాగా గడిచిపోయాయి.

అథప్రీతో మహాతేజా స్సేంద్రై ర్సురగణై స్సహ
గత్వా తస్యాశ్రమపదం ప్రోవాచేదం వాక్య మప్రమేయః 13

అంతట ఆ తపస్సుకి సంప్రీతుడై బ్రహ్మ ఇంద్రాది దేవగణాలతో మహా వైశ్రవణుని ఆశ్రమానికి వచ్చి అతడిని ఉద్దేశించి అన్నాడు.

—: వరం :—

పరితుష్టోస్మితే వత్స! కర్మణానేన సువ్రత!
వరం వృణీష్వ భద్రంతే వరార్హ స్త్వం మహామతే 14

వత్సా! నియమబద్ధమైన నీబుద్ధికి దుష్కరమైన యీ తపశ్చర్యకూ పరితుష్టుడనయ్యాను. వరం ఏమైనా కోరుకో! కోరదగినవాడవు. నీకు మేలగుగాక! కోరుకో వరం.

అథాబ్రవీ ద్వైశ్రవణః పితామహముప స్థితం
భగవన్! లోకపాలత్వం ఇచ్ఛేయం విత్తరక్షణమ్ 15

దరినుండి అలా అనిన తాతముదుని వైశ్రవణుడుకోరాడు. ధనరక్షణ ప్రదానంగా లోకపాలుడనవాలని నా కోరిక. భగవన్! ప్రసాదించు!

(సశేషం)

— యామిజాల పద్మనాభస్వామి.

రోడ్డు వసతిలేని కాకరవాయి

బుమ్మం, నవంబరు 15: సుమారు 8 వేల జనాభా కల్గిన కాకరవాయి గ్రామం మూడు జిల్లాల సరిహద్దులలో ఉనికి కల్గివుంది.

ప్రస్తుతం బుమ్మం జిల్లా అర్యలాయ పాలెం మండలంలోని గ్రామంగా వ్యవహరించబడుతున్న కాకరవాయి గ్రామస్థులు రవాణా సౌకర్యం లేక, కనీసం మంచి రోడ్డు లేక అనేక యిబ్బందులను ఎదుర్కొంటున్నారు. సూర్యాపేట నుండి చీనుల ద్వారా కూడలి వరకు జిల్లాపరిషత్ రోడ్డు ఉంది. ఇటు కాకరవాయి నుండి మరిపెడ వరకు అసంపూర్తిగా వున్న పమితిరోడ్డు వుంది, కాకరవాయి, కూడల మధ్య పాలేరు నది ప్రవహిస్తోంది. ఈ నదీ పరివాహక ప్రాంతం బుమ్మం, నల్లగొండ జిల్లాలకు చెందడంతో రెండు జిల్లాలవారు యీ ప్రాంతం పట్ల శ్రద్ధ చూపటం లేదని గ్రామస్థులు అంటున్నారు. వాతావు రోడ్లు వేసి పదిన్నర సంవత్సరాలు అవుతోందని, ప్రస్తుతం కాకరవాయి నుండి వరంగల్ జిల్లాకు చెందిన జహాన్‌పురం గ్రామంకు రోడ్డు సౌకర్యం లేదు. కనీసం రెండు కి. మీ. ఈ రోడ్డు పూర్తిచేస్తే సూర్యాపేట నుండి కూడలి, కాకరవాయిల ద్వారా మరిపెడ వరకు రవాణా సౌకర్యం మీర్పడుతుందని గ్రామస్థులు తెలిపారు. ఈ రోడ్డు వెంట నల్లగొండ జిల్లాకు చెందిన గ్రామాలు, బుమ్మం జిల్లాకు చెందిన గ్రామాలు, వరంగల్ జిల్లాకు చెందిన గ్రామాలు ఉన్నాయి.

తమగాయి విషయమైఅధికారులందరికీ విన్నవించుకున్న మా విషయం పట్టించుకునే నాథుడే లేడని గ్రామస్థులు తెలిపారు.

వాతావు 15 గ్రామాలకు వసతి లేకుండేట్లు ఈ రోడ్డు విషయం అధికారులు ఉపేక్షనైనా శ్రద్ధ వహిస్తారని ఆశిస్తున్నాడు. (క)

విద్యుత్ సరఫరా పట్ల రైతుల నిరాశ

చింతలపూడి, నవంబరు 15: దేశానికి రైతు వెన్నెముక అని మాటలలో పోల్చడమే కాని రైతుల అభివృద్ధికి ప్రోత్సాహం చూపించకపోవుట, రైతు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకపోవుట, సమృద్ధిగానీటివనరులు చూపించలేకపోవుట, కనీసం రైతు కల్పించుకున్న ఏటి వనరులకు తక్కువ వ్యయంతో పని జరిగే మోటారులకు విద్యుత్ కనెక్షన్లు కూడ చేయవలో లేకపోవుట వంటి అనేక చర్యలపట్ల రైతులు విమర్శిస్తున్నారు.

రాష్ట్రప్రభుత్వం విద్యుత్ సరఫరా వైఖరిలో రైతులకు పూర్తిగా నిరాశ కల్పిస్తుందనుటలో సందేహంలేదు. పరిశ్రమల కొరకు ధరభాస్తు చేసినవారికి విద్యుత్ కనెక్షన్లు ఇచ్చే విషయంలో నెలల కాలంలో జరుగుతుందని, రైతులకు ఇచ్చే విద్యుత్ సరఫరాలో సంవత్సరాల తరబడి వేచుచుపోచేస్తున్నాయని రైతులు అరోపిస్తున్నారు.

రాష్ట్రప్రభుత్వం రైతులపై దయార్ద్ర హృదయంతో ఆలోచించి విద్యుత్ సరఫరా విషయంలో రైతులకు చేయూత నివ్వాలని, పరిశ్రమలకు ఏ విధంగా విద్యుత్ సరఫరా చేస్తున్నారో, రైతులకు ఇచ్చే మోటారులకు విద్యుత్ కనెక్షన్ల విషయమై అదే వైఖరి అవలంబించాలని స్థానిక కాంగ్రెస్ (ఐ) అధ్యక్షులు శ్రీ అచల శేషవరావు కోరుతున్నారు. (క)

పి. వి. యస్. ఫిలింస్ షూటింగ్ ప్రారంభం దృశ్యం.

నుంగంబాకంలో పి.వి.యస్. ఫిలిమ్స్ షూటింగ్ ప్రారంభం

యస్. వి. యస్. ఫిలిమ్స్ సోదరులు పి. వి. యస్. ఫిలిమ్స్ పతాకంపై నిర్మిస్తున్న ద్వితీయచిత్రాన్ని నుంగంబాకం టి. టి. కృష్ణమాచారి రోడ్‌లోని వారి ఆఫీసు భవనంలో విజయదశమి పర్వదినాన మధ్యాహ్నం 2 గంటలకు నిర్ణయించిన ముహూర్తంలో షూటింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

టైనమిక్ హీరో చిరంజీవి తొలి క్లాప్‌ను చంద్రమోహన్ - అశ్వనిలపైన యివ్వగా ప్రముఖ దర్శకుడు కె. రాఘవేంద్రరావు కెమెరా స్విచాన్ చేసారు.

శోభనంరాత్రి రోజున తన భర్త అయిన చంద్రమోహన్‌ని చూస్తూ "కోపం వచ్చింది కదూ" అని అశ్వని అనగానే- "కోపమెందుకే లర్డూ... నెలరోజులవరకూ నీకు వేరే బెడ్. ఆ తర్వాత నీచేత పెట్టిస్తాలే గుడ్డు" అని చంద్రమోహన్ అనడాన్ని తొలిషాట్‌గా దర్శకుడు రేలంగి నరశింహారావు చిత్రీకరించాడు.

చంద్రమోహన్, సత్యనారాయణ, గొల్లపూడి, మూతన్‌ప్రసాద్, వేలు, వీరభద్రరావు, అశ్వని, రమాప్రభ, పై విజయ, నిర్మల, కె. విజయ, అనూరాధ జయమాలిని తదితరులు ముఖ్య పాత్రధారులు.

దివాకర్‌బాబు అనే నూతన రచయిత యీ చిత్రానికి కథ, మాటలను సమకూర్చుతుండగా చక్రవర్తి, బి. కోటేశ్వరరావు, లీలాకృష్ణ, రవీంద్రబాబు, కాసుల గురుదేవ్, కె. యస్. యన్. మూర్తి సాంకేతికవర్గం. కో ప్రొడ్యూసర్- యస్. కృష్ణప్రసాద్; నిర్మాత- యం. చంద్రకుమార్. స్క్రీన్‌ప్లే... దర్శకత్వం-రేలంగి నరశింహారావు,

"దొంగరాముడు" రికార్డింగ్

యువనిర్మాత సి. హెచ్. వి. నరశింహారెడ్డి యాక్షన్‌కింగ్ "అర్జున్"ని "దొంగరాముడు"గా చేసి సి. వి. యస్, ప్రొడక్షన్స్ పతాకంపై తమ తాజా చిత్రానికి విజయదశమిరోజునే సాయంకాలం 4-30 నిలకు పూజ జరిపారు.

"చెబుతా వింటే రామాయణం
నిత్యంచేసే పారాయణం
రావణ చెరలో సీతాయణం
విన్నవారికే ఇహం పరం
ప్రత్యక్షంగా ప్రారంభిస్తా నేడే"

అంటూ సాగిన పై వేటూరి గీతానికి చక్రవర్తి స్వరాలు సమకూర్చగా యస్. పి. బాలసుబ్రహ్మణ్యం పాడారు.

"అర్జున్" కథానాయకుడు. ఇది సరదాగా విచిత్రమైన మలుపులతో సాగే చిత్రకథ. సెంటిమెంట్... యాక్షన్ అన్నీ యీ కథలో వున్నాయి. మిగతా నటీనటులు ఎన్నిక ప్రస్తుతం జరుగుతోంది డిశంబర్ 15 నుంచి షూటింగ్ మొదలవుతుంది. మొత్తం 3 షెడ్యూల్స్‌తో యీ చిత్రనిర్మాణం పూర్తి అవుతుంది.

ఇప్పటివరకూ సంభాషణలు సమకూర్చుతున్న పుడు యీ చిత్రానికి కథకుడు కాగా సత్యానంద్ సంభాషణల కర్త. వేటూరి గీతరచయిత. కెమెరాయన్. సుధాకర్‌రెడ్డి; ఎడిటింగ్-డి. వెంకటరత్నం, కళ-కాయకుమార్ ముఖ్య సాంకేతిక వర్గం.

నిర్మాత- సి. హెచ్. వి. నరశింహారెడ్డి, స్క్రీన్‌ప్లే... దర్శకత్వం- యస్. వి. చక్రవర్తి.

జగన్

చోడి ఊర్పులు - డ్రైవర్ల నిట్టూర్పులు

చోడి నిరాల్చటానికి "నేవసర్ హైవే" అయినా సరే, వెనుకాదకుండా, నేల మీద వేసి వాహనాల క్రింద త్రొక్కించడం శ్రీకాకుళం జిల్లా రైతులకు అనాదిగా వస్తున్న ఆచారం! కాగా దాని వలన వారి "ఊర్పుళ్ళ" మాటేమోగాని డ్రైవర్లకు మాత్రం నిట్టూర్పు తప్పడం లేదు.

శ్రీకాకుళం నుండి ఇచ్ఛాపురం వరకు గల 140 కిలోమీటర్లలో ప్రతి కిలోమీటరు పొడుగునా ఈ ఊర్పుళ్ళ రోడ్డు మీదే నిర్వహించటం జరుగుతుంటుంది. దీని వలన సన్నసన్నగా పడిన వర్షంతోడైతే ప్రతి వాహనాల డ్రైవర్లు తారి ప్రమాదాలబారినపడవలసుంటాయి. కాగా గత నెలలో జరిగిన 26 ప్రమాదాలలో చాలా వరకూ ఈ చోడి పంట వలన (చాలా వాహనాలు "స్లిప్" అవ్వటం) జరిగినట్లు తెలిసింది. రైతులు చేర పొయ్యటం వలన కూడా నిత్యరద్దూళి పైకెగిరి వాహనదారులను ఇబ్బంది పెడుతుంటుంది. ఒకోసారి దారి కనపడక స్పీడుకంట్రోలు చేసుకుంటూ పోతుంటామని కొందరు బస్ డ్రైవర్లు చెప్పారు. కాగా బస్సును స్లో చేసినపుడు ప్రయాణికులపై ఈ దుమ్ము పేరుకుపోయి, కళ్ళలోపడి బాధ కలిగిస్తోందని ప్రయాణికులు అరోపిస్తున్నారు. ఇదొక్కటే కాదు, ఇలా చోడి ఊర్పుల్ల వలన బస్‌ల వేగం తగ్గి, సకాలంలో గమ్యం చేరక ప్రయాణికుల్ని ఇబ్బంది పెడితే, మరో ప్రక్క అదే సమయానికి మరో బస్సు అదే రూట్ మండి బయలు దేరాల్సిన పరిస్థితి ఏర్పడ్డంవలన ఇరువక్షం వాహనాల వాడు "ఘర్షణ"కు దిగటం ప్రత్యక్షంగా కనిపించింది.

— యుగంధర్



బైంసా పౌరుల బస్టాండు కల కరిగిపోతోంది

నిర్మల్, నవంబరు 15: ఆర్టీసీ జనరల్ మేనేజరు 1980నవంబరు 26వ తేదీన బైంసా పట్టణంలో బస్‌డిపో సముదాయానికి శంఖుస్థాపన చేశాడు. శంఖుస్థాపన తర్వాత పని మొదలు కానందుకు విరసనగా 1982లో బైంసా పట్టణ ప్రజలు, విద్యార్థులు కలిసికట్టుగా నిరాహార దీక్షలు చేశారు. కుంభకర్ణ నిద్ర పోతున్న ఆర్టీసీవాడు నిరాహార దీక్ష భేరిలో మేల్కొంది. 1982 అక్టోబరు 19న పని ప్రారంభించాడు. పని ప్రారంభమైనందుకు సంతోషిస్తూ వాడు ఆందోళనవిరమించుకున్నాడు. ఆందోళన విరమించుకోగానే పని ఆగిపోయింది. కొందరు యువజనులు మళ్లీ ఆర్టీసీకి మరోసారి మొర పెట్టుకుంటే తిరిగి పని ప్రారంభించాడు, గత రెండేళ్ళుగా మాత్రం ఆర్టీసీవాడు దీర్ఘ కుంభనిద్రలోకి జారుకుని ఎవరి మొరలనూ ఆలకించడం లేదు, పైకి లేచిన ఫిల్లర్లు మాకు మోక్షం లేదా అన్నట్టు ఆకాశంకేసి మొరలెత్తి చూస్తున్నాయి.

డిపోను పూర్తిచేసే ఉద్దేశంలేనప్పుడు శంఖుస్థాపన నాటి నుంచి శిలాఫలకం ఆవిష్కరించి చిహ్నం ఎందుకుండాలని ఆర్టీసీ వాడు భావించినట్టున్నాడు. అందుకే వారి మదన తమకు చెందిన ఒకానొక బస్సుతో ఆ ఫలకాన్ని ధీకొట్టించి ఊడబెరికాడు.

నిర్మల్ బస్ డిపో పరిధిలో బైంసా మండలంలోనే ఆర్టీసీవారికి ఆదాయం ఎక్కువగా వస్తుంది, నిర్మల్ డిపో ఆదాయంలో దాదాపు 40 శాతం ఆ మండలమే సమకూరుస్తుంది. ఈ మండలం 17 ఆర్టీసీ రూట్లలో నిర్మల్ డిపోకు చెందిన 23 బస్సులతో పాటు యితర డిపోల బస్సులుకూడా ప్రయాణిస్తుంటాయి బైంసాలో యిప్పటికున్న బస్టాండులో కనీసం మూత్రశాలలు, పడుగుదొడ్ల సౌకర్యం కూడా లేదు. మంచినీళ్ళకోసం హోటలుకెళ్ళి చాయ్‌కునీళ్లు తాగాల్సిందే!

అదిలాబాద్ జిల్లా అనేక తాలూకా, మండల కేంద్రాలలో బస్టాండులు లేవు. షెల్టర్లు లేవు. బానాపూర్‌లో బస్టాండు కోసం స్థలం సేకరించాడు. కాని సర్పంచు ఏదో పేచీపెట్టి పుణ్యం కట్టుకోవడం వల్ల ఆర్టీసీవాడు బస్టాండు ప్రతిపాదనను విరమించుకున్నాడు. బస్సులు రోడ్డుమీదే ఆగుతాయి, ప్రయాణీకులు చెట్టూ, చేమ కింద నిలబడతారు.

తాలూకా కేంద్రం లక్సెట్టిపేటలోనూ బస్టాండు లేదు. ధాదాపు 80 బస్సులు ఈ తాలూకా గుండా ప్రయాణిస్తూ వుంటాయి. భోర్ తాలూకా ప్రయాణీకులకు కూడా బస్టాండంటే ఎలావుంటుందో తెలియదు. మరో తాలూకా కేంద్రం వాంకిడిలో ఆర్టీసీ షెల్టర్‌కూడా దిక్కులేదు. నీర్పులు, చెన్నూరు, ఉట్నూరు, ముధోల్ తాలూకాలలో కూడా బస్టాండులు లేవు. ఇక మండల కేంద్రాలలో షెల్టర్లు లేకపోవడమేకాక బస్సులుకూడా ఆగకుండానే దూసుకుపోతుంటాయి.

పనితావని కదంబ కార్యక్రమం

విజయవాడ, నవంబరు 15: రసతరంగిణి సంస్థ అదివారంనాడు ఇక్కడ నిర్వహించిన పనితావని కదంబ కార్యక్రమం పటువురి ప్రశంసలు పొందింది. చిన్మయమిషన్ దేవీ గ్రూప్ సభ్యులు భక్తిరంజని అందరినీ భక్తిపారవశ్యంలో ముంచెత్తింది. శ్రీమతులు పి. రాజకుమారి, ఎం. సావిత్రి, సి. అన్నపూర్ణ, ఎస్. లక్ష్మి, వి. గిరిజ, వి. శ్యామల, ఎం. శాంత, కుమారి డి. నీరజ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

లయనెస్ క్లబ్ సభ్యురాండ్రు గల్పా డాన్స్ గుజరాత్ కోలాటం నేత్రానందంగా ప్రదర్శించారు, ఇందులో గుజరాతీమహిళలయిన సరోజ్ గాంధీ, జ్యోత్స్న, బరోడియా, జయాపాంతాల్, రంజన్‌బెర్‌గాలా వీణా బెనవరేస్, మాధురీ దేశాయిలతో పాటు, శరద్‌గుప్తా, సూర్యవతి పాల్గొన్నారు. కుమారి శైలజ, కుమారి పద్మజల అన్నమాచార్యకీర్తనలుదాగున్నాయి. అధ్యక్షురాలు శ్రీమతి బాలశ్రీ లాల్ మోహన్ నిర్వహణలో సాగిన లయనెస్ సభ్యుల కార్యక్రమం అందరినీ ఆకర్షించింది.

శ్రీమతి డి. విజయలక్ష్మి తన మధుర గాత్రంలో విన్పించిన శ్రీకృష్ణతులాభారం హరికథ సభికులను రంజింపజేసింది. శ్రీ డి. వీరభద్రరావు (హార్మోనియం), శ్రీ వి. నాగేశ్వరరావు(వయొలిన్) సహకరించారు. తొలుత జరిగిన సమావేశానికి శ్రీమతి ఎం. సరస్వతి ముఖ్య అతిథిగా పాల్గొని, సంస్థలకు, కళాకారిణులకు మెమెంటోలు అందచేశారు.

శ్రీ ఎస్. రాధాకృష్ణ స్వాగతం పలికారు. సంస్థ అధ్యక్షుడు శ్రీ డి. ఎస్. అర్, అంజనేయులు పనితావని కార్యక్రమాన్ని శరదృతుకానుకగా వర్ణించారు. శ్రీ టి. కె. ఎస్. ప్రసాద్ వందన సమర్పణ చేశారు.

దినఫలం

16-11-1985 శనివారం శక సం. 1907- కార్తీకం- 25

వ్యవహారం ఏదైనా ఉంటే ఈదినమే పరిష్కారంకాగలదు. ఆదాయమందు అభివృద్ధికూడా కనిస్తుంది. ప్రయాణం కూడా కొందరకు చెప్పవచ్చు.

నూతన విషయాలు గ్రహిస్తాడు, మిత్రులో, బంధువులో తలపనితలంపుగా యింటికి రాగలరు. ధనలబ్ధికి ఎలాంటి కొదువరాదు.

వస్తువాహన సంపాదనకు అస్కారం, వైజ్ఞానికంగా అనుకూలం, విదేశీ ప్రయాణం, ఉద్యోగమందు అంతో యింతో పెంపు చెప్పదగిన అంశాలు.

ఆదాయమున్నది, అన్నివిధాలా సదవకాశాలు లభ్యం కాగలవు, ఆటపాటలందు అనుభవంగలవారికి అనుకూలం ఉన్నత స్థితియందు కొందరకు అనుకూలం.

ఒకరో ఇద్దరో మీమీద పగబట్టియుంటాడు. మీ రహస్యాలు వ్యాపార విధాన మీ దాకవక్యాన్ని గమనించేవారున్నారు.

అటుయిటు ప్రయాణించే సమయంలో ఎంతో జాగ్రత్తగా ఉండటం అవసరంగదా! కొందరకు వాహన సంపాదనకు అవకాశ మున్నది.

మీయింట శుభంజరిగే అవకాశమున్నది. మిమ్మాటకు విలువ పెరిగే అనుకూలత ఏర్పడుతుంది. ధనలబ్ధికి మీకు ఎలాంటి లోటులేదు.

వ్యాపార సంబంధంగా మీకు అనుకూలదినం. పరిష్కారం కావలసిన వ్యవహారం సులువుగా నెరవేరుతుంది. గ్రహించండి.

ముఖ్యబంధువుల, మిత్రుల కలసికొనే అవకాశ మున్నది ప్రతిభ రాణించే అవకాశమున్నది, కొందరకు ప్రయాణం అనుకూలం కానున్నది.

వ్యవహారరీత్యా ఉత్తమ ఫలదాయక దినం. ఆరోగ్యమందు అభివృద్ధి కొందరకు ఆశింపవచ్చు. రాజకీయంగా మీకు లాభదాయకమే.

వృత్తియందు పెంపు. పోగొట్టుకొన్న వస్తువుల పోగట్టా తెలిసికోవటం, రాజకీయ మిత్రులవలన ఏదో మేలు పొందటం సంభవం.

పెద్దలవలన, రాజకీయ మిత్రులవలన, ధనవంతులవలన లేదా వ్యాపారమూలాన మీకు మేలు చేకూరుటకుశ్రమించండి, కృషి చేయండి.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

ఆంధ్రపత్రిక దినపత్రికలో
"నేటి సినిమాలు" శీర్షికకు రచనలు పంపేవారు
జతపరచవలసినకూపన్

పేరు.....

చిరునామా.....

.....

.....పిన్‌కోడ్.....

తిరుపతి కళ్యాణ మండపాలలో సామూహిక వివాహాలు

తిరుపతి, నవంబరు 15

తిరుమల తిరుపతి దేవస్థానం దేశంలోని వివిధ ప్రాంతాలలోని తన కళ్యాణ మండపాలలో సామూహిక వివాహాలు జరిపే పథకాన్ని అమలు జరుపుతోంది.

వివాహాల బిడ్డలను తగ్గించే దృష్ట్యా టి.టి.డి ఈ పథకాన్ని చేపట్టింది. గిమత మధ్య తరగతి కుటుంబాలకు పెళ్లి ఇంకే మాత్రం సమస్యకాదు.

ఈ పథకం వలన టి.టి.డి కళ్యాణ మండపాలను ఉచితంగా సామాన్య ప్రజలు వాడుకోవచ్చు. వధూవరులకు దేవస్థానం మంగళ సూత్రాలు, సూతన వస్త్రాలు దేవస్థానం ఇస్తుంది. పెళ్ళి ముహూర్తపు తరువున 20 మందికి వధువు తరువున 20మందికి భోజనం పెడుతుంది. పూజా ద్రవ్యాలను యివ్వడమేగాకుండా పూజారికి కూడా సమకూడుస్తుంది.

డిశంబరు 20న యిక్కడికి సమీపంలోని తిరుచానూరు రోడ్డులోని దేవస్థాన కళ్యాణమండపంలో మొదటిసారిగా సామూహిక వివాహాలు జరుగుతాయి. అవసరమున్నవారు ఈ నెల 30లోగా హిందూ ధర్మరక్షణ సంస్థ (తిరుపతి) కార్యదర్శిని సంప్రతించవచ్చు.

టి. వి. సినీమాలు కూడా పిల్లలకు హానికరమే

బెంగళూరు, నవంబరు 15:

సినిమాహాళ్ళు, దూరదర్శన్‌లలో చూపే చిత్రాలు పిల్లలకు మేలుకన్నా కీడే ఎక్కువ చేస్తాయని నాల్గవ అంతర్జాతీయ బాలల చలనచిత్రోత్సవాల డైరెక్టరు శ్రీ విరంజీవి సింగ్ అన్నారు. ఈ ఉత్సవాలు గురువారం ఇక్కడ ప్రారంభం అయినవాయి.

పిల్లల కోసం మంచి చిత్రాలు అవసరం అని, అంతేకాక వాటిని చూడటం పిల్లలకు అలవాటు చేయడం అంతకన్నా అవసరమని ఈ ఉత్సవాల సందర్భంగా విడుదలైన ప్రత్యేక బులెటిన్‌లో ఇచ్చిన సందేశంలో ఆయన అన్నారు.

సత్యజిత్‌రాయ్‌లాంటి సమర్థులుకాక, దేశంలో బాలల చలన చిత్రాలు ఎక్కువగా తీస్తోంది. భారత బాలల ఫిలిం సొసైటీ అని ఆయన అన్నారు. ఇక్కడ ఈ ఉత్సవాలలో చలనచిత్ర పరిక్రమ అత్యంత శ్రద్ధదూషణంతో బాలల చలన చిత్రాలు దేశంలో మరిన్ని తయారు కావాలనన్న ఆకాంక్షాన్ని ఆయన వ్యక్తంచేశారు.

ప్రఖ్యాత అగోళ కాప్రజ్ఞుడు డాక్టర్ జయంత్ విష్ణువార్లేకర్ రాసిన కథ ఆధారంగా నిర్మించిన "ధూమకేతు" చిత్ర ప్రదర్శనతో భారత బాలల చలన చిత్రోత్సవం ప్రారంభమైంది.

డా. వార్లేకర్‌ను, ఈ చిత్ర దర్శకుడు శ్రీ గోపాలకృష్ణను భారత బాలల చలనచిత్ర సంఘం అధ్యక్షుడు శ్రీ అమోల్ పాల్లేకర్ పరిచయం చేసినప్పుడు ఈ ఉత్సవాలలో పాల్గొంటున్న దేశ విదేశాల బాలల ప్రతినిధులు హర్షధ్వానాలు చేశారు. ఈ చిత్రాన్ని బాలల చలన చిత్ర సంఘం నిర్మించింది.

ఉత్సవ నిర్వహకులు 9 మంది పిల్లలతో న్యాయనిర్ణేతల సంఘాన్ని ఒక దానిని ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. పుదుచ్చేరికిచెందిన 12ఏళ్ళ బాలిక ఈ సంఘం అధ్యక్షురాలుగా వ్యవహరిస్తుంది. అత్యుత్తమ బాలల చలన చిత్రాన్ని ఈ సంఘం ఎంపిక చేస్తుంది. ఇలా ఎంపికఅయిన చిత్రానికి బంగారు వలకాన్ని అవార్డుగా బహూకరిస్తారు.

బిల్లింగ్స్ ఫిలింకాంప్లెక్స్‌ఒకదానిని బాలల చలన చిత్ర సంఘం నిర్మిస్తుందని, దీనికి రు. 1 కోట్లు ఖర్చు అవుతుందని ఆ సంఘం కార్యవర్గ సభ్యుడు శ్రీ టి. ఎస్. నరసింహన్ అన్నారు.

వెల్ సప్లేమేన్ సినీపుణుల సలహాతో దీని నిర్మించాలను కుంటున్నామన్నారు.

ఈ కాంప్లెక్సులో కార్టూన్‌చిత్రాలు ఏనిమేషన్, పప్పెట్, టి.వి.స్టుడియో, తదితర చిత్రాలు నిర్మించేందుకు సౌకర్యాలు ఉంటాయని, దక్షిణ ఆసియాలో ఇలాంటి కాంప్లెక్స్ ఇదొక్కటే కాగలదనిఅయినవిలేఖరులకుచెప్పారు.

ఈ సంఘంవద్ద మూడుకోట్ల రూపాయలే ఉన్నా యునెస్కో, కేంద్ర ఐక్యరాజ్య సమితి సంస్థలనుంచి మేచింగ్ గ్రాంటు లభించగలదని ఆశిస్తున్నారని ఆయన అన్నారు.

గృహ నిర్మాణానికి పి.ఎఫ్.డబ్బు: జీతం పరిమితి పెంపు

న్యూఢిల్లి, నవంబర్ 15

గృహనిర్మాణానికి లేదా స్థలం కొనుగోలుకు ప్రొవిడెంట్‌ఫండ్ నుండి డబ్బు తీసుకోవడానికి ఉద్యోగుల జీతం పరిమితిని నెలకు రు. 1100 నుండి రు. 2500కు పెంచినట్టు అధికార ప్రకటన పేర్కొంది.

ప్రస్తుతం 24నెలల జీతానికి సమానమైన మొత్తంవరకు పి.ఎఫ్.నుండి తీసుకోవచ్చును. ఆ పరిమితిని ఇప్పుడు 36నెలల జీతానికి పెంచారు.

ఇంతవరకు మూలవేతనం కరువు భత్యం కలిపి నెలకు రు. 1100 అంతకు లోపు జీతంఉన్న ఉద్యోగులకు మాత్రమే పి.ఎఫ్.నుండి డబ్బు తీసుకునే వీలుండేది అధీ 24నెలల జీతానికి మించరాదు.

ఇప్పుడు గృహ నిర్మాణానికి లేదా స్థలం కొనుగోలుకు ఉద్యోగుల ప్రొవిడెంట్ ఫండ్ నుండి డబ్బు తీసుకోవడానికి నెలకు రూ. 2500 జీతం కల ఉద్యోగులు అర్హులని అధికార ప్రకటన తెల్పింది. వారు తీసుకునే మొత్తం డబ్బు మూల వేతనం, కరువు భత్యం కలిపి 36 నెలల జీతాన్ని మించరాదు.

36నెలలజీతం లేదా ఇల్లు కట్టడానికి, ఇల్లుకాని స్థలంకాని కొనడానికయ్యే వాటి అసలు బరీదు ప్రొవిడెంటుఫండ్‌లో ఉద్యోగుల వంతు డబ్బు యాజమానులు చెల్లించినడబ్బు వడ్డీ అన్నికలిపి ఉద్యోగున పేరిట ఉన్న డబ్బులో వీటిలో ఏది తక్కువైతే అది చెల్లింపబడుతుందని అధికార ప్రకటన తెల్పింది.

ఆర్థిక మంత్రి శ్రీ వి. పి. సింగ్ ఇందు నిమిత్తం ఆదాయం పన్ను నిబంధనలలో తగు సవరణలు చేయవలసిందిగా ఆర్థిక మంత్రిత్వశాఖను అడిగిందట.

శ్రీ రాయలసీమ పేపర్ మిల్లులోని శుద్ధిచేసిన కలుషిత నీటిని చెట్లు పెంచుటకు, వ్యవసాయ అభివృద్ధికి, పత్రికా ప్రతినిధుల సమక్షంలో పొలమునకు నీటిని వదులుచున్న అలంపూర్ శాసన సభ్యుడు శ్రీ రవీంద్రరెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీ సోమన్న మొదలగువారు కూడా ఈ ఫోటోలో వున్నారు.

పేపరుమిల్లు కలుషితనీరు హానికరం కాదు: శాసన సభ్యుని ప్రకటన

కర్నూలు, నవంబరు 16

కర్నూలులోని శ్రీ రాయలసీమ పేపరు మిల్లు నుండి వెలువడే కలుషిత నీటిని మిల్లు యాజమాన్యం ఒకకోటి రూపాయల వ్యయంతో అధునాతన యంత్రాలు అమర్చి ఆ కలుషితనీటిని శుద్ధిచేసి తిరిగి నుంచి నీటిగా విడుదల చేస్తున్నారని ఈ పేరు పొలాల అభివృద్ధి, చెట్లపెంపకాలకు బాగా వుపయోగపడుతోందని, ఈ నీటివల్ల ప్రజలకుగాని, పశువులకుగాని, ఎలాంటి హాని లేదని ఆలంపూర్ శాసన సభ్యుడు డాక్టర్ రవీంద్రరెడ్డి వివరించారు.

శ్రీ వెంకటేశ్ మాట్లాడుతూ, చుట్టు పక్కల వున్న గ్రామాలవారికి మంచి నీటి వసతాలు, రోడ్లు నిర్మించడం జరిగింది. ఇంకా అభివృద్ధికి తోడ్పడగలమని వాడు హామీ ఇచ్చాడు. శాసన సభ్యులు శ్రీ రవీంద్రారెడ్డి యాజమాన్యం ప్రజలు కూడా ఇదే అభిప్రాయంలో వుందే వారని ప్రస్తుతం, ఫ్యాక్టరీ వారు ఏర్పాటు చేసిన ఈ కలుషిత నీటి శుద్ధి యంత్రాలను స్వయంగా చూసిన తర్వాత ఈ అభిప్రాయం తొలగిపోయి నట్లు ఆయన చెప్పారు.

మిల్లు జనరల్ మేనేజర్ శ్రీటి.జి.వెంకటేశ్ సభకు అధ్యక్షత వహించారు, మిల్లు టెక్నికల్ మేనేజర్ శ్రీ పాండురంగా స్వాగతం చెప్పారు. ఆటమిక్ మేనేజరు శ్రీ లక్ష్మీకాంతం ఫ్యాక్టరీవారు చేపట్టిన చెట్ల పెంపకం పథకాలు వివరించారు.

ఈ శుద్ధిచేసిన నీటిని తుంగభద్ర నదిలోకి వదిలడం వల్ల పేరు మిల్లుకు దిగువ వున్న గ్రామ ప్రజలకు ఈ నీరు హాని తలిగించేదిగా కానిచేయడమైనది, ప్రజలు తమ నీళ్ళు కలుషితమైనట్లు గుర్తించినట్లయితే ఫ్యాక్టరీ వారు ఏర్పాటు చేసిన ఇలాంటి బృహత్ పథకాలను గురించి కొనియాడారు.

ఈ ఫ్యాక్టరీ వచ్చిన తర్వాత వారి వెనుకబడిన ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందినదని పేర్కొన్నారు.

ఆ తర్వాత ఫ్యాక్టరీ వారిచే పెంచబడు చెట్లనాటేకార్యక్రమానికి శ్రీరవీంద్ర రెడ్డి పత్రికా విలేకరుల సమక్షంలో శుద్ధి చేసిన నీటిని వదిలారు. ప్రస్తుతం వంద ఎకరాలలో ఈ పథకం చేపట్టామని, రాబోవుకాలంలో మరో 4 వందల ఎకరాలలో ఈ కార్యక్రమం చేపట్టగలమని శ్రీ వెంకటేశ్ సభలో తెలిపారు.

ఫ్యాక్టరీ చుట్టూ చెట్లు నాటే కార్యక్రమం చేపట్టడం వలన ఫ్యాక్టరీ నుండి వెలువడే కాలుష్యాన్ని కూడా హరించి మంచిగాలి విడుదల చేయగలదని వారు వెల్లడించారు. (వి)

ఎ. సి. బి. వలలో డిప్యూటీ డైరెక్టర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 15

పశ్చిమ గోదావరి జిల్లాలోని ఆక్రమంగా ఇసుకను తరలించడానికి ఒక వ్యక్తినుండి లంచం పుచ్చుకొని అనుమతించిన గనులు-భూగర్భజలవనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ అవినీతి నిరోధక అధికారులు సమ్మిన వలలో చిక్కుకున్నాడు.

కాకినాడలో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న నిమ్మగెడ్డ లక్ష్మీనారాయణ తుమ్మరపుడుగుపాలెంకు చెందిన వ్యక్తి నుండి రు. 2000 లంచం పుచ్చుకున్నప్పుడు అవినీతి నిరోధకశాఖ అరెస్టు చేసింది. తర్వాత స్వంత పూచీకత్తుపై అయన్ని విడుదల చేయటం జరిగింది. దర్యాప్తు కొనసాగేదాకా అయన్ని సస్పెన్షన్‌లో వుంచాల్సిందిగా ఎ.సి.బి. డైరెక్టర్ ప్రభుత్వాన్ని కోరారు.

ఇది ఇలా వుండగా కరీంనగర్ జిల్లాలోని ధర్మపురి పోలీసుస్టేషన్‌కు చెందిన హెడ్‌కానిస్టేబుల్ బాలిరెడ్డి కూడా లంచం పుచ్చుకోవటంలో తమ సిబ్బంది పట్టుపడినందనిఅవినీతినిరోధకశాఖ డైరెక్టర్ తెలిపాడు.

ఒక క్రిమినల్ కేసు నుండి తప్పించటానికిగాను ఈహెడ్‌కానిస్టేబుల్ గొరిపాల పేట గ్రామానికి చెందిన లింగయ్య అనే వ్యక్తి నుండి వెయ్యిరూపాయలు లంచం తీసుకున్నాడని తమకాశ సిబ్బంది వెంటనే ఈ సొమ్ముతో కాకుండా అతని ఇంట్లో అక్రమంగా వున్న రు. 38,025లను కూడా స్వాధీనం చేసుకున్నారని డైరెక్టర్ పేర్కొన్నారు.

డిసెంబర్ 31లోగా డి.బి.ఆర్. మిల్లు పునః ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 15:

1984 మార్చి 28 న మూత బడిన హైదరాబాదులోని డి. బి. ఆర్. మిల్లును వచ్చే నెలాఖరులోగా పునఃప్రారంభిస్తున్నట్లు కార్మికశాఖమంత్రి శ్రీ పి. ఇంద్రారెడ్డి వెల్లడించారు.

దివాన్‌బహదూర్ రామ్ గోపాల్ మిర్చీస్ మెహర్బా అర్స్‌లిమిటెడ్ అన్నదాన్ని అధ్యక్షులు శ్రీఎన్. కృష్ణంరాజు స్వీకరించి తిరిగి తెరవి నడిపేందుకు నిర్ణయించినట్లు శ్రీ ఇంద్రారెడ్డి శుక్రవారం ఇక్కడ ప్రతికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పాడు.

ఈ మిల్లును పునరుద్ధరించి, అదనపీకరించేందుకు రు. 1 కోట్లు వ్యయం అవుతుందనీ, ఈ మొత్తంలో రు. 2 కోట్లు శ్రీ కృష్ణంరాజు తన వాటాగా ఇస్తారనీ, రు. 4.70 కోట్లు కేంద్ర ఆర్థిక సంస్థలు రుణాలుగా ఇస్తాయనీ, ఈ మిల్లు లోని విద్యుదుత్పాదక యంత్రాలను ఉమ్మడం ద్వారా రు. 50 లక్షలు రాగలవని శ్రీ ఇంద్రారెడ్డి వెల్లడించారు.

డి.బి.ఆర్. మిల్లును పునరుద్ధరిస్తున్న శ్రీ కృష్ణంరాజు, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.ఎల్. సంజీవరెడ్డి కూడా పత్రికా ప్రతినిధుల సమావేశానికి హాజరయ్యారు.

డి. బి. ఆర్. మిల్లులో మొత్తం 2291 మంది కార్మికులు పని చేస్తున్నారు. వారిలో 1492 మంది శాశ్వత కార్మికులు కాగా, 728 మంది బదిలీలని, 76 మంది కాంట్రాక్టుపద్ధతిలో పనిచేస్తున్నారని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

ఈ కార్మికులలో చెప్పా మందిని తిరిగి ఉద్యోగాలలోకి తీసుకొంటామనీ, మిగతా వారికి డిసెంబర్ నెలాఖరులోగా రు. 46 లక్షల వరకు వేతన బకాయిలు చెల్లిస్తామని శ్రీ కృష్ణంరాజు తెలిపారు.

మిల్లు మూత బడిన కాలానికి జీతాలను పదులు కొనేందుకు కార్మికులు అంగీకరించారని అయన చెప్పారు.

ఈ మిల్లులో వేత విభాగాన్ని మూసివేస్తున్నట్లు అయన చెప్పారు. ఈ మిల్లులోగల 34వేల కిడుగుళ్ళలో 22వేల కిడుగుళ్ళ మార్చవలసి ఉన్నదని శ్రీ రాజా వివరించారు.

ఈ మిల్లును తిరిగి ప్రారంభించేందుకు రిజర్వుబ్యాంకు ఇతర బ్యాంకుల నుండి రుణం ఇప్పించేందుకు కృషిచేసిన కేంద్ర కార్మిక మంత్రి శ్రీ టి.అంజయ్యకు రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ బాంకుల అధికారులకు కూడా కార్మికమంత్రి కృతజ్ఞతలు చెప్పారు.

ఈ మిల్లు ప్రారంభానికి కృషిచేస్తుండంలో ప్రోత్సహించిన ముఖ్యమంత్రి శ్రీ రామారావుకు, రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ బాంకుల అధికారులకు కూడా కార్మికమంత్రి కృతజ్ఞతలు చెప్పారు.

వెస్టిండీస్ గెలుపు

షార్జా, నవంబరు 15:

ఇక్కడ మూడుదేశాలమధ్య జరుగుతున్న రోథమన్స్‌కప్ క్రికెట్ టోర్నమెంటులోని మొదటి లీగ్‌మ్యాచ్‌లో వెస్టిండీస్ జట్టు పాకిస్తాన్‌జట్టును 4 వికెట్ల తేడాతో ఓడించింది.

వెస్టిండీస్ ఓపెనర్ రిచీ రిచర్డ్‌సన్ 99 పరుగులతో నాట్‌కాకుండా ఉన్నాడు.

స్కోరు వివరాలు: పాకిస్తాన్ 4 వికెట్ల నష్టానికి 196 పరుగులు, వెస్టిండీస్ 8 వికెట్ల నష్టానికి 199 పరుగులు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, నవంబరు 15:

హైదరాబాదు మార్కెట్‌లో ధరలు ఈ విధంగా వున్నాయి:

నిత్యావసరాలు:	
మసూరి పొట్టి	రు. 380-00
కొత్తది	రు.
హంస కొత్తది	రు. 270-00
తొవ్వుడు తెల్లది	రు 220-00
పచ్చది	రు. 145-00
మొర్కు తొవ్వుడులోకల్	రు. 150-00
రాగులు	రు. 130-00
పల్లీలు	రు. 140-00
గోధుమలు:	
జస్టీ	రు. 370-00
పర్వతి	రు. 225-00
ఎండుమిరప పన్నువి	రు. 1200-00
పసుపు కొమ్ములు	
గోట్టిది	రు. 1500-00
పొడుగుది	రు. 1150-00
ఉల్లిపాయలు	రు. 130-00
దనియాలు	రు 860-00
వింటపచ్చ	రు. 950-00
నెల్లం	
అనకాపల్లి రకం	రు. 440-00
విజయవాడ	రు. 380-00
మిరగాయలు 10 శేరల చొ	
మిరపకాయలు:	
బంగారదుంపలు	రు. 17-00
బమాలీలు	రు. 25-00
బెండకాయలు	రు. 20-00
వంకాయలు	రు. 12-00
పచ్చిమిర్చి	రు. 10-00
పట్టిమండి:	
బంగారదుంపలు	రు. 17-00
బమాలీలు	రు. 22-50
బెండకాయలు	రు. 17-50
వంకాయలు	రు. 11-50
పచ్చిమిర్చి	రు. 12-50
హిస్సాంగంజ్:	
బంగారదుంపలు	రు. 17-00
బమాలీలు	రు. 22-00
బెండకాయలు	రు. 15-00
వంకాయలు	రు. 18-00
పచ్చిమిర్చి	రు. 16-00
పండ్లమార్కెట్ ధరలు	
ఆరటి (పచ్చది) గెల	రు. 32-00
మోసంబి పండు	రు. 80-00
నిమ్మకాయ	రు. 40-00
యాపిల్ (100కి)	
మహారాజా	రు. 60-00
రాయల్ డెలిషియస్	రు. 120-00
రాయల్ సిమ్లా	రు. 60-00
ద్రాక్ష కిలో	
అనాబ్‌షాహి	కె. జి. రు. 6-00
కాలాషాహి	రు. 5-00

వెండి, బంగారు ధరలు

బొంబాయి, నవంబరు 15:

వెండి ఆరంభధర	రు. 3889-00
ముగింపు ధర	రు. 3892-00
స్టాండర్డు బంగారం	రు. 2150-00
ముగింపు ధర	రు. 2150-00
22 కారట్లబంగారం	రు. 1971-00
ముగింపు ధర	రు. 1971-00

రష్యా సూచనకు అమెరికా తిరస్కృతి

వాషింగ్టన్, నవంబరు 15

వచ్చేవారం జెనీవాలో జరుగనున్న రీగన్-గార్బచేవ్ సమావేశానికి ముందు గట్టి నమ్మకానికి చిహ్నంగా భూతలం నుండి ప్రయోగించే కీలక బోడిక్షిపణుల నిల్వలను రెండు దేశాలు తగ్గించాలన్న రష్యా ప్రతిపాదనను అమెరికా తిరస్కరించింది.

రెండు దేశాలు చెరి 200 మొదలు కొని 800 దాకా బందాంతర వేదులను నిల్వల నుండి తీసివేయాలని రష్యా ప్రతిపాదించిందని "వాషింగ్టన్ పోస్టు" పత్రిక వెల్లడించింది.

ఈ ప్రతిపాదనను రష్యా గత అక్టోబర్‌లో జెనీవాలో జరిగిన సంప్రతింపులలో రహస్యంగా ప్రతిపాదించింది. మళ్లీ గతవారం అమెరికా బిదేశాంగ మంత్రి శ్రీ షుల్జ్ మాస్కో సందర్శించినప్పుడు కూడా ఈ ప్రతిపాదన చేయబడింది. అయితే రష్యా చేసిన ఈ ప్రతిపాదన అమెరికా పెడుతున్న "సుస్థిరత్వ సమస్య" పరతులను తీర్చజాలదని. అధ్యక్ష భవనం ప్రతినిధి శ్రీ లారీ స్పీక్స్ అన్నాడు.

వచ్చే మంగళవారం లేదా బుధవారం అరేండ్లలో మొదటి సారిగా జెనీవాలో జరిగే అధినాయక సమావేశం అణ్వస్త్రాల గురించి చర్చలలో పాల్గొనే ఉభయ దేశాల ప్రతినిధులకు మార్గదర్శక సూత్రాలను నిర్ణయించవచ్చునని శ్రీ షుల్జ్ విలేకరులకు చెప్పాడు.

రసాయనిక అయుధాల వ్యాప్తిని అరికట్టడంలోను. సాంస్కృతిక ఒప్పందం విషయంలోను ఉభయ దేశాలు సహకారం పైపుగా ముందుకు పోతున్నాయని అమెరికా ప్రభుత్వాధికారులు అన్నారు.

కొత్త చక్కెరవిధానం: రైతుల అసంతృప్తి

హైదరాబాదు, నవంబరు 15:

కేంద్రం ప్రకటించిన కొత్త చక్కెర విధానం చెరకు రైతులకుఆమోదయోగ్యం కాదని రాష్ట్ర చెరకు పండించే రైతుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. నారాయణ రెడ్డి అన్నారు. చెరకుకు నిర్ణయించిన కనీస ధర పూర్తిగా నిరుత్సాహజనకంగా ఉందని ఆయన అన్నాడు.

అయితే చక్కెర పరిశ్రమకు సంబంధించినంత వరకు ఆ విధానం బాగానే వుందని అయన ఒక ప్రకటనలో తెలియచేశాడు. చెరకు చక్కెర ధరపెంచాలని, చెరకు క్రింద ఇచ్చేచక్కెరనిష్పత్తి తగ్గించాలని చక్కెర పరిశ్రమల వాడుదారులు కాలంగా కోరుతున్నారని, ఇప్పుడు ఆ రెండూ వీరికి లభించాయని, కాని చక్కెర నిష్పత్తి 65 నుండి 55 కాకానికి ప్రభుత్వం తగ్గించిందని అన్నాడు.

అయితే చెరకురైతులకు అదిదంగా ఏమీ జరగలేదని, చెరకు కనీస ధర పెంచుదల నామమాత్రమేనని రైతులు అనుకున్న దానికంటే చాలా తక్కువని శ్రీ రెడ్డి అన్నాడు.

బహిరంగ విపణిలో అమ్మకానికి విడుదల చేసే చక్కెర కోటాపెంచు, చక్కెరకు రెండు ధరల విధానం చక్కెర ఫ్యాక్టరీలు రైతులకు సరసమైన కనీస ధర చెల్లించడానికే అని అన్నాడు. కనుక 8.5 శాతం చక్కెర లభించేధర అన్నుకు రు. 250గా ఉండాలన్న రాష్ట్ర ప్రభుత్వం సలహామేరకు రైతులకు ఆ ధరలభించేట్లు చూడాలని రాష్ట్రప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశాడు.

లాయర్ అకస్మాత్తు అరెస్టు: న్యాయవాదుల నిరసన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 15

పోలీసులు ఒక లాయర్‌ను అక్రమంగా నిర్బంధంలో ఉంచినందుకు నిరసనగా ఇక్కడి న్యాయవాదులు శుక్రవారం కోర్టు విధులను బహిష్కరించారు.

గుంటూరుకు చెందిన లాయర్ శ్రీ సామ్యూల్‌జాన్సన్ తన క్లయింట్ మూడోటౌన్ పోలీసుస్టేషన్లో అక్రమంగా నిర్బంధించి ఉంచారనే విషయంపై విచారించడానికి వెళ్ళినప్పుడు లాయర్‌ను కూడా పోలీసులు అక్రమంగా బంధించారని అరోపిస్తూ న్యాయవాదుల సంఘం పోలీసుల తర్యను బందించింది.

అ క్లయింట్‌కు అంతకు ముందే 4వ అదనపు మ్యాడిస్ట్రేట్ 14న బెయిల్ మంజూరు చేశాడు. కాని అదే రోజున కోర్టు అవరణలోనే పోలీసులు తిరిగి అతనిని నిర్బంధం లోనికి తీసుకున్నారని న్యాయవాదుల సంఘం తెలియచేసింది.

ఈ తర్యను నిరసిస్తూ న్యాయవాదుల సంఘం కొన్ని తీర్మానాలు చేసింది. ఈ తీర్మానం ప్రభుత్వ రాష్ట్ర బార్ కౌన్సిల్‌కూ, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికీ, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కూ, గవర్నర్‌కూ పంపారు.

విజయవాడలోని న్యాయాధికారులకూ, బందరు ప్రిన్సిపల్ జడ్జికీ, గుంటూరు న్యాయవాదుల సంఘానికి కూడా ఇక్కడి సంఘం తమ తీర్మానాలను పంపింది.

న్యాయవాదిని తక్షణం విడుదల చేయాలనీ, అతనిని అక్రమంగా నిర్బంధించిన పోలీసులపై తర్య తీసుకోవాలనీ ఈ సంఘం విజయవాడ అర్బన్ ఎస్. పి. ని కోరింది.

పోలీసుల బధనం

"మరో కేసుకు సంబంధించి కొంత సమాచారం కావలసి అ క్లయింట్ (పైన చెప్పిన)ను స్టేషన్‌కు రావలసిందిగా కోరాం, అతను శ్రీ సామ్యూల్‌జాన్సన్ స్థలం: ఆర్. డి. ఎ. ఎస్, కార్యాలయం, విజయవాడ అర్బన్ ఎస్. పి. ని కోరింది.

సమావేశాలు

అం. ప్ర. పౌర హక్కుల ప్రజా సంఘం వదన్సు: ప్రారంభసభలు; శ్రీ విజయ కుమార్ సిన్హా, అధ్యక్షులు; ఆచార్య పై.పి. విశ్వేర్, ఉపన్యాసకులు: కె. జి. కన్నబిరాన్.

సమయం: ఉదయం 10 గం. స్థలం: ఆర్. డి. ఎ. ఎస్, కార్యాలయం, విజయవాడ.

ప్రధానిచే మరో హెచ్.యం.టి. ఫ్యాక్టరీ ప్రారంభం

రాణీబాగ్ (యు.పి) నవంబరు 15

పారిశ్రామికరంగా వెనుకబడిన ఈ ప్రాంతంలో హిందూస్తాన్ మెషీన్‌టూల్స్ (హెచ్.యం.టి) అయిదవ వాచ్‌ఫ్యాక్టరీకి ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు. కొండ ప్రాంతాల్లో ప్రభుత్వరంగ సంస్థలు మరిన్ని విభాగాలు ప్రారంభించాలని ప్రధాని ఈ సందర్భంగా కోరారు.

రాణీబాగ్ నైనిటాల్ జిల్లాలో వుంది 45కోట్లరూపాయలు వ్యయంతో ఈ ఫాక్టరీ నెలకొల్పారు. కొండప్రాంతాలలో వాణిజ్య తయారీ విభాగాల అమలుపరిశ్రమలు నెలకొల్పాలని ప్రధాని సూచించారు. కొండ ప్రాంతాల్లో పరిశ్రమలు స్థాపించి ఉపాధి అవకాశాలు పెంచడం తమ ప్రభుత్వ ఉద్దేశ్యమని ఆయన అన్నారు.

రాణిబాగ్ ఫాక్టరీలో ఏడాదికి అయిదు లక్షల వాచీ విడి భాగాలు ఉత్పత్తి అవుతాయి. 87-88 సంవత్సరానికి ఇది 20 లక్షలకు పెరుగుతుంది.

డిసెంబర్ 16న సిపిఎం(ఐ) కార్యవర్గ సమావేశంలో ప్రధాని ప్రసంగం

న్యూఢిల్లి, నవంబర్ 15

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ శనివారం నాడు పార్లమెంటు భవనంలో కాంగ్రెసు (ఐ) పార్టీ పార్లమెంటరీ కార్యవర్గ సమావేశంలో ప్రసంగిస్తారు.

నవంబరు 18నుండి పార్లమెంటు సమావేశాలు జరుగుతాయి. ఆ సమావేశంలో ప్రస్తావనకు రాగల అంశాలను గురించి కార్యవర్గం చర్చిస్తుందని సిపిఎం(ఐ) కార్యదర్శి శ్రీ హెచ్.కె.ఎస్ చెప్పాడు.

సామూహిక ఆత్మహత్య

మంగుళూరు, నవంబరు, 15

ఒకే కుటుంబానికి చెందిన అయిదుగురు అడపిల్లలు పదహారేళ్ళ కుర్రవాడు ఇక్కడికి సమీపంలోని పనంబూరులో సముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు.

ఈ అడిగురు ఒకే బాయిలో తమ చేతులు కట్టివేసుకున్నారు. వారు కు మరో రెండు మృతులు వున్నందున మరో ఇద్దరు కూడా వీరితోపాటు ఆత్మహత్యకు పాల్పడి వుండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

26 న శ్రీశైలంలో తెప్పోత్సవం

హైదరాబాద్, నవంబర్ 15

కార్తీకమాసం ఉత్సవాల సందర్భంగా నవంబర్ 26న కర్నూలుజిల్లా శ్రీశైలంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయ సమీపంలో లింగాల గట్టువద్ద కృష్ణానదిలో మొట్టమొదటిసారిగా తెప్పోత్సవం నిర్వహించ బడుతున్నది.

తెప్పను పెద్ద హంస ఆకారంలో తయారుచేస్తారు. దానిని అందంగా, విద్యుద్దీపాలతో అలంకరిస్తారు.

ఈ ఏడాది తెప్పలో శ్రీమతి వేదవతి ప్రభాకరరావు భక్తిగీతాలు పాడతారు. కుమారి బి.ఎల్. శారద నృత్య ప్రదర్శన ఇస్తారు. అదే రోజున గుడిలో కార్తీక దీపోత్సవం జరుగుతుంది.

ఆలయ అధికారులు ఈనెల 17 నుండి దీపం నుండి 10 వరకు అనేక ఉపన్యాసాలు, హరికథలు, ఇతర కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

శ్రీశైలం దేవస్థానం ఆధ్వర్యంలో 17న శేషేన తెలుగు రూపకం "శైలాద పాహి శ్రీ" ప్రదర్శించబడుతుంది. దీనిలో శ్రీ కె. వెంకట శివయ్య, డాక్టర్ ధారా రామనాథశాస్త్రి, రాజన్నకవి, శశాధాని సి. సుబ్బన్న, డాక్టర్ కె. మహతి శంకర్ వంటి రాష్ట్రంలోని పాహి ప్రముఖులు పాల్గొంటారు.

పనిచేసేహక్కు ప్రాథమికహక్కు కావాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 16:

పనిచేసే హక్కును ప్రాథమిక హక్కుల్లో భాగంగా చేర్చాలని, భారతీయ యువమోర్చా అధ్యక్షుడు శ్రీ సత్యదేవ్‌సింగ్ శుక్రవారం ఉపయోగ ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ డిమాండ్ చేశారు.

ప్రణాళిక లేకుండా పెట్టుబడులవల్ల మానవ వనరుల వినియోగం పెరగడం లేదని, ఉపాధి అవకాశాలు పెరగడంలేదని అయన అన్నాడు. 7వ ప్రణాళికలో పబ్లిక్ రంగం అభివృద్ధికి కేటాయించిన రు. 80 వేల కోట్లు దుబారా కాగలదని. అందువల్ల ఉపాధి అవకాశాలు పెరగకోవని అయన హెచ్చరించారు.

పనిచేసే హక్కును ప్రాథమిక హక్కుల్లో చేర్చి, దశలవారీగా 15 ఏళ్ళలో అందరికీ ఉపాధి కల్పనకు పర్యాలు గైకొనాలని శ్రీ సింగ్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం లోని విద్యోగ సమస్య గురించి పరిశీలిస్తే దేవటినుండి జరిగే భారతీయ యువమోర్చా సమావేశంలో చర్చించడ మనుకుంటున్నట్లు అయన అన్నారు.

మన దేశంలో వ్యవసాయం ప్రధాన పరిశ్రమ అనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించకపోవడం కొనసాగితే దేశ సాయిభివృద్ధి ఎక్కువ మందికి ఉపయోగపడదని అయన అన్నారు. దే

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీ శాఖ

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ కార్యాలయం,
నిజామాబాదు

Rc. No. 6535/N6-85 తేది. 4-11-1985

టెండరు నోటీసు

1) నిజామాబాదు, కామారెడ్డిలలోని డివిజనల్ ఫారెస్టు ఆఫీసులకు మరియు పోచల్ ఫారెస్ట్రీ నిజామాబాదునకు ఈ దిగువ తెల్పిన సైజులు మరియు గేజుల ప్రకారం పాలిథిన్ సంచులు ప్రాసెసింగ్ చేసి, తయారుచేసి, సప్లయి చేయుటకుగాను పాలిథిన్ సంచుల తయారీదారులైనట్టి చిన్నతరహా పరిశ్రమగా రిజిష్టరైవున్న సంస్థల నుండి టెండర్లు కోరబడుచున్నవి. ప్రాసెస్ చేయవలసిన మరియు తయారుచేయవలసిన సుమారు పరిమాణం 24.0 మె. టన్నులు. ఇది గిగ్గవద్దు లేదా పెరగవచ్చు. పాలీ గ్రాన్యూల్స్ (Poly granules) అయా డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్లిచే సప్లయి చేయబడును. ప్రాసెస్ చేయవలసిన మరియు తయారు చేయవలసిన తక్కువ మందంగల పాలిథిన్ సంచుల సుమారు పరిమాణం ఈ దిగువ ఇవ్వబడింది.

	సైజు	గేజు	పరిమాణం
1)	7" × 4"	150	15.0 మె. టన్నులు
2)	9" × 5"	200	8.0 "
3)	18" × 12"	400	1.0 "

ప్రాసెస్ చేయబడి, తయారుచేయబడిన సంచులకు క్రింది భాగాన రెండు రంధ్రముల వంచ్ చేయబడి వుండాలి.

2) సంచుల ప్రాసెసింగ్ మరియు తయారీకు కే.జి. ఒక్కంటికి రేటు తెలపాలి. ఇందులో అన్ని మంకిములు మరియు సప్లయి చేరి వుండాలి. డిపార్టుమెంటు గ్రాన్యూల్స్ (granules) సప్లయి చేస్తుంది గనుక ఉత్పత్తి దారునకు ఉత్పత్తి ఖర్చు మాత్రమే చెల్లింపబడుతుంది.

3) తక్కువ మందంగల పాలిథిన్ సంచుల సుమారు పరిమాణం ప్రతి సైజుకు కే.జి. ఒక్కంటికి ఈ దిగువ ఇవ్వబడినాయి. 5% వరకు మాత్రమే టాలరెన్సు అంగీకరింపబడుతుంది.

బిడ్డింగ్ నెం. 1 — 786 నెంబర్లు (పాలిథిన్ సంచులు)
బిడ్డింగ్ నెం. 2 — 366 నెంబర్లు (-డిటో-)
బిడ్డింగ్ నెం. 3 — 38 నెంబర్లు (-డిటో-)

4) కోట్ చేసిన రేట్లుపైన వరకు నెం. 1లో తెలియజేసిన స్పెసిఫికేషన్ ప్రకారం పాలిథిన్ సంచులు ప్రాసెస్ చేసి తయారుచేసి ఇచ్చుటకు మాత్రమే వుండాలి.

5) ప్రతి టెండరుతోపాటు ధరావతు సొమ్ము క్రింద రు. 500/-లకు (ఐదు వందల రూపాయలు మాత్రమే) డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, నిజామాబాదు పేర్న ఏదేని షెడ్యూల్డ్ బ్యాంకుపై పొంది జతపరచవలెను.

6) టెండర్లు ఈ క్రింది సంతకందారునికి 21-11-1985 నాడు సా. 4 వరకు లేదా అంతకుముందుగా చేరాలి. టెండర్లు రి. 21-11-1986 సా. 4-15 గం.లకు ఈ క్రింది సంతకందారునిచేగాని లేదా వారి తరపున అధికారమివ్వబడిన ఏ ఇతర అధికారిచేగాని తెరవబడును.

7) అంగీకరించబడిన టెండరుదారుడు అగ్రిమెంటు కుదుర్చుకొని టెండరు నోటీసు యొక్క నెం. 1లో తెలియజేసివున్న డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్లలో తెలియజేయబడు విధంగా పాలిథిన్ సంచులను తయారుచేయుటం ప్రారంభించాలి.

8) అమోదింపబడిన సంస్థ సెక్యూరిటీ డిపాజిట్ క్రింద రు. 5,000/- (ఐదువేల రూపాయలు మాత్రం)ను అయా డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ పేర్న డిపాజిట్ చేయాలి. ఇది సంచుల తయారీ పని పూర్తి అయిన పిదప విడుదల చేయబడుతుంది.

9) అవసరమైన సంచులు తయారుచేయబడి అవి తెరవకి అయ్యేంత వరకు అవి తయారుచేయబడు యూనిట్ వద్ద డిపార్టుమెంటుయొక్క నిర్బంధంలో ఒకర్ని అక్కడ పూర్తి కాలం వుండటానికి నియమించడం జరుగుతుంది. పాలిథిన్ సంచుల తయారీ విషయంలో పైన చెప్పబడి డిపార్టుమెంటు ఉద్యోగిచే ఇవ్వబడు సూచనలేమైనా వుంటే వాటిని సంస్థ పాటించవలసి వుంటుంది.

10) ఫ్యాక్టరీని మరియు దాని పూర్వచరిత్రను గురించి రికార్డులను డిపార్టుమెంట్ అధికారులు తనిఖీ చేస్తారు, తనిఖీ చేయడానికి వచ్చే అధికారికి సంస్థ అవసరమైన సహాయం కల్పించవలసి వుంటుంది.

11) డిపార్టుమెంటులో పాలిథిన్ గ్రాన్యూల్స్ ఫ్యాక్టరీ సైటు వద్ద తెరవరీ చేయబడుతాయి.

12) కోట్ చేసిన రేటు కేవలం తయారీ ఖర్చు (manufacturing cost)కు మాత్రమే సంబంధించినదై వుండాలి.

13) కావలసిన సంఖ్యలో సంచులు తయారయ్యేంతవరకు యూనిట్ కెపాసిటీ సంబంధిని వినియోగిస్తూ సంచుల తయారీ పని నిరవధికంగా జరుగుచూ వుండాలి.

14) తయారైన సంచులు డిపార్టుమెంటు కొలతల్నిబట్టి బ్యాచ్‌లవారీగా పని జరుగు స్థలం వద్ద తెరవరీ తీసుకోబడుతాయి.

15) సప్లయి చేయబడిన గ్రాన్యూల్స్ మాత్రమే వినియోగించబడేట్లు చూసుకొనేందుకై టెండరుదారుడు డిపార్టుమెంటు అధికారిని పని ప్రత్యక్షంగా తనిఖీ చేసుకోవడానికి అనుమతించాలి. సంచుల తయారీ పని పూర్తి అయ్యేంత కాలం పొడవునా తనిఖీ చేసుకోవడానికి సదుపాయం కల్పించాలి. తయారీ పన్నికలో లోపం జరగకుండా చూసుకోవడానికి ఇది అవసరం.

16) టెండరుదారుడు యూనిట్ యొక్క కెపాసిటీను మరియు టెండరు క్రింద ఇవ్వబడిన పనిని పూర్తి చేయడానికి ఎన్ని రోజులు పడుతుందో తెలియజేయాలి.

17) అగ్రిమెంటు సమయంలో చెల్లించిన సెక్యూరిటీ డిపాజిట్ కాకుండా సెక్యూరిటీగా పని విలువలో 10%నకు సమానమైన సొమ్ము లేదా బ్యాంకు మించిన సొమ్ము డిపార్టుమెంటులో వుంచుకోబడుతుంది.

18) కన్‌సైన్‌మెంట్ అందిన పిమ్మట అవి పరిశీలించిన పిదప అయా డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ చే చెక్కు ద్వారా గాని లేదా డిమాండు డ్రాఫ్టు ద్వారా గాని సొమ్ము చెల్లించబడుతుంది.

19) ఏ కారణములు తెలపకుండగానే ఏదేని టెండరు తిరస్కరించుటకు ఈ క్రింది సంతకందారు అధికారము రిజర్వ్ చేసుకొనివున్నారు.

20) టెండర్లలో అవరు చేసిన రేట్ల విషయంలో సంప్రదింపులు జరిపే హక్కు కూడా ఈ క్రింది సంతకందారు విజర్వ్ చేసుకొని వున్నారు.

21) అంగీకరించబడిన టెండరుదారుడు ఈ క్రింది సంతకందారునితో అగ్రిమెంటు కుదుర్చుకొనవలెను మరియు టెండరు నోటీసులోని నియమనిబంధనలకు టెండరుదారుడు కట్టుబడి వుండవలెను.

22) టెండరుయొక్క నిర్బంధనిబంధనలను మరియు అగ్రిమెంటు నియమ నిబంధనలను ఉల్లంఘించిన అనగా సొమ్ము చెల్లించకుండా వుండటం/ గ్రాన్యూల్స్ వగైరాల దుర్వినియోగం చేయడం జరిగిన కాంట్రాక్టు రద్దు చేయబడుతుంది. మరియు తయారీ పని ఇతర ఉత్పత్తిదారులకు అప్పగించబడుతుంది. వారి రేట్లలో కితం రేట్లలో ఏవైనా వ్యత్యాసాలు వస్తే అవి టెండరుదారుని నుండి రాబట్టుకోబడుతాయి. నిబంధనల ప్రకారం వారిపై తర్వ తీసుకోబడుతుంది.

23) స్పెసిఫికేషన్ల ప్రకారం సంచులు తయారుకానున్నను లేదా సొమ్మాగి సప్లయి విషయంలో అనవసరంగా జాప్యం జరిగినను ఏ దశలోనైనను కాంట్రాక్టును రద్దు చేయుటకు ఈ క్రింది సంతకందారునికి అధికారం గలదు.

(సం) టి. నారాయణస్వామి

DIPR No. 3267/Adl/C2/85 డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్

పత్తి రైతుల సమస్యకు మద్దతుగా వరంగల్‌లో నిర్వహించిన కిసాన్ ర్యాలీ.

పెన్న, తుంగభద్రలమీద ప్రాజెక్టులు కట్టండి

అలూరు నవంబరు 16

రాయలసీమ అంతటా తీవ్రకరువు పరిస్థితులు నెలకొన్నాయి. బక్కరైతులు వ్యవసాయకూలీలు వలస పోతున్నారు. మంచినీటి ఎద్దడి ఏర్పడింది. అయినా తెలుగుదేశం ప్రభుత్వం ఈ ప్రాంతం పడుతు విజారణ పనులు చేపట్టడంలో ఘోరంగా విఫలమైందని స్థానిక గెస్ హౌస్‌లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు శాసనసభ్యుడూ అయిన శ్రీ వై. రాజశేఖరరెడ్డి ఆరోపించాడు.

రాష్ట్రవ్యాప్తంగా కరువు విజారణ పనులకు అదనపుదండల కోట్లు అవసరమవుతాయి రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఐదు కోట్లు విడుదల చేసింది. ఇంత తక్కువ నిధులు ఏ మూలకూ చాలవు తుంగభద్ర ఎగువకాల్వను 1960లో చేపట్టారు. ఈ నాటికీ అది పూర్తికాలేదు. ప్రణాళికా సంఘం విడుదలచేసిన నిధులను సక్రమంగా వినియోగించలేదు. ఈ విషయాలన్నిటినీ సమగ్రంగా శాసనసభలో ప్రస్తావించకుండా అడ్డుతగిలారని శ్రీ రాజశేఖరరెడ్డి తెలిపాడు.

ఆలూరు తాలూకాలో 70శాతంపైగా పంటలు దెబ్బతిన్నాయి. కరువు నివారణ పథకం కింద హంద్రీనదిమీద అప్పరి దేవరకొండ రిజర్వాయర్లు నిర్మిస్తే ఆలూరు పత్తికొండ డోన్ తాలూకాలలో సుమారు లక్ష ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం ఏర్పడుతుంది. రాజోలిబండ కుడికాలువ మళ్ళింపు పథకం ద్వారా ఆదోని, ఆలూరు, పత్తికొండ తాలూకాలలో మరో లక్ష ఎకరాలు సాగవుతాయి. పెన్న, తుంగభద్ర నదులు ఇతర ఉపనదులమీద నీటిపారుదల మధ్య చిన్నతరహా ప్రాజెక్టులు కడితే రాయలసీమలో కరువు అనేటిదం వినబడదని శ్రీ రాజశేఖరరెడ్డి అభిప్రాయపడ్డాడు.

రాయలసీమను సస్యశ్యామలం చేయడానికి చేపట్ట వలసిన కార్యక్రమాల గురించి కాంగ్రెసు నాయకుడు వివరించాడు. శ్రీశైలం కుడికాల్వను ఒకవైపు గండికోట రిజర్వాయర్ వరకు పొడిగించాలి. మరోవైపు తుమ్మలూరు ద్వారా జుర్రవంక వరకు పొడిగించాలి. ఈ కాలువ ద్వారా కడపజిల్లా మద్దనూరు, కమలాపురం, కడప, రాజంపేట, కోడూరు, తాలూకాలకు నీళ్లందుతాయి. పగరి, నారాయణసరం తాలూకాలకు నీరందించాలి, భద్రావతినదిలో పొర్లపల్లెరిజర్వాయర్ కట్టి ఎత్తిపోతపథకంనుంచి కాలువ ద్వారా తాడిపత్రి, పులివెందుల తాలూకాల నీరు చూములు సాగవుతాయి.

తెలుగుగంగవల్ల లాభపడేది నెల్లూరు జిల్లా ఒక్కటే. రాయలసీమ వాటాగా 242టి.ఎం.సి.ల కృష్ణనీరు కేటాయించాలని ఎమ్మెల్యే శ్రీ ఆదినారాయణ రెడ్డి అన్నాడు. రాయలసీమేతర ఉద్యోగులను వారి వారి స్థానాలకు బదిలీ చేసి స్థానికులను చేర్చుకోవాలని ఎమ్మెల్యే శ్రీ మసాల ఈరన్న కోరాడు. బడుగు వర్గాల రైతుల సౌకర్యం కొరకు ప్రభుత్వం పనిచేయాలని కోరింగుడు చేయాలన్నాడు. తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి అల్లుళ్ళ పార్టీగా తయారయిందని ఆదోని మాజీ ఎమ్మెల్యే శ్రీ హర్వి సత్యనారాయణ వ్యాఖ్యానించాడు.

రైతు సంఘం అధ్యక్షుడు శ్రీ వీరారెడ్డి, ఇతరులు ప్రసంగించారు. తాలూకా సమస్యల మీద సంతకాల సేకరణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు. (కం)

కాశ్మీర్‌లో ఎన్నికలు: ఫరూక్ డిమాండ్

అమృతసర్, నవంబరు 15 :

జమ్మూ కాశ్మీర్‌లో ప్రజాస్వామ్యం పునరుద్ధరించడానికి షా ప్రభుత్వాన్ని తొలగించి, స్వేచ్ఛాయుతమయిన ఎన్నికలు జరిపించాలని నేషనల్ కాన్ఫరెన్సు ప్రెసిడెంటు అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఫరూక్ అబ్దుల్లా డిమాండు చేశాడు.

అబ్దుల్లా ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ. ఆసన్నికలు జరిగేవరకూ జమ్మూ కాశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని తాను కోరుతున్నానని చెప్పాడు. ప్రాంతీయ ప్రభుత్వం రాష్ట్రంలో అవినీతి, బంధుప్రీతిని ప్రోత్సహిస్తున్నారని శ్రీ అబ్దుల్లా ఆరోపించాడు.

తమ పార్టీ కాంగ్రెస్ (ఐ)లో కలిసిపోయే ప్రసక్తిలేదనీ, అయితే రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థ సక్రమంగా సాగడానికి కాంగ్రెస్ (ఐ)నుంచి ఏదో ఒక రూపంలో సహాయం పొందే అవకాశం వుందని అయన అన్నాడు.

ఈవిషయంలో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీతో చర్చలు జరిపామని, ఆయన తనకు మద్దతు ఇవ్వగలరని ఆశిస్తున్నామని డా॥ అబ్దుల్లా చెప్పాడు.

వాజపేయితో సహా పలు రాష్ట్రాల సమస్యలు పరిష్కరించినందుకు శ్రీ రాజీవ్ గాంధీని డా॥ అబ్దుల్లా ప్రశంసించాడు. కాశ్మీర్ సమస్యలు కూడా పరిష్కరించాలని ఆయన కోరాడు.

కాశ్మీర్‌లో ఇటీవల వేర్పాటువాద దోరణులు, టెర్రరిస్టు కార్యకలాపాలు పెరగడానికి షా ప్రభుత్వానిదే బాధ్యత అని ఆయన అన్నాడు కాశ్మీర్‌లో ఇటీవల తరచూ పాకిస్తాన్ అనుకూల నినాదాలు వినిపించడం, పాకిస్తాన్ జాతీయ పతాకాలు ఎగురవేయడంపట్ల డా॥ అబ్దుల్లా ఆందోళన వెలిబుచ్చాడు.

కాశ్మీర్‌లో అసలు అభివృద్ధి కార్యక్రమాలే జరగడం లేదని, పరిశ్రమలు సున్నా అని, కనీస అవసరాలు కూడా తీరని స్థితిలో కాశ్మీరులో జనం బతుకుతున్నారని అయన విచారం వెలిబుచ్చాడు.

ఏడాదికి 15 లక్షల మంది టూరిస్టులు కాశ్మీర్ సందర్శిస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వ్యవస్థకు చేకూరుతుందని, శ్రీనగర్‌ను అంతర్జాతీయ విమానాశ్రయంగా అభివృద్ధి చేసి, టూరిజాన్ని ప్రోత్సహించాలని అయన సూచించాడు. పంజాబ్‌లో కొన్నేళ్ళుగా జరుగుతున్న అల్లర్లవల్ల కాశ్మీర్‌కు టూరిస్టుల రాక ఆగిపోయిందని డా॥ అబ్దుల్లా అన్నాడు.

పంజాబ్ ప్రజలు గతాన్ని మరచిపోయి, పంజాబ్‌సుదేశంలో శాంతి అత్యంత సంపన్న ప్రాంతంగా తీర్చి దిద్దడానికి సహకార కృషి చేయాలని అయన పంజాబ్ ప్రజలకు విజ్ఞప్తి చేశాడు.

కుల సంఘర్షణలో 12 మంది దారుణహత్య

ముంగేర్, నవంబరు 15

కాంగ్రెస్ పంచాయతీకు చెందిన లక్ష్మీపూర్, హుసేపూర్ గ్రామాల్లోని మొత్తం రెండువందల ఇళ్లు, అదివారం నాడు బూడిదలో రాసిగా మారాయి. 12 జనం మందికిపైగా హత్యచేయబడ్డారు. ఇది రెండు కులాల మధ్య జరిగిన కొట్లాట ఫలితం. గంగానదికి కేవలం కిలోమీటర్ల దూరంలో వున్న ఈ రెండు గ్రామాలపై కొత్తవారు జరిపారు. ఇటు వైపు కూడా తిరగబడి కొత్తవారిపై దాడి చేశారు. దాదాపు మూడు గంటలపాటు ఈ ఘర్షణ సాగింది. చివరికి దాడికి వచ్చినవారు రెండు గ్రామాల్లోని అన్ని ఇళ్ళకూ నిప్పుపెట్టి వెళ్ళిపోయారు.

దాడికివచ్చిన వారు తమతోపాటు ట్రాక్టర్లు తెచ్చుకున్నారని, కత్తులను అందులో వేసుకువెళ్ళారని ఒక గ్రామస్థుడు చెప్పాడు.

ఒక కులం వారు సాగుచేయడానికి మరొక కులం అర్హులంటం చెప్పడంతో ఉద్రేకాలు జరిగాయి. ముందు చిన్న ఘర్షణ జరిగి అయిదుగురు గాయపడ్డారు. భూమిని సాగుచేస్తున్న కులస్థులు అది వారిం గుర్రాలపై వచ్చి ఈ రెండు గ్రామాలపై కాల్పులు జరిపారు. ఇటు వైపు కూడా తిరగబడి కాల్పులుజరిపారు. దాదాపు మూడు గంటలపాటు ఈ ఘర్షణ సాగింది. చివరికి దాడికి వచ్చినవారు రెండు గ్రామాల్లోని అన్ని ఇళ్ళకూ నిప్పుపెట్టి వెళ్ళిపోయారు.

టెర్రరిస్టు చర్యలు: అరాఫత్ ఖండన

కైరో, నవంబరు 16

పాలస్తీనా బృందాలు టెర్రరిస్టు చర్యలకు పాల్పడాన్ని పాలస్తీనా విమోచన సంస్థ (పి.యల్.వో) అధ్యక్షుడు శ్రీ యాసిర్ అరాఫత్ ఖండించాడు.

టెర్రరిస్టు చర్యలకు పాల్పడే హక్కు పి.యల్.వో.కు మాత్రమే వుందని అయన అన్నాడు.

ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ హోస్నీముబారక్‌ను రెండుసార్లు కలుసుకున్న అనంతరం శ్రీ అరాఫత్ ప్రకటన వెలువడింది దానికి "కైరో ప్రకటన"గా శ్రీ అరాఫత్ పేరు పెట్టారు.

దేశాలుగాని, గ్రూపులుగాని, వ్యక్తులుగాని అమాయకులు, నిస్సహాయులు అయినా ప్రజలపై టెర్రరిస్టు దాడులు జరపడాన్ని పి.యల్.వో. ఖండిస్తున్నది. ఇజ్రాయెల్ ప్రభుత్వం స్వదేశంలో, విదేశాల్లో జరుపుతున్న టెర్రరిస్టు చర్యలను నిలుపుచేయాలని ఇజ్రాయెల్‌పై ప్రపంచదేశాలు ఒత్తిడి చేయాలి. అని శ్రీ అరాఫత్ ఈ ప్రకటనలో నొక్కి చెప్పారు.

పాలస్తీనా జాతీయులు తమకిగా చెప్పుకునే ప్రాంతాల్లో ఇజ్రాయిల్ ఆక్రమణను అన్ని విధాలుగా ప్రతిఘటించే హక్కు పాలస్తీనా జాతీయులకు వున్నదని అయన అన్నాడు.

పాలస్తీనా జాతీయుల స్వయం నిర్ణయాధికారాన్ని, ప్రత్యేకరాజ్యంఏర్పాటు చేసే హక్కును సంయుక్తరాజ్యసమితి, అదర దేశాలు అనేకతీర్మానాలల్లో అంగీకరించాయని. అలాగే ఇజ్రాయెల్ తన సరిహద్దుల్లో తాను కొనసాగే హక్కును కూడా అంగీకరించారని ఈ రెండు రకాల తీర్మానాలను పి.యల్.ఒ. అమోదించిందని శ్రీ అరాఫత్ చెప్పారు.

హత్యాప్రయత్నంపై బసవరాజ్ ఖండన

బళ్ళారి, నవంబరు 15 :

కర్నాటక ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ కె. హెచ్. రంగనాథ్‌పై మొన్న జరిగిన హత్యా ప్రయత్నాన్ని పట్టణ సభానదస్సులు, కర్నాటక యువ కమేటీ అధ్యక్షులు అయిన శ్రీ బిగేరి బసవరాజు ఖండించాడు. రాజధాని మధ్యలో వున్నవారి ఆఫీసులోనే జరిగిన ఇటువంటి దుష్ట ప్రయత్నం అరాజకత్వాన్ని ఎత్తిచూపుతోందని. కాంగ్రెస్ అధ్యక్షులకే ప్రధాన సంరక్షణలేనప్పుడు ఇక సామాన్యుల బతుకుకు సంరక్షణ ఏముంటుందని శాంతి ప్రశ్నించాడు శ్రీ రామకృష్ణహెగడే ప్రభుత్వం దోషులను గుర్తించి వారిని శిక్షించాలని శ్రీ బసవరాజు ఉద్ఘాటించాడు.

క్రీడల ద్వారా సామర్థ్యం పెంచుకోండి

సిద్దిపేట, నవంబరు 15 :

యువకులు క్రీడలు, వ్యాయామం ద్వారా సామర్థ్యం పెంచుకోవాలని సిద్దిపేట అర్డీవో శ్రీ మహమ్మద్ షరీఫ్ ఉద్బోధించాడు.

దుబ్బాక సమితిస్థాయి క్రీడల పోటీలలో గెలుచుకొండిన వారికి అయన బహుమతి ప్రదానం చేస్తూ యువకులు జిల్లాస్థాయి క్రీడలలో పాల్గొని ప్రతిభను చూపి తమ ప్రాంతానికి పేరు తేవాలని అయన అన్నాడు. ఈ క్రీడోత్సవాలను సమితి అధ్యక్షుడు శ్రీ పాయలు ప్రారంభించాడు. విద్యా విస్తరణాధికారి వినోదిక సమర్పించాడు. గ్రామ సర్పంచ్ శ్రీ అక్కయ్య ప్రధానోపాధ్యాయుడు శ్రీ బాల్‌రెడ్డి, శ్రీ రాజమౌళి ప్రసంగించారు. సమితి వికాసాధికారి శ్రీశ్రీరామ విఠల్ స్వాగతం పలుకగా, శ్రీ రమణారెడ్డి వందన సమర్పణ చేశాడు.

అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి ప్రిన్సిపాల్ డా॥ దరణి పి. సిన్హా

హైదరాబాద్, నవంబరు 16 :

డా॥ దరణి పి. సిన్హాను అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ప్రిన్సిపాల్‌గా నియమించారు. ఆయన రెండేళ్ల పాటు ఆ పదవిలో ఉంటాడు. ఇంతకు ముందు మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ అధ్యక్షుడుగా ఉన్నాడు.

ఇంతవరకు ఈ కాలేజి ప్రిన్సిపాలుగా ఉన్న శ్రీ ఎమ్. నరసింహం ప్రస్తుతం కలవులో వెళ్ళారు. తర్వాత అసియా డెవలప్‌మెంట్ బాంకు ఉపాధ్యక్ష పదవి చేపడతాడు.

హరిజనవాడల్లో రామాలయాలు

అలేరు, నవంబరు 16 :

అలేరు సమితిలోని 14 గ్రామాల హరిజన వాడలలో రామాలయాలు నిర్మించేందుకు దేవాదాయ మంత్రి శ్రీ యతిరాజారావు అలేరు కాసన సభ్యుడు శ్రీ మోత్కుపల్లి నర్సింహులుకు హామీ యిచ్చారు. త్వరలో నిర్మాణ కార్యక్రమం చేపడతామని మంత్రి ఈనెల 4వ తేదీన యాదగిరి గుట్టలో తనను కలుసుకున్న ప్రతినిధివర్గానికి తెలిపారు.

మంచినీటి పథకాలు

శింగనమల, నవంబరు 16 :

శింగనమల సమితి వార్షల, బుక్కరాయల సముద్రం, శింగనమల, గార్లదిన్నె గ్రామాలలో రక్షిత మంచినీటి సరఫరా పథకాలకోసం రు.22 లక్షలతో ప్రతిపాదనలు పంపారు, కడపు సమలకింద నాయని వారి పల్లె, కన్న పొడికి, కలూరు గ్రామాల లోనూ మంచి నీటి పథకాలు చేపడతాడు. గుమ్మేపల్లి రక్షిత మంచి నీటి పథకం పూర్తిచేయడానికి మరో లక్షరూపాయలకోసం అదనపు ప్రతిపాదన పంపాడు. సి. బండిమీదపల్లి గ్రామంలో రక్షిత మంచినీటిపథకానికి లక్షరూపాయలు మంజూరయ్యాయి.

బస్సు కోసం విన్తి

మండల కేంద్రమయిన శింగనమలకు రాడిపత్రి నుంచి బస్సు సౌకర్యం లేదు. అర్టీసీ అధికారులు రాడిపత్రి నుంచి శింగనమల మీదుగా జిల్లా కేంద్రం అనంతపురానికి బస్సు నడిపాలని ప్రయాణీకులు కోరుతున్నారు. (కం)

కులాంతర వివాహాలు పిల్లలకు సోకే కొన్ని జబ్బులను నివారిస్తాయి

న్యూఢిల్లీ, నవంబరు 15 :

వర్ణాంతర, మతాంతర వివాహాలు చిన్న పిల్లలకు వంశపారంపర్యంగా సోకే ఒకానొక రక్త సంబంధవ్యాధి తీవ్రతను తగ్గిస్తాయని ప్రఖ్యాత వైద్య శాస్త్రవేత్త వెల్లడించాడు. ఈ వ్యాధి సోకిన పిల్లలు సాధారణంగా బతకరు.

"తలసేమియా" అనే ఈ రక్త సంబంధ వ్యాధి అరు నెలల పిల్లలకు సోకుతుంది. ఈ వ్యాధి సోకిన తర్వాత వారు పాలిపోయినట్లు పేలవంగా కనిపిస్తారని బొంబాయి కె.ఇ.ఎం. డాక్టరు ఎ. వై. రావల్ వివరించారు, రక్తంలో పుండే లోపం పరిమాణం తగ్గడం వల్ల వారికి తరచుగా రక్తం ఎక్కించవలసి ఉంటుందన్నారు. 19 ఏళ్ళ వయసు వాడాక వీరు బతకటం కూడా కష్టమన్నారు. అయితే తరచుగా రక్తం ఎక్కిస్తూ వీరి ఆయుఃప్రమాణాన్ని మరి కొంత కాలం పొడిగించే వీలుంటుందన్నారు.

వంశపారంపర్యంగా వచ్చే తలసేమియా వ్యాధి ఒక తరాన్నుంచి మరో తరానికి పాకుతుంది. అయితే ఈ సంక్రమణ లక్షణాలు వ్యాధిగా బయటికి కనిపించవు. తలిసంద్రులలో ఏ ఒక్కరికయినా వంశపారంపర్యక్రమంలో ఈ వ్యాధి లక్షణాలు సంక్రమించి వుంటే వారి సంతానం నలుగురిలో ఇద్దరికి ఇది సోకవచ్చు. మాతా పితరులు ఇద్దరిలోనూ ఈ వ్యాధి సోకి వుంటే మాత్రం వారి నలుగురు పిల్లలలో ముగ్గురు దీని బారిన పడతారు.

మానవ సమాజంలోని ఏవో కొన్ని జాతులకే పరిమితమయిన ఈ రక్త సంబంధ వ్యాధి తీవ్రత మతాంతర వివాహాల వల్ల తగ్గుతుందని డాక్టరు రావల్ చెప్పారు.

కాంగ్రెసు (ఐ) కి సి.పి.ఐ. మద్దతు

న్యూఢిల్లీ, నవంబరు 15 :

కొన్ని ముఖ్యమైన విషయాలపై కాంగ్రెస్ (ఐ)కి సి. పి. ఐ. మద్దతు నిస్తామని ప్రస్తుత సూచనలను బట్టి తెలుస్తోంది. సి.పి.ఐ. ప్రధానకార్యదర్శి శ్రీ పి. రాజేశ్వరరావు గం రాత్రి ప్రధాని శ్రీ రాజీవ్ గాంధిని కలుసుకున్నారు. దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితి గురించి కూడా వీరిద్దరూ చర్చించినట్లు తెలుస్తోంది.

వీరి సమావేశం ప్రాముఖ్యత తలిగా భావించబడుతోంది.

జయలక్ష్మి ఆయిల్ అండ్ కెమికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,

పి. బి. నెం. 216, అరండల్‌పేట పోస్టు, గుంటూరు-522 002.

కోల్ సిండరు మరియు కోల్ పౌడరు అమ్మకం

గుంటూరు జిల్లా, పత్రేనపల్లి తాలూకా, దోకిపర్రువద్ద మా ఫ్యాక్టరీలో లభించు సుమారు 1000 మెట్రిక్ టన్నుల కోల్ సిండరు మరియు సుమారు 1000 మెట్రిక్ టన్నుల కోల్ పౌడరు కొనుటకు ఆసక్తి గలవారి నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

ఆసక్తి గలవారు తమ అవర్లను సీలువేసిన కవర్లలో 30 నవంబరు 85 తేదీలోపుగా అందునట్లు పంపవలెను, కవరుపై "ఎలా ఉన్నది అలా" అను వర్ణనపై రెలవరి యివ్వబడును.

చర్మవ్యాధులు

(ఆస్త్మా, ఒళ్లు బలహీనతలకు)

తెల్ల, దురద, విళ్ళలుగా లేవటం, రంగుమచ్చలు, నల్ల రంగు మచ్చలు చేలబొట్టు మాదిరిగా కోలా రావటం తిమ్మిరి, దురద, ఇంకా అన్ని చర్మ వ్యాధులకు ఆస్త్మా, దగ్గు, ఒళ్లు బలంలేనివారు జీవిత సుఖం లేని వారికి:-మా ప్రధాన వైద్యులు.

డా॥ఆర్.వి. రాజన్ గారు R.M.P.(Govt.Regd)(ఇండియా)

ఈ క్రింది కేంద్రాలకు ప్రతి నెలా వస్తున్నారు. రోగము గలవారు మా వైద్యులను వెంటనే సంప్రదించి, వారి సలహాలతో మందువాడి నయము చేసుకొనడానికి ఈ సందర్భాన్ని సదుపయోగపరచండి. సంప్రదించే ఫీజు 10రూపాయలు

సంప్రదించు వేళలు : ఉ. 10 నుండి సా. 4 వరకు.

14వ తేదీ	కడప	ద్వారకా లాడ్జి, కలెక్టరు ఆఫీసు ఎదురుగా
15వ తేదీ	కర్నూలు	చంద్రలాడ్జి, పార్క్ రోడ్.
16&17వ తేదీ	హైదరాబాదు	తాజ్ మహల్ హోటల్, అబిడ్స్ రోడ్,
18వ తేదీ	వైజాగ్	బృందావన్ లాడ్జి, డాబాగార్డెన్,
19వ తేదీ	కాకినాడ	న్యూ ద్వారకా లాడ్జి.
20వ తేదీ	అమలాపురం	గౌతమ్ లాడ్జి, లీలామహల్ దగ్గర.
22వ తేదీ	రాజమండ్రి	కాంతినివాస్ లాడ్జి, మెయిన్ రోడ్,
27వ తేదీ	తిరుపతి	ప్రీమన్ డీలక్స్, టి. కార్ వీధి

KARTHIKEYA VAIDYASALAI-PALANI 624601 T. N

తెలిసి తెలిసి ఎవరూ
సింగిల్ బాల్ బేరింగ్‌గల
ఫ్యాన్‌ను కొనరు.

కనుక 'పోలార్' కానిచో,
కొనేముందు
అది డబుల్ బాల్ బేరింగ్
ఫ్యానేనా అని అడిగి
తెలుసుకోండి.

ధరలను పోల్చి చూడండి-డబుల్ బాల్ బేరింగ్‌గల సీలింగ్ ఫ్యాన్ మాత్రమే ఎన్నుకోండి.
ప్రతి సీలింగ్ ఫ్యాన్‌లోనూ డబుల్ బాల్ బేరింగ్ ఉన్నది పోలార్ మాత్రమే.

పోలార్ సూపర్ ఫ్యాన్

PPI/0885/85-B/TEL

మె॥ తిరుమల ఏజన్సీస్, జె. పి. ఎన్. రోడ్. 8-10-6, వరంగల్లు-506002.
మె॥ గుప్త బ్రదర్స్, బస్టాండు ఎదుట, బోధన్-503185.

'జెన్నీ'కి జయసీస్ యవార్డ్

బిదరంగాల్లో కృషిచేస్తున్న ఉత్సాహవంతులయిన యువకుల్ని ప్రోత్సహించడానికి ట్రాన్సిటిస్ జైయసీస్ వారు "జైయసీస్ అవార్డ్ స్టాండింగ్ యంగ్ పెర్సన్" యవార్డ్‌ను ప్రతి సంవత్సరం ప్రకటిస్తూ వుంటారు.

మూకాభినయాన్ని (మైమ్) ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా ఇతర రాష్ట్రాల్ల



'సింహాసనం' షూటింగ్ సందర్భంలో .... హిందీ హీరో జితేంద్ర, తెలుగు హీరో కృష్ణ.

తెల్లదొరతనంపై మీసం మెలివేసిన "మర్డ్"

పార్లమెంట్ సభ్యుడిగా అమితాబ్ బచ్చన్ ఎన్నికయిన తర్వాత, ప్రధాన కథా నాయకుడిగా ఆయన నటించిన హిందీ చిత్రం "మర్డ్" ఇప్పుడు దేశమంతటా విడుదలయింది.

భారత స్వాతంత్ర్య పోరాటం నాటి ఒక కుటుంబ విధిని ప్రధానాంశంగా తీసుకొని వీరయ దర్శకత్వంలో మన్ మోహన్ దేశాయ్ భారీ వ్యయంతో నిర్మించిన చిత్రం ఇది.

పటవ, ఛాయాగ్రహణం, దర్శకత్వం సంగీతం, ఎడిటింగ్ వంటి పనులు అంశాలు బాగానే ఉన్నా, కథలో బలం లేకపోవడంతో దృశ్యగా తయారయింది.

అయితే అమితాబ్ బచ్చన్, అమృతా సింగ్ లు పోటి పడినటించిన తీరు ప్రేక్షకులను కదలకుండా కూర్చో బెట్టగలుగుతుంది.

రాజా ఆజాద్‌సింగ్ అనే వీరుడి కథ ఇది. బ్రిటీష్ పాలకులను ఎదిరించి నిలిచిన ఆజాద్‌సింగ్ హారీ అనే ఒక ద్రోహి చేసిన వంచనకు గురయి భార్య బిడ్డలను పోగొట్టు కుంటాడు. దాను వ్యయంగా భైదునమభవిస్తూ వుంటాడు.

తెల్ల దొరలు తడుముకు రాగాఆజాద్ సింగ్ భార్య తన బిడ్డను ఒక అనాథ ఆశ్రయంలో వదలి వెళుతుంది. అయితే ఈ బిడ్డే పెరిగి పెద్దవాడై వేదల పాలిటి పెన్నిధిగా మారి పరపాలకులను ఎదిరిస్తాడు,

ఈ చిత్రంలో గుర్రం, కుక్క చేత అవసరానికి మించి ఎక్కువ పీట్లు చేయించడం, మహిళలకు కథలో ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వడం వంటి సన్నివేశాలను తగ్గించివుంటే, ఈ చిత్రం మరింత రంజుగా తయారయివుండేది.

ఈ చిత్రంలో ఇంకా దారాసింగ్, నిరూపరాయ్, ప్రేమ్‌చోప్రా ప్రభృతులు నటించారు. అనూ మాలిక్ సంగీతం, పీటర్ పెరీరా ఛాయాగ్రహణం, ప్రయాగ్ రాజ్ కథ, కె. కె. శుక్లా స్క్రీన్‌ప్లే, ఇందర్‌రాజ్ ఆనంద్ సంభాషణలు సమకూర్చిన ఈ చిత్రాన్ని ఎం. కె. డి. ఫిలింస్, ఆసియా ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు సమర్పించారు.

వండర్ ఫిలింస్ వంపిణీ సంస్థ ఈ చిత్రాన్ని నైజాంలో విడుదల చేసింది.

అటు - పాటు - మాటు
లలితకళాదర్శిని

రెండవ బాలమురళి

పెలిరమ్యూనికేషన్స్ డైరెక్టరు శ్రీ కె. మురళీకృష్ణ, డా. మంగళంపల్లి బాలమురళీకృష్ణ శిష్యుడు, "విశ్వకళా పరిషత్తు" నిర్వహించిన చెంబడుమ్యూజిక్ కార, త్రిమంలో పాల్గొని ప్రతిభలను రంజింప చేశాడు. అసలు బాలమురళీకృష్ణ వచ్చి గానం చేస్తున్నారా అని అనిపిస్తుంది

రాగస్వరూపం, భావం అందించడంలోను, సాహిత్యార్థం చక్కగా విశదీకరించడంలోను గురువుకుతగ్గ శిష్యుడనిపించుకున్నాడు.

గురు రచనలు వణ్ణుభ్రవయ రాగవర్ణం. "మహాగణపతిం" (ఆరీ బి) మృదుభావణ"(అపూర్వరాగం మాదువధన్యాసే) పాండి గుడిభక్తిని వెల్లడించాడు.

హిందోళరాగస్వరం "నామజపరగమన" "నీదయరాదా" (పూర్వికల్యాణి). "నన్నుగన్నతల్లి" (సింధుకన్నడ). అటు పిమ్మటతోడిరాగంనువిస్తారంగావినిపించాడు. ఇంకా ఎన్నో కృతులను వినిపించి ప్రేక్షకుల మన్ననలను అందుకున్నాడు.

శ్రీ ద్వారం నళినారాయణ తుమూల్ వయలిన్పై, శ్రీ డి. వి. సాయిరాం మృదంగంపై, శ్రీ డి.ఎస్.ఆర్. మూర్తి గటంపై సహకరించారు.

శ్రీదేవి గజ్జపూజ

డా॥ నటరామకృష్ణ ఆంధ్ర నాట్యం శిష్యురాలు కుమారి శ్రీదేవి రంగప్రవేశం శ్రీ త్యాగరాజ పదినములో జరిగింది. మంచి రూపలావణ్యాలు గల చిన్నారి, తాను నేర్చుకున్న అంశాలను చక్కగా ప్రదర్శించింది. అభినందన సభకు శ్రీ కె.వి. భాస్కరరావు అధ్యక్షత వహించగా, శ్రీ ఎం.వి. నారాయణరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు.

పుష్పాంజలి నర్తనం, శ్రీశైలికైవార నర్తకం, అన్నమయ్య "ముద్దుగారె దళవ తారన నర్తనం "రారా మాఇంటికికృష్ణయ్య" ముఖ్యత్వమును అందుకున్నారా" క్షేత్రయ్య "నిన్నేజాణ" పదం, "అలపాలజున్న అందంబు నున్న" అభినయరంజకంగా ఉంది.

విజయవాడ సరిగ దుర్గాలయంలో నర్తకి గుడివును సత్కరించింది.

నృత్యవిశేషిణి సంస్థ వాద్య బృందము సహకరించగా, శ్రీకళాకృష్ణ నట్టువాంగం వహించగా, కుమారి రమాదేవి గాత్ర సహకారము రమ్యంగా అమరింది.

"స్వప్న శిల్పాలు" నృత్య రూపకం

కుమారి ప్రసన్నరాణి నిర్వహించే నృత్యకళాసంస్థ "నృత్యోదయ" వార్షికోత్సవం శ్రీ త్యాగరాజ సదనములో జరిగింది.

6గురు అమ్మాయిలు పాల్గొన్న పూజా నృత్యం, ఇద్దరు నృత్యం చేసిన "బాల గోపాల" తరంగం బాగున్నాయి. వరైం పై నృత్యం అద్భుతంగా ఉంది, రామ వట్టాబిషేక శబ్దంలో రామాయణ గాథను వివరిస్తూ 4 గురు అమ్మాయిలు అభినయించారు.

"కొలువైతివా రంగసాయి" కుమారి వద్దుజా, మరో ముగ్గురు నృత్యం చేశారు. "శృంగార లహరి" (నీలాంబరిరాగం), దశావతారశబ్దం ప్రదర్శించారు.

ఒక నూతన నృత్యరూపకం "స్వప్న శిల్పాలు"ను ప్రదర్శించారు. శివపార్వతులు కొలువైన దేవాలయంలో పూజా సంతరం భక్తులు అక్కడేనిద్రపోగా, ఆమె స్వప్నంలో శివపార్వతులు తాండవ లాస్య నృత్యం చేసినట్లు, స్తంభాలపై చెక్కిన అప్సరసలు వీణ, వేణువు, మృదంగం వాయించినట్టు కలకంటుంది. ఈ నృత్య నాటికను కుమారి ప్రసన్నరాణి రచించి, రూపొందించి, నృత్యమును సమకూర్చారు. "శివుడు తాండవమాడు" కీర్తనను చక్కగా అభినయించి నృత్యోదయ డైరెక్టరు ప్రసన్నరాణి నట్టువాంగం చేయగా, శ్రీమతి లక్ష్మి సుబ్రహ్మణ్యం (గాత్రం), మృదంగం, వేణువు వాయులీనముతో బృందం సహకరించారు.

హిందూస్థానీలో అన్నమయ్య

అన్నమాచార్య భావన వాహిని శ్రీ త్యాగరాజ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీమతి సుమిత్ర గుహ హిందూస్థాని సంగీత రసికులను అనందింపచేశారు. రసవంతమైన గాత్రం పరిపక్వ సంగీతంతో హంసధ్వనిరాగ ఖయాల్, మాల్కంపస్ రాగాలాపన జరుగుంది. శివ రంజని రాగంలో సూరదాస్ భజన్ మరొక వివరిస్తూ 4 గురు అమ్మాయిలు అభినయించారు.

అన్నమయ్య దుర్భాడురాగ కీర్తన, మరొక దేశీరాగ కీర్తనను, హిందూస్థానీ రాగ శైలిలో గానం చేశారు.

వాసు-

విశ్వవిద్యాలయం బిల్లుకు గవర్నర్ ఆమోదం

హైదరాబాద్, నవంబర్ 15

తెలుగుభాషా సాహిత్యం సంస్కృతిని పెంపొందించేందుకు విశ్వవిద్యాలయాన్ని స్థాపించేందుకు రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లుకు శ్రీ శంకర్‌దయాళ్ శర్మ ఆమోదం తెలిపారు.

తెలుగు విశ్వవిద్యాలయానికి ముఖ్యమంత్రి చాన్సలర్‌గా ఉండటం ప్రత్యేకగా పేర్కొనవచ్చు. విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షుడితో పాటు సిండికేట్ అకడమిక్ కౌన్సిలుకూడా ఉంటుంది. తెలుగు విశ్వవిద్యాలయాన్ని శ్రీశైలంవద్ద స్థాపించేందుకు రాష్ట్రప్రభుత్వం వేయిఎకరాల భూమిని సంపాదించింది ప్రధాని శ్రీరాజీవ్ గాంధి వచ్చే జనవరిలో దీనికి ప్రారంభోత్సవం చేస్తారు.

గ్యాస్ సిలిండరు స్ఫోటి 5గురి మృతి

బొంబాయి, నవంబరు 15 :

వాయవ్య బొంబాయిలోని భందూప్ లోని ఒక ఇంటిలో గత రాత్రి సిలిండర్ పేలి కుటుంబంలోని బదుగురు సభ్యులు మరణించారు. వారిలో ఒక స్త్రీ, ఇద్దరు పిల్లలు వున్నారు.

5 వ వారం

శ్రీవారు

సుభాష్ ఎ/సి-మహిళాబాద్
2-30 6-00 9-00
కాకతీయ35mm. ఎ/సి-వరంగల్
నటరాజ్ నిజామాబాద్ (ఉ. ఆటలు)
సుందర్ బమ్మం వెంకటేశ్వర (ఉదయం ఆటలు) మంచిర్యాల
రాధాకృష్ణ మహబూబ్‌నగర్
—శ్రీ లింగరాజ ధాయాచిత్ర

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో ప్రదర్శింపబడుతున్న చిత్రం

ప్రభాత్ 70 ఎంఎం
ఎ/సి-కాచిగూడ
రోజూ 3ఆటలు 4.00 7-00 10.00
అత్యున్నతమైన సాంకేతిక విలువలతో అద్భుతసాహసకృత్యాలతో ప్రేక్షకులను సంభ్రమాశ్చర్య చకితులనుచేసే చిత్రం
అనేక హత్యలు చేసే వ్యక్తి జరిపేదారుణ కృత్యాలను ఆపగల వ్యక్తి ఒక్కడే కాని అతడు గ్రుడ్డి వాడు.

అడ్వాన్సు బుకింగ్. ఉ. 11 నుండి 1 గం.కు & సా. 4 నుండి 6 వరకు.
—లక్ష్మీకృష్ణా పిలింస్
ఫోన్: 820356



బాలల దినోత్సవంనాడు గౌరవాభివందనం స్వీకరిస్తున్న విద్యా మంత్రి శ్రీ ముద్దుకృష్ణమనాయుడు

త్రిభువనోదరం కింద పరభాషాచిత్రాలు

వర్ణవివక్ష కక్కిన విషంతో మసకబారిన మానవత్వం

రాకెట్‌లా ముందుకు దూసుకుపోతున్న మనుగడంటున్న మానవజాతి "ప్రోగ్రెస్ రిపోర్ట్" నడుపు-తెలుపుల్లో ప్రపంచ దేశాల్లో అక్కడిక్కడా ముఖ్యంగా దక్షిణాఫ్రికాలో కనిపించి ఎకసక్కెం చేస్తూనే వుంది, అయినా మనం దానిని చూసిచూడనట్లు పోతున్నాం.

ఒక శరీరంలో రెండుగ్రూపుల రక్తానికి ఆస్కారంలేదు, కాని ఒకేజాతి—అదే మానవజాతిలో విభిన్నగ్రూపుల రక్తం మోక వింతను చూస్తూ ఆ పట్టణంలో ప్రవహించి సమాజ ఆరోగ్యాన్ని అతలా అడుగుపెడతాడు.

కుతలం చేసేస్తున్నది.

దక్షిణాఫ్రికాలోని మెజారిటీ ప్రజలు మైనారిటీలో ఉన్న తెల్లదొరల బూట్ల కింద నలుగుతూ నలిగిపోతున్నది, నడుస్తున్న తర్కిత్ ఈ చరిత్రను "ఆమోక్" చిత్రం ద్వారా తెరకెక్కించిన సూహిల్ బెన్‌బెర్కా కృషి అమోఘంగా ఉంది,

దక్షిణాఫ్రికాలోని ఒక కుగ్రామంలో నివసించే నల్లజాతి స్కూల్ టీచర్ నికావూనోర్జే అనే స్నేహితుడి సాంగత్యంతో ఆ ప్రదేశమంతా తిరిగి అక్కడి ప్రజల స్థితిగతులను ప్రత్యక్షంగా చూస్తుంటాడు. ముఖ్యంగా చిన్నప్పటినుండి ఎంతో క్రమశిక్షణతో పెరిగిన తన చెల్లెలు బతుకు బండిని లాగడానికి వ్యభిచారాన్ని ఆశ్రయించడం, డీలియస్ అనే సోదరుడు రాజకీయాల్లోపేరి క్షణక్షణం గండాన్ని ఎదుర్కొంటూ బతకడం మాద్యూనింపాలా, జోహాన్నెస్‌బర్గ్‌లో నివసించే అతని మనసును కదిలిస్తాయి.

అయిన సోదరికి జబ్బు చేసి తన కుమారుడు గుషాకోసం అన్వేషణ తీవ్రంగా ఉందని ఒక రోజున సెంపా ప్రారంభించిన మాద్యూకి, జైలులాకు తనదిన్నటి స్నేహితుడి దగ్గర దర్శనమిస్తాడు గుషా. యాదృచ్ఛికంగా జరిగిన ఒక హత్యకేసులో ఇరుక్కున్న గుషాను రక్షించడానికి వివశయత్నం చేస్తాడు. కానీ తెల్ల దొరల ఒళ్ళో కూర్చున్న న్యాయదేవత చూపు ఎటు వుంటుందో అందరికీ తెలిసిందే!

లండన్, అమెరికాలనుండి కుప్పలు తెప్పలుగా వచ్చినవే ఇంగ్లీషుచిత్రాలు. వీడియో క్యాసెట్లు చూసి నాగరికం మరీ ముదిరి పోయిందని మురిసిపోతున్న ప్రేక్షకులను చాటి చెబుతూ వగలకొడుతుందీ చిత్రం.

నీలాగానే పుట్టిన వీ అన్న, నీచెల్లెలు నీ తమ్ముడు అక్కడ...మరో చోట... ఇప్పుడు ఏ పరిస్థితిలో ఉన్నారో ఒక్కసారి చూసి వెళ్ళమని గుర్తు చేస్తుందీ చిత్రం.

షా ఎగ్జిబిటర్స్ వంపిణీ సంస్థ ఈ చిత్రాన్ని నైజాం ప్రాంతంలో విడుదల చేసింది. ఇంటవగరాలలో "షాలిమార్" థియేటరులో ఈ చిత్రాన్ని ప్రదర్శిస్తున్నారు.

అమోక్

ప్యార్ బినా జగ్ సూనాలో స్వరూప్ సంపత్.

థియేటర్ వారాలు

ఆదివారం 9 మెట్నీ, 12.00, 4.00 ఉన్నత విద్య
తెలుగు చలన చిత్రం
సాయంకాలం 6 గంటలకు
మా ఇంటి ప్రేమాయణం
చంద్రమోహన్, చిరంజీవి, సులక్షణ, జ్యోతి, రమాప్రభ
ప్రసాద్‌బాబు, శరత్ బాబు
నూతన్‌ప్రసాద్

బ్లైండ్ డేట్

పదుపులో ఉన్న ఆడపిల్లలను పరదారం ప్రకారం చంపే ఒక ఉన్మాదిని పట్టుకోవడం ఎవరి వల్లా కాదు. అతని పట్టుదొరికిన ఒకే ఒక వ్యక్తి ప్రమాదవశాత్తు గుడ్డివాడవుతాడు.

కానీ మెదడు ఇచ్చిన సంకేతాల ఆధారంగా, ఎదుటగా వినిపించే ధ్వని తరంగాల ఆకృతికి స్పందించే నాడుల సహాయంతో పనిచేసే ఒక అధునాతన యంత్రాన్ని అతనికి అమర్చుతాడు.

అది దగ్గర వుంటే మామూలు కంటికి కనిపించే దృశ్యాలన్నీ గీతల రూపంలో (బాటి చలనంతో సహా) అంధుడు చూడగలుగుతాడు.

ఈ సాధనం సహాయంతో కథానాయకుడు హంతకుడిని పట్టుకోగలుగుతాడు.

ఈ చిత్రంలో కథ రొటీన్ అయినా, సాంకేతికవిలువలబాలాగొప్పగాఉన్నాయి. అంధుడికి మార్గదర్శకంగా ఉండే కొన్ని యంత్రాలు అద్భుతంగా ఉన్నాయని పిస్తాయి, అలాగే వాటి తాలూకు చిత్రీకరణ ముఖ్యంగా అవి అమర్చుకున్న సమయం అందుడి కళ్ళకు అవి ఎలా కన్పిస్తాయో చాలా చక్కగా చూపారు.

లక్ష్మీకృష్ణా పిలింస్ వంపిణీ సంస్థ విడుదల చేసిన ఈ చిత్రాన్ని ఇప్పుడు ప్రభాత్ 70 ఎం.ఎం.లో ప్రదర్శిస్తున్నారు.



నేడే చూడండి! నేడే చూడండి!
డేరింగ్ & డ్యాషింగ్ హీరో "సుమన్" అత్యద్భుతంగా నటించిన చిత్రం

రాజీవ్ ప్రభుత్వమే పెరుగు: తార్కుండే

బెంగుళూరు, నవంబరు 16

రాజీవ్‌గాంధీ ప్రభుత్వం ఇంతకు ముందున్నదానికన్న మెరుగేనని తమ ప్రభుత్వంవల్ల ప్రజాస్వామ్యానికి తక్షణ ప్రమాదమేదిలేదని సీపీఐ(ఎం) యూనియన్ పరిషిల్ లిమిటెడ్ (సి. యు. సి. ఎల్) నాయకుడు శ్రీ వి. ఎమ్. తార్కుండే అన్నారు.

పూర్వపు ప్రభుత్వాన్ని ఇప్పటిరాజీవ్ ప్రభుత్వంతో పోల్చిచూస్తే పంజాబ్, అస్సాం ఒప్పందాలు సాధించడం, పార్టీ ఫిరాయింపుల వ్యతిరేక చట్టం తీసుకురావడం లాంటి మంచి విషయాలు ఇప్పటి ప్రభుత్వంలో కనిపిస్తాయని విలేకరుల సమావేశంలో ఆయన అన్నారు. అయితే శ్రీ రాజీవ్‌ను పూర్తిగా అభినందించినట్లు కాదించవద్దన్నారు. పొరస్వాతంత్ర్యానికు సంబంధించినంత వరకు పరిస్థితిలో మార్పేమీలేదన్నారు.

నాసా, ప్రివెంటివ్ డిటెన్షన్, తీవ్రవాదుల కార్యకలాపాల అణచివేత చట్టం లాంటివి రద్దు చేయాలని ఆయన ప్రధాని శ్రీ రాజీవ్‌ను విజ్ఞప్తి చేశారు.

'నాట్యభారతి' వార్షికోత్సవం

ఎన్నో విదేశాలలో పర్యటించి, నేడు నైజీరియాలో పరదర్శిస్తున్న గురు గంగు కృష్ణ, తనవంతు 15వ వార్షికోత్సవం శ్రీ త్యాగరాజ సదనంలో జరుపుకొన్న సందర్భంలో కుమారి గంటల శ్రీ కృష్ణ భరత నాట్య అరంగేట్రం జరిగింది. తండ్రిగారి శిష్యురాలుగా, మనోహరమైన హావభావాలతో లయ తప్పని నృత్యం అభినయం రసికుల ఆదరణను అందుకొన్నది.

"వరసిజాక్షుల జలకమాడ", తన్యాని రాగవర్ణం "ఏ మగువ దోదించెరా" "అసెంద నటనం" తదితర అంశాలను ప్రదర్శించారు. గురువునట్టువాంగం చేయగా, శ్రీమతి ప్రేమరావమూర్తి గాత్రంతో ప్రదర్శనకు సహకరించారు. పోలీస్ కమీషనర్ శ్రీ అర్. ప్రభాకరరావు ముఖ్య అతిథిగా ఆశీస్సులను అందచేశారు.

అన్నమయ్య

కుమారి ప్రసన్నరాణి నిర్వహించే నృత్యకళాసంస్థ "నృత్యోదయ" వార్షికోత్సవం శ్రీ త్యాగరాజ సదనములో జరిగింది.

6గురు అమ్మాయిలు పాల్గొన్న పూజా నృత్యం, ఇద్దరు నృత్యం చేసిన "బాల గోపాల" తరంగం బాగున్నాయి. వరైం పై నృత్యం అద్భుతంగా ఉంది, రామ వట్టాబిషేక శబ్దంలో రామాయణ గాథను వివరిస్తూ 4 గురు అమ్మాయిలు అభినయించారు.

"కొలువైతివా రంగసాయి" కుమారి వద్దుజా, మరో ముగ్గురు నృత్యం చేశారు. "శృంగార లహరి" (నీలాంబరిరాగం), దశావతారశబ్దం ప్రదర్శించారు.

ఒక నూతన నృత్యరూపకం "స్వప్న శిల్పాలు"ను ప్రదర్శించారు. శివపార్వతులు కొలువైన దేవాలయంలో పూజా సంతరం భక్తులు అక్కడేనిద్రపోగా, ఆమె స్వప్నంలో శివపార్వతులు తాండవ లాస్య నృత్యం చేసినట్లు, స్తంభాలపై చెక్కిన అప్సరసలు వీణ, వేణువు, మృదంగం వాయించినట్టు కలకంటుంది. ఈ నృత్య నాటికను కుమారి ప్రసన్నరాణి రచించి, రూపొందించి, నృత్యమును సమకూర్చారు. "శివుడు తాండవమాడు" కీర్తనను చక్కగా అభినయించి నృత్యోదయ డైరెక్టరు ప్రసన్నరాణి నట్టువాంగం చేయగా, శ్రీమతి లక్ష్మి సుబ్రహ్మణ్యం (గాత్రం), మృదంగం, వేణువు వాయులీనముతో బృందం సహకరించారు.

హిందూస్థానీలో అన్నమయ్య

అన్నమాచార్య భావన వాహిని శ్రీ త్యాగరాజ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీమతి సుమిత్ర గుహ హిందూస్థాని సంగీత రసికులను అనందింపచేశారు. రసవంతమైన గాత్రం పరిపక్వ సంగీతంతో హంసధ్వనిరాగ ఖయాల్, మాల్కంపస్ రాగాలాపన జరుగుంది. శివ రంజని రాగంలో సూరదాస్ భజన్ మరొక వివరిస్తూ 4 గురు అమ్మాయిలు అభినయించారు.

అన్నమయ్య దుర్భాడురాగ కీర్తన, మరొక దేశీరాగ కీర్తనను, హిందూస్థానీ రాగ శైలిలో గానం చేశారు.

వాసు-

వళయాళి రచయిత విశ్వేశ్వరం జ్ఞానపీఠ అవార్డు

న్యూఢిల్లీ, నవంబరు 15

ప్రముఖ మళయాళి రచయిత శ్రీ తకజి శివశంకర పిళ్లై ఇక్కడ జరిగిన సభలో ప్రసిద్ధ మెక్సికన్ రచయిత శ్రీ ఆక్టేవియోపాజ్ నుంచి జ్ఞానపీఠ అవార్డు అందుకున్నారు.

జ్ఞానపీఠ అవార్డు అందుకున్న మళయాళ రచయితలలో శ్రీ పిళ్ళై మూడవవాడు. ఈ అవార్డుతో పాటు లక్షన్నర రూపాయల నగదుకూడా అప్పిస్తుంది. అతనికి విదేశీ రచయిత జ్ఞానపీఠ అవార్డు ఇవ్వడం ఇదే మొదటిసారి.

శ్రీ పిళ్ళై వయసు 78 ఏళ్లు, ఆయన 35 నవలలు, దాదాపు 500 కథలు వ్రాశాడు. అంతర్జాతీయ ఖ్యాతి పొందిన "చెమ్మీన్" చిత్రకథ ఈయనదే.

కాంగ్రెస్ అధికారం నిలుపుకుంటుందని అంతోనీ ధీమా

న్యూఢిల్లీ, నవంబరు 15

రాష్ట్రంలో జరిగే కాంగ్రెస్ (ఐ) స్పష్టమైన మెజారిటీ సాధించి అధికారాన్ని నిలుపుకోగలదన్న ధీమానుఎ.ఐ.సి.సి.(ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. కె. అంతోని అన్నారు.

అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) ఎన్నికల సంఘం ఇవాళ సమావేశమై రాష్ట్రంలోని రాజకీయం పరిశీలించింది. పార్టీటికెట్లకు దరఖాస్తు చేసిన 1000 మంది అభ్యర్థుల విజయావకాశాలను పరిశీలించింది. ఇంకా దాని పని పూర్తి కాలేదని అయన విలేకరులసమావేశంలో అన్నారు.

పార్టీ ప్రదేశ్ ఎన్నికల సంఘం 15న ఢిల్లీలో సమావేశమై పార్టీ అభ్యర్థుల జాబితాఖరారు చేస్తారని అయిన చెప్పారు.

ఈ నెలాఖరుకు ఎన్నికల ప్రచారం తోడు అందుకుంటుందని వలువురు పార్టీ జాతీయస్థాయి నాయకులు రాష్ట్రంలో ఈ ప్రచారంలో పాల్గొంటారని అయన అన్నారు.

కాంగ్రెస్ (ఎస్) నాయకుడు శ్రీ దేవరాజ అరసును, ఇతర పార్టీల నాయకులు 18 మందిని కాంగ్రెస్ (ఐ) లో చేర్చుకున్నట్లు అయన ప్రకటించారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad - 29.
Editor: S. Radha Krishna. Phones: 36992, 35867.